
ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
బుధవారం 10, సెప్టెంబర్ 2025 | 16 పేజీలు


16వ పేజీలో...

## ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్



# ప్రజల జీవన ప్రమాణాలు పెంచడమే.. ప్రభుత్వ లక్ష్యం

**రాష్ట్రంలోనే మోడల్ నియోజకవర్గంగా మధిర**

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

**ఎర్రుపాలెం మండలంలో పలు అభివృద్ధి నిర్మాణ పనులకు శంకుస్థాపన**

ఎర్రుపాలెం, ప్రభాతవార్త

గ్రామీణ మౌలిక వసతులు అభివృద్ధి ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు పెంచడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం నియోజకవర్గంలోనీ ఎర్రుపాలెం మండలంలో పలు గ్రామాల్లో అంతర్గత సిసి రోడ్లు, అంగన్వాడి భవన నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. మధిర నియోజకవర్గ ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తూ రాబోయే 50 సంవత్సరాలకు సరిపడా అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేసుకునే దిశగా నియోజకవర్గంలో ప్రణాళికా ప్రకారం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు


2 లో..

జరుగుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా మధిరను తీర్చిదిద్దడమే తన లక్ష ్యం అన్నారు. శాశ్వత అభివృద్ధి ప్రణాళికలో భాగంగా ప్రతి గ్రామానికి ఆధునిక మౌలిక వస్తువులను పూర్తిస్థాయిలో ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు హామీ ఇచ్చినట్టుగానే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధి జరుగుతుందన్నారు. నియోజకవర్గ ప్రజల అవసరాలు, కోరికలను దృష్టిలో పెట్టుకొని వివిధ ప్రాజెక్టులను శరవేగంగా పూర్తి చేసే కార్యక్రమం కొనసాగుతుందన్నారు.



# ఉంజుపల్లిలో.. విషాదం

**అధికారుల నిర్లక్ష్యం కాంట్రాక్టర్ల వైఫల్యం**

**మూడు నిండు ప్రాణాలు బలి**

**మిషన్ భగీరథ సంపులో నీటిని తోడేందుకు దిగిన కార్మికులు**

**శ్వాస అడకపావడంతో ముగ్గురు కార్మికులు మృతి**

**మృతుల్లో మహేష్, తులసీరామ్, ఇస్సాక్‌లు**

**మరొకరి పరిస్థితి విషయం**

**హుటాహుటిన వైద్యశాలకు తరలింపు**

చర్ల, సెప్టెంబరు 9, (ప్రభాతవార్త )

2 లో..


16 లో..

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

**గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసింది**

**అన్నీ సరిచేసుకుంటూ సంక్షేమం సాగిస్తున్నాం**

**కూసుమంచి పర్యటనలో మంత్రి పొంగులేటి**

కూసుమంచి, సెప్టెంబర్ 9 (ప్రభాతవార్త) :

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టమైనా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూనే ఉన్నమని, పేదలకు అండగా నిలవడం మా ప్రభుత్వ ధ్యేయంగా

# లారీ ఢీకొని భార్య, భర్త దుర్మరణం


2లో..

# ప్రజల జీవన ప్రమాణాలు పెంచడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి..)

నియోజకవర్గ అభివృద్ధి ఒక కొత్త దిశలో పరుగులు పెడుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఎర్రుపాలెం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో 45 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణాలకు, పెద్ద గోపవరం గ్రామంలో 12 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న అంగన్వాడీ భవన నిర్మాణ పనులకు, పెద్ద గోపవరం గ్రామం ఎస్సీ కాలనీలో 85 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణాలకు, బుచ్చిరెడ్డి పాలెం గ్రామం ఎస్సీ కాలనీలో 40 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణాలకు, బనిగండ్లపాడు గ్రామం ఎస్సీ కాలనీలో కోటి 75 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణాలకు, అయ్యవారిగూడెం ఎస్సీ కాలనీలో 55 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణాలకు, భీమవరం గ్రామంలో 12 లక్షలతో నిర్మించనున్న అంగన్వాడీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసారు.

### గ్రామ గ్రామాన ఘన స్వాగతం

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మంగళవారం ఎర్రుపాలెం మండలంలో విస్తృతంగా పర్యటించారు, వందలకోట్ల విలువైన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామంలో భారీగా జనం తరలివచ్చారు. డబ్బు చప్పుళ్ళు, మంగళ హారతులతో డిప్యూటీ సీఎంకు స్వాగతం పలికారు. ప్రతి గ్రామంలో డిప్యూటీ సీఎం పై ప్రేమతో పూల వర్షం కురిపించారు.

### మధిర నియోజకవర్గం అభివృద్ధి పనుల పై డిప్యూటీ సీఎం సమీక్ష

మంగళవారం మధ్యాహ్నం బనిగండ్లపాడు లో భోజన విరామం అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి రెవిన్యూ, ఫారెస్ట్, పంచాయతీరాజ్, విద్యాశాఖ, ఆరోగ్యశాఖ, పర్యాటకశాఖ అధికారులతో విడివిడిగా సమీక్ష సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, వాటి పూర్తికి అధికారులు చేపట్టాల్సిన చర్యలు, రాబోయే రోజుల్లో చేపట్టాల్సి ఉన్న అభివృద్ధి కార్యక్రమాల పై సమీక్ష నిర్వహించారు.

# ఉంజుపల్లిలో పెను విషాదం

**చర్ల, సెప్టెంబరు 9, (ప్రభాతవార్త )**

మిషన్ భగీరథ అధికారులు కాంట్రాక్టర్ నిర్లక్ష్యానికి నిండు ప్రాణాలు బలయ్యాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని ఉంజుపల్లి గ్రామంలో పెను విషాదం జరిగింది. పూసుగుప్ప పంచాయతీ పరిధిలోని ఉంజుపల్లి వద్దిపేట పూసుగుప్ప గిరిజన గ్రామాల ప్రజల దాహార్తిని తీర్చేందుకు మిషన్ భగీరథ పథకం ( గ్రిడ్ ) ఆధ్వర్యంలో 35 లక్షల రూపాయల అంచనా వ్యయంతో సంపు పంపుహౌస్ నిర్మాణ పనులకు చేపట్టారు.. ఇట్టి నిర్మాణ పనులను దక్కించుకున్న ఓ కాంట్రాక్టర్ పనులు చేపట్టారు. సంపు పంపు హౌస్ నిర్మాణ పనులు పూర్తికావచ్చాయి. ఈ క్రమంలో సంపులో ఉన్న నీటిని తోడేందుకు మోటర్ అమర్చేందుకు అక్కడ పనిచేస్తున్న కార్మికుడు అందులోకి దిగారు. అకస్మాత్తుగా శ్వాసకోస సంభందిత ఇబ్బందులు తలెత్తడంతో కార్మికుడు ఇబ్బంది పడి కేకలు వేయడంతో అతన్ని రక్షించేదుకు మరో కార్మికుడు దిగాడు. ఇలా ఒకరి తర్వాత మరో ఇద్దరు వారిని రక్షించేందుకు అపక్రమించి నలుగురు ఊపిరి ఆడకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వారిని రక్షించేందుకు గ్రామస్తులు సహాయక చర్యలు చేపట్టిన తోటి కార్మికుల ప్రయత్నాలు విఫలం అయ్యాయి. సహాయక చర్యల కోసం పోలీస్ వైద్యశాల టోల్ ఫ్రీ నెంబర్లకు ప్రయత్నించారు. అంతలో గ్రామస్తుల ద్వారా విషయం తెలుసుకున్న పోలీసులు హుటాహుటిన ఉంజుపల్లి బయలుదేరి రక్షణ సహాయక చర్యల్లో పాల్గొన్నారు. సిఐ రాజువర్మ నేతృత్వంలో ఎస్. ఐలు నర్సిరెడ్డి కేశవ్ తమ సిబ్బందితో సంపులో చిక్కుకున్న వారిని బయటకు తీసేందుకు శ్రమించారు. సిఐ రాజువర్మ మరో కానిస్టేబుల్ మిగిలిన కార్మికుల సహాయంతో సంపులోకి దిగి ఒక్కొక్కరిని బయటకు తీసి అంబులెన్స్ సహాయంతో హుటాహుటిన చర్ల సిహెచ్ సీ కి తరలించి ప్రాథమిక వైద్య చికిత్సలు అందించిన ఫలితం దక్కలేదు. అప్పటికే కాక మహేస్ (ఉంజుపల్లి) నీలం తులసిరామ్ (లింగాపురం) ఇద్దరు కార్మికులు మృతిచెందరు. మరో ఇద్దరు కార్మికులు అనసూరి అప్పలరాజు తడిగడపల ఇస్సాకుల పరిస్థితి ఆందోళన కరంగా ఉంది. వారిని మెరుగైన వైద్యం కోసం భద్రాచలం వైద్యశాలకు తరలించే క్రమంలో ఇస్సాన్ అనే కార్మికుడు మృతిచెందడం విశేషం. ఆనసూరి అప్పలరాజు అనే వ్యక్తి వైద్యం భద్రాచలం తరలించారు.. అధికారులు కాంట్రాక్టర్ వైఫల్యమేనా.. వర్షాకాల సయమంలో మిషన్ భగీరథ సంపు నిర్మాణ పనులు చేపట్టడం వలన దానికి సంభందిని అండర్ గ్రౌండ్ గోతిలో నీరు నిల్వ ఉండటం వలన వాటిని తోడేందుకు మిషన్ అధికారులు సంబంధిత కాంట్రాక్టర్ కార్మికులతో నీటిని తోడేందుకు నిర్ణయించి పనులు చేపట్టారు. పనులు చేసే సమయంలో ఎటువంటి ప్రమాధం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టకపోవడం వలనే ఈ ప్రమాధం జరిగిందని తెలుస్తుంది. సంపులో ఉన్న నీటిని తోడేందుకు బయట నుండి మోటర్ అమర్చి నీటిని తోడేందుకు వెలుసుబాటు ఉన్నా ఆదిశగా అధికారులు చర్యలు చేపట్టలేదు. మోటర్ సంపులో దించి నీటిని తోడేందుకు ఏర్పాట్లు చేసారు. ఈ క్రమంలో డిజిల్ ఉందా లేదా అని చూసేందుకు సంపులోకి దిలా ప్రాణాలు వదలాల్సి వచ్చింది. మిషన్ భగీరథ ఏఈ ఆ ప్రదేశంలో ఉండి పనులు ఇలా చేపట్టడంతో ఆంతర్యం ఏమిటో సంభందిత అధికారులకే తెలియాల్సి ఉంది. నిర్ణక్షంగా వ్యవహరించికార్మికుల మృతిక కారణం అయిన అధికారులు కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకొని భాధిత కుటుంబాలను ఆదుకోవాలని కుటుంబ సభ్యులు గ్రామస్తులు గిరిజన సంఘాల నాయకులు డిమాండ్ చేసారు. ఘటనపై ఉన్నత స్థాయి విచారణ చేపట్టాలి. మిషన్ భగీరథ సంపు నిర్మాణ పనుల్లో భాద్యతా రహితంగా వ్యవహరించిన అధికారులపై ఉన్నత విచారణ చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.

ఈ ఘటన పై నలినీ ప్రభాతవార్త వివరణ కోరగాసంపులోని నీటిని తోడేందుకు అనేక మార్గాలు ఉన్న ఈ విధంగా వ్యవహరించడం వలనే ప్రమాధం జరిగిందని అన్నారు. వర్షాలు తగ్గిన తర్వాత పనులు చేపట్టాలి కదా అని అడగ్గా ప్రజా అవసరాల దృష్ట్యా పనులు వేగవంత చేసామని అన్నారు.. 20 లక్షల నష్టపరిహారం భాదితులకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి..

మిషన్ భగీరథ అధికారుల నిర్లక్షం కాంట్రాక్టర్ వైఫల్యం కారణంగా ప్రమాధంలో మృతిచెందిన వారి కుటుంబ సభ్యుల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం 20 లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని నిర్లక్షంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని భాదిత కుటుంబ సభ్యులు గ్రామస్తులు డిమాండ్ చేసారు.

# ప్రైవేట్ హాస్పిటల్స్ దోపిడీని నియంత్రించాలి

## మెడికల్ మాఫియాను అరికట్టాలి

**నల్లగొండ ప్రభాతవార్త సెప్టెంబరు 9 :**

అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో నల్గొండ జిల్లా కేంద్రంలో ప్రైవేట్ హాస్పిటల్స్ దోపిడితోపాటు ప్రైవేట్ మెడికల్ దందా విచ్చలవిడిగా పెరిగిపోయిందని సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్ అన్నారు. నలగొండ జిల్లా కేంద్రంలోని సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ కార్యాలయం శ్రామిక భవనంలో ప్రజా సంఘాల సమావేశం అంబటి చిరంజీవి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ వర్షాకాలం సీజనల్ వ్యాధులతో ప్రజలు అనారోగ్యానికి గుర్తై, ప్రైవేట్ హాస్పిటల్స్ ను ఆశ్రయిస్తే రకరకాల టెస్టుల పేరుతో యదేచ్ఛగా అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నారని, ప్రభుత్వ నిబంధనలకు నీళ్లు వదిలి విచ్చలవిడి దోపిడికి పాల్పడుతున్నారని ఆయన అన్నారు. జిల్లాలో వైద్యం వ్యాపారంగా మారిపోయిందని, ప్రైవేటు ఆస్పత్రుల యాజమాన్యాలు రోగులను ఆర్థికంగా పీల్చి పిప్పి చేస్తున్నాయని అన్నారు. మారుమూల గ్రామీణ ప్రాంతాల నుంచి వైద్యం కోసం వచ్చేవారి అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని, చిన్నపాటి రోగానికి కూడా పలు రకాల వైద్య పరీక్షలు చేయించి సొమ్ము చేసుకుంటున్నారని అన్నారు. ప్రైవేట్ మెడికల్ షాపులు తమ ఇష్టానుసారంగా మందులను డాక్టర్



రిస్క్రిప్షన్ లేకుండానే అధిక ధరలకు విక్రయిస్తున్నారని తెలిపారు. కనీసం ప్రభుత్వ నిబంధనలు పాటించడం లేదని దుయ్యబట్టారు. డ్రగ్స్ నియంత్రణ అది .కారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. ప్రభుత్వ అనుమతులు లేని హాస్పిటల్స్ స్కానింగ్ సెంటర్స్, మెడికల్ షాపులపై వెంటనే చర్యలు చేపట్టాలని రెగ్యులర్గా అధికారులు పర్య వేక్షి ంచాలని ఆయన డిమాండ్ చేశారు ప్రైవేట్ ఆస్పత్రిలో ఫీజుల నియంత్ర ణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. సమావేశంలో అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏ.ఐ.కె.ఎమ్.ఎస్) జిల్లా కార్యదర్శి అంబటి చిరంజీవి, జిల్లా ఉపాధ్యక్షులు బిరెడ్డి సత్తిరెడ్డి, జిల్లా నాయకులు గజ్జి రవి, ఐఎఫ్ టి యు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బొంగరాల నరసింహ, బొమ్మిడి నగేష్, జిల్లా నాయకులు దాసరి నరసింహ పాల్గొన్నారు.



# లారీ ఢీకొని భార్యా భర్తల దుర్మరణం

**ఎర్రుపాలెం, ప్రభాతవార్త**

ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలంలోని తక్కెళ్ళపాడు గ్రామ సమీపంలో లారీ ఢీకొని బైక్ పై వెళుతున్న భార్యాభర్తలు మృతి చెందిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. పోలీస్లు తెలిపిన వివరాలు ప్రకారం మేరకు మృతులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, ఎన్టీఆర్ జిల్లా, కంచికచర్ల మండలం, గని ఆత్కూర్ గ్రామానికి చెందిన దామినేని శ్రీనివాసరావు (54), దామినేని రజిని కుమారి(50) లు తక్కెళ్ళపాడు నుండి బైక్ మీద ములుగుమాడు వైపు వెళ్లే క్రమంలో అదుపుతప్పి ఎదురుగా వస్తున్న లారీని ఢీకొనడంతో భార్యాభర్తలు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. మృతులకు ఒక కుమారుడు వివాహం అయిన కుమార్తె ఉన్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమేష్ కుమార్ తెలిపారు.

# తెలంగాణకు జీవితాన్ని అంకితం చేసిన మహాకవి కాళోజి

**నల్లగొండ ప్రతినిధి, ప్రభాతవార్త, సెప్టెంబరు 9 :**



పుట్టుక నీది చావు నీది, బ్రతకంతా దేశానిది "అని చాటి చెప్పడమే కాకుండా, తన జీవితాన్ని తెలంగాణకు అంకితం చేసిన ''ప్రజాకవి'' కాళోజీ నారాయణరావు మహనీయుడని ఇన్చార్జి జిల్లా రెవెన్యూ అధికారి ,నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి అన్నారు. కాళోజి నారాయణరావు 111వ జయంతిని పురస్కరించుకొని మంగళవారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కాళోజి నారాయణ రావు చిత్రపటానికి ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళోజి నారాయణరావు తన రచనల ద్వారా నిజాం నిరంకుశ పాలనను, దమన నీతిని ఎండగట్టారని, నిజాం రజాకార్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన స్వతంత్ర సమర యోధుడు అని కొనియాడారు. అలాంటి మహానుభావుడి జన్మదినాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ భాష దినోత్సవం గా నిర్వహించడం సంతోషకరమని అన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ కార్యాలయ ఏవో మోతిలాల్, ఆయా విభాగాల అధిపతులు, సిబ్బంది హాజరయ్యారు.

# తెలుగు సాహిత్యంలో సాహసోపేతమైన కవి కాళోజి

**నల్లగొండ ప్రభాతవార్త సెప్టెంబరు 9 :**

తెలుగు సాహిత్యంలో అత్యంత సాహసోపేతమైన కవి కాళోజీ అని ప్రముఖ కవి సాహితీవేత్త డాక్టర్ సుంకిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. నల్లగొండలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మంగళవారం కాళోజి జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ భాషా దినోత్సవం సందర్భంగా ఒక వైతాళికుడు కాళోజి అనే అంశంపై జరిగిన సదస్సులో నారాయణరెడ్డి పాల్గొని మాట్లాడారు. కాళోజి పౌరహక్కుల ఉద్యమంలోనూ, ప్రజా పోరాటాలలో ఆయన ప్రత్యేకంగా పాల్గొన్నారన్నారు. తన కవిత్వం ద్వారా విలువలను చాటి చెప్పారని పేర్కొన్నారు. కళాశాల ప్రధానాచార్యులు ప్రొఫెసర్ కె. శ్రీనివాస రాజు మాట్లాడుతూ తెలంగాణ భాషా దినోత్సవాన్ని ఉద్దేశించి కాళోజీ నారాయణరావు విలువలు తన గొప్పతనం విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో తెలుగు విభాగాధిపతి డాక్టర్ భూక్య వీరన్న, కళాశాల గ్రంధపాలకులు డాక్టర్ సుంకరి రాజారామ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## యూరియా కోసం వచ్చి స్పృహ కోల్పోయిన రైతు

**అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:**

యూరియా కోసం ఓ రైతు గంటల తరబడి నిలబడి స్పృహ తప్పి పడిపోయిన సంఘటన మండల పరిధిలోని నారాయణపురంలో చోటు



చేసుకుంది. మండలంలోని గుమ్మడివల్లి గ్రామానికి చెందిన రైతు సత్యనారాయణ యూరియా కోసం నారాయణపురం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం వద్ద తెల్లవారిజాము 5 గంటల నుండి



నిల్చోవడంతో సొమ్మసిల్లి పడిపోయాడు. పక్కన ఉన్న రైతులు మంచినీళ్లు తాగించారు. చెవిలో నుండి రక్తము రావడంతో అనంతరం సమీపంలో ఉన్నా హాస్పిటల్ కు తరలించారు. మూడు ఎకరాలు ఉన్నా రైతుకు ఒక్క బస్తానే యూరియా ఇవ్వడం చాలా దారుణమని రైతులు ప్రభుత్వం పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## ఘనంగా కాళోజి జయంతి, తెలుగు భాషా దినోత్సవం..

**కొణిజర్ల సెప్టెంబర్ 09 ప్రభాత వార్త:**

ప్రముఖ తెలంగాణ భాష వైతాళికుడు కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకొని తెలుగు భాషా దినోత్సవాన్ని మండల పరిధిలో పెద్దగోపతి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాఠశాలలో స్థానిక ప్రధానోపాధ్యాయులు కె మార్క్ అధ్యక్షతన మంగళవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కాళోజీ నారాయణరావు చిత్రపటానికి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులు పూలమాలలు వేసి ఘనంగా అంజలి ఘటించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ కాళోజీ నారాయణరావు ప్రజల పక్షం వహించిన కవిగా, ప్రజల ఆకాంక్షలను వెలిగెత్తి చాటిన ఉద్యమకారుడిగా తన కలానికి పదునుపెట్టించి తెలుగు భాషా ఉద్యమానికి తోడ్పడిన కవిగా తెలంగాణ భాష పితామహుడు,గాతెలంగాణ భాష వికాసానికి చేసిన కృషిని, ఆయన సేవలను కొనియాడినారు. పాఠశాల తెలుగు భాష ఉపాధ్యాయులు భావసన్ మాట్లాడుతూ కాళోజీ నారాయణరావు తెలంగాణ మాండలికాన్ని ప్రజల అసలైన భాషగా, ప్రజల వాడుక భాషగా మలిచి ప్రజా కవిగా ప్రసిద్ధికెక్కిన మహా కవి అని కొనియాడబడినారు , అనంతరం పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు షేక్ రంజాన్ మాట్లాడుతూ అన్యాయాన్ని నేనెదిరిస్తే నా గొడవకు సంతృప్తి, అన్యాయం అంతరిస్తే నా గొడవకు ముక్తి ప్రాప్తి, అన్యాయాన్ని ఎదిరించిన వాడే నాకు ఆరాధ్యుడు, అంటూ కాళోజీ తన కవిత పాఠంశాన్ని ప్రకటిస్తూ ఉద్యమ పోరాటాలే అవినీతిని అంతం చేస్తాయని,ప్రశ్నిస్తేనే సమాజం చైతన్యవంతం అవుతుందని తెలుగు భాష గొప్పతనాన్ని చాటి చెప్పిన కాళోజీ సేవా స్మృతులను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు. నరసింహారావు,,కేవీఎల్. నరసింహారావు, శ్రీనివాసరావు, యన్.శ్రీనివాసరావు,రాంబాబు, చావ రాజేశ్వరి, యస్ అంజనాదేవి, భాగ్యలక్ష్మి కృ, బోజెడ్ల మాధవి, వనమా శైలజ, లక్కినే శ్రీలత, పాఠశాల సిబ్బంది కిరణ్ కుమార్, లలిత, షేక్ మైబూ,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత బి.చలపతిరావుకు ఘనంగా సన్మానం

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :**

భైరవునిపల్లి గ్రామానికి చెందిన రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ప్రస్తుత నేలకొండపల్లి మండల ఇంచార్జ్ విద్యాశాఖ అధికారి బాలిన చలపతిరావుకు మంగళవారం రాత్రి నేలకొండపల్లి లోని రావెళ్ల సత్యనారాయణ భవన్ నందు నూతక్కి గంగాధర్ రావు ( ఎన్జీఆర్)



ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అభినందన సభలో ఘనంగా సన్మానించారు. ఎన్జీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చిన బాలిన చలపతిరావు సేవలు, కృషి ప్రశంసనీయమని అన్నారు. ఉత్తమ ఉపాధ్యాయుడు బాలిన చలపతిరావును పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎన్జీఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి కె.వి.రామిరెడ్డి, కోశాధికారి గుడవర్తి నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శి చెరువు నరసింహారావు, సభ్యులు మందడి శ్రీనివాసరావు, బెల్లం లక్ష్మి కృ, కొంగర నారాయణరావు, ఎస్కే జమాల్ పాషా, భక్త రామదాసు సర్వీసెస్ సొసైటీ అధ్యక్షులు ఏటుకూరు వెంకటరామారావు, భక్త రామదాసు విద్వత్ కళాపీఠం అధ్యక్షుడు సాధు రాధాకృష్ణమూర్తి, సభ్యులు వల్లంచెట్ల భాస్కరరావు, టీఎస్ యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి టి గురవయ్య, టిపిటిఎఫ్ మండల అధ్యక్షులు టి గోవిందరావు, సిపిఎం నాయకులు సిరికొండ ఉమామహేశ్వరి, మంకెనపల్లి నరసింహారావు, సామల మల్లికార్జునరావు పాల్గొన్నారు.

## వార్త ఎఫెక్ట్"
## పంచాయితీ ల్లో కార్యదర్శిపై బదిలీ వేటు.!..

**మహిళా పారిశుద్ధ్య కార్మికులను పంచాయతీ కార్యదర్శి వేధించాడనే అనే "శీర్షిక కథనం వార్త" తెలుగు దిన పత్రికలో ప్రచురించగా.. అధికారులు స్పందించారు.పంచాయతీ కార్యదర్శుని రావినూతల కి బదిలీ చేస్తూ డిపిఓ ఆశాలత ఆదేశాలు...**

**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 09(ప్రభాత వార్త)**

తిరుమలాయపాలెం మండలంలోని బచ్చోడుతండా కార్యదర్శి గంజి విద్యాసాగర్ పై జిల్లా ఉన్నతాధికారులు ఎట్టకేలకు చర్యలు తీసుకున్నారు. మహిళా పారిశుద్ధ్య కార్మికులను పంచాయతీ కార్యదర్శి వేధించాడనే అనే "శీర్షిక కథనం వార్త" తెలుగు దిన పత్రికలో ప్రచురించగా.. అధికారులు స్పందించారు. గిరిజన మహిళ పారిశుద్ధ్య కార్మికులకి కార్యదర్శి ,అసభ్య పదజాలంతో దూషిస్తూ మానసికంగా ఇబ్బందులకు గురి చేశాడని ఇటీవల బాధితులు ఆరోపించడమే కాకుండా పోలీస్ స్టేషన్ లో సైతం ఫిర్యాదు చేశారు.ఈ నేపథ్యంలో విచారణ అనంతరం జిల్లా పంచాయితీ అధికారిణి ఆశాలత సదరు కార్యదర్శి పై బదిలీ వేటు వేశారు.బోనకల్ మండలంలోని రావినూతల గ్రామానికి బదిలీ చేశారు..కార్యదర్శి పై బదిలీ వేటు పై తండా వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఘనంగా ప్రజాకవి కాళోజి నారాయణరావు 111వ జయంతి వేడుకలు

**బోనకల్, ప్రభాతవార్త :**

ప్రజా కవి కాళోజీ నారాయణరావు 111వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించినస్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల. పంచాయతీ కార్యాలయ :సిబ్బంది,ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో ఇంచార్జ్ ప్రిన్సిపల్ జోనాతాన్ బాబు అధ్యక్షతన ఘనంగా కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాలలతో సత్కరించడం జరిగింది. ఎన్ ఎస్ ఎస్ పి ఓ చరిత్ర అధ్యాపకులు అంతోటి తిరుపతిరావు కాళోజీ నారాయణ గురించి 1914 సెప్టెంబర్ 9 తేదీన కర్ణాటక రాష్ట్రంలో ని బీజాపూర్ జిల్లాలోని రట్టా హళ్లి గ్రామంలో తండ్రి రంగారావు , తల్లి రమాబాయమ్మ కు జన్మించినారు. తన విద్యాభ్యాసం వరంగల్ జిల్లాలో మడికొండలో ప్రాథమిక విద్య ను వరంగల్ , హైదరాబాద్ లో ఉన్నత విద్య పూర్తి చేసినారు. బహుభాషా వేత్త గా, తెలుగు, మరాఠా, కన్నడం,హిందీ మరియు ఉర్దూ భాష లలో కవిత్వం రాశారు. ఆర్య సమాజ ఉద్యమంలో, వందేమాత ఉద్యమంలో ,గ్రంథాలయ ఉద్యమంలో నిజాముకు వ్యతిరేకంగా స్వాతంత్ర్య ఉద్యమం లో 1939 !! 1943 సంవత్సరంలో జైలు శిక్ష కూడా అనుభవించాడు. "నా గొడవ " అనే ప్రసిద్ధ ప్రజాకవి కాళోజీ నారాయణరావు రచించిన కవితలు అన్యాయాన్ని, అసమానతలను ఎదిరిస్తూ ప్రజల ఆర్తిని, ఆక్రందనలను ప్రతిధ్వనిస్తూ మానవతా విలువలను బోధిస్తాయి. ఈ కవితలు సామాజిక చైతన్యానికి ప్రతిధ్వనిగా నిలిచాయి.1992 భారత ప్రభుత్వం పద్మ విభూషణ్ పురస్కారం అందించింది. కాకతీయ విశ్వవిద్యాలయం డాక్టర్ ను అందించింది. ఒక్క సిరా చుక్క లక్ష మెదడులకు కదలిక అంటూ ఆలోచన జ్యోతులను వెలిగించిన కాళోజి 2002 నవంబర్ 13న కీర్తిశేషులు అయ్యారు. తన భౌతిక శరీరాన్ని వైద్య పరిశోధనకు ఇచ్చారు. ప్రజా కాంక్షలు లను ఎలిగెత్తి చాటిన అస్ర లులైన ఉద్యమ కారు ప్రజా వైతాళికుడు కాలజీ నారాయణరావు అని కొనియాడారు. కాళోజీ నారాయ ణరావు జయంతిని తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ భాషా దినోత్సవం గా నిర్వహించుకోవడం అనేది జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు , అధ్యాపకేతర సిబ్బంది ఎ.రాజేంద్ర కుమార్,పి. లక్ష్మీ కాంతం, యు.రామ కృష్ణ , యం.రమేష్ , యస్.రాజేంద్ర, జి.ప్రియ కుమార్ రెడ్డి, ఏ యూఎం కృష్ణ ,లైబ్రరీ యన్ ఎ.మోహన్ , యు డి సీ మదర్, జస్వంత్ బుజ్జమ్మ ,అరుణ, యశోద పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి కోలా రాజేశ్వరి మరియు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు






## తూరుబాక వద్ద చోరీ

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:**

దుమ్ముగూడెం మండలం తూరుబాక గ్రామానికి చెందిన నందిగంటి కోటేశ్వరీ అనే మహిళకు చెందిన ఇంటిలో చోరీ జరిగింది. ఆదివారం తన తల్లికి వైద్య చికిత్సలు చెయించేందుకు బాధితురాలు కోటేశ్వరి ఇంటికి తాళం వేసి భద్రాచలం ఆసుపత్రికి వెళ్లింది, తిరిగి ఆదివారం రాత్రి ఇంటికి చెరుకొని చూడగా ఏవరో గుర్తు తెలియని దుండగులు ఇంటిలోకి ప్రవేశించి చోరీ జరిగినట్లు ఆమె గుర్తించింది. ఇంట్లో ఉన్న రూ.6వేల కిరాణా సామన్లు, సుమారు రూ.20 వేలు విలువ చేసే చెవి దిమ్మలతో పాటు టీవీని కూడా దుండగులు పగలకొట్టినట్లు గుర్తించి సోమవారం బాధితులు దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది.

## అనుమతులు లేకుండా నడిపిస్తున్న ఎలక్ట్రో హెర్బల్ ఆసుపత్రి సీజ్

**భద్రాచలం ప్రభాతవార్త :**

భద్రాచలం పట్టణంలో ఎటువంటి అనుమతులు లేకుండా నడిపిస్తున్న జీవధార ఎలక్ట్రో హెర్బల్ హాస్పిటల్ ను ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి బి రాహుల్ ఆదేశాల మేరకు సీజ్ చేయడం జరిగిందని అదనపు వైద్యాధికారి డాక్టర్ సైదులు తెలిపారు. మంగళవారం భద్రాచలం నుండి కూనవరం రోడ్డులోని శుభం ఫంక్షన్ హాల్స్ సందులో జీవధార ఎలక్ట్రో హెర్బల్ ఇటీవ వైద్య విధానంతో వైద్యం చేస్తున్న ప్రైవేట్ క్లినిక్ ఎటువంటి అనుమతులు లేకుండా నడుపుతున్నారని భద్రాచలం పట్టణ ప్రజలు కొందరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి దృష్టికి



తీసుకురాగా ఆయన అదనపు వైద్యాధికారి సైదులు, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ చైతన్యను ఆస్పత్రి సందర్శించి తగిన వివరాలు సేకరించాలని మౌఖికంగా ఆదేశించగా, మంగళవారం నాడు కూనవరం రోడ్డులోని శుభం ఫంక్షన్ హాల్ సందులో నడపబడుతున్న జీవధార ఎలక్ట్రో హెర్బల్ ప్రైవేట్ క్లినిక్ ను డాక్టర్ గురు రామకృష్ణ అనే వ్యక్తి ఐదు సంవత్సరాల నుండి ఎటువంటి పర్మిషన్ లేకుండ నడుపుతున్నాడని తెలిసిందని, వెంటనే ఆసుపత్రిలోని పూర్తి రికార్డులను తనకి చేయగా విషయం బహిర్గతమైనదని అన్నారు. ఎటువంటి పరిమిషన్ లేకుండా నడుపుతున్న జీవధార ఎలక్ట్రో హెర్బల్ హాస్పిటల్ ను వెంటనే సీజ్ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకటేశ్వర్లు, ఆయుష్ వైద్యాధికారి మరియు పాయం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి ఆపరేషన్లు విజయవంతం

**-పుష్పగిరి కంటి ఆసుపత్రికి ఆపరేషన్ల కొరకు**

**6వ బ్యాచ్ పేషెంట్ల తరలింపు**



**భద్రాచలం, ప్రభాతవార్త :**
ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, మారుతి నర్సింగ్ కాలేజ్, లయన్స్ క్లబ్ భద్రాచలం, లయన్స్ క్లబ్ జటావు, వికాస తరంగిణి, ఎస్.ఆర్.ఐ. వాసవి అసోసియేషన్ యుఎస్ఏ వార్త అధ్వర్యంలో పుష్పగిరి కంటి ఆసుపత్రి సికింద్రాబాద్ బృందం నిర్వహించిన ఉచిత నేత్ర శస్త్ర చికిత్స శిబిరములు విజయవంతమైంది. ఇందులో భాగంగా మంగళవారం వారం 5వ బ్యాచ్లో భాగంగా 41 మందికి కంటి ఆపరేషన్లు నిర్వహించేందుకు సికింద్రాబాద్ పుష్పగిరి కంటి ఆసుపత్రికి తరలించే కార్యక్రమాన్ని లయన్స్ క్లబ్ భద్రాచలం ప్రెసిడెంట్ కమలా రాజశేఖర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కంటి ఆపరేషన్లకు సికింద్రాబాద్ వెళ్తున్న వారు మంచి కంటి చూపుతో తిరిగి రావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా డా.ఎస్.ఎల్. కాంతారావు డిస్ట్రిక్ కో.ఆర్డినేటర్ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ప్రాజెక్టు ఆఫీసర్ ఐటీడీఏ భద్రావలం బి.రాహుల్‌ల సహాయ సహకారాలతో ఈ శిబిరములు నిర్వహించగలుగుతున్నామని, వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 600 మంది కంటి ఆపరేషన్లకు ఎంపికయ్యారని, ప్రతి బ్యాచ్లో 41 మంది చొప్పున 15 బ్యాచ్లుగా కంటి ఆపరేషన్ల కొరకు హైదరాబాద్ లోని పుష్పగిరి కంటి ఆసుపత్రికి తరలించు కార్యక్రమం చేపడుతూ నేడు 6వ బ్యాచ్‌గా 41 మందిని ఆపరేషన్ నిమిత్తం పుష్పగిరి కంటి ఆసుపత్రికి సికింద్రాబాద్‌కు తరలించామని డా.ఎస్.ఎల్.కాంతారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో డా.ఎస్.ఎల్. కాంతారావు, ఐఆర్సీఎస్ జిల్లా కోఆర్డినేటర్, జి.రాజారెడ్డి, లయన్ వై. సూర్యనారాయణ, మారుతి నర్సింగ్ కళాశాల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందని గడపలేదు

**-రాబోయే స్థానిక ఎన్నికల్లో 100 విజయం తథ్యం**
**-నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు**

**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:**
తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అందని గడప లేదని రాబోయే స్థానిక ఎన్నికల్లో వందకి 100 విజయం సాధించేందుకు దోహదపడతాయని పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. బూర్గంపహాడ్ మండలంలో ఐ టి సి తరపున సారపాక నాగినేని ప్రోలు బూర్గంపహాడ్ ప్రభుత్వ పాఠశాలల లో ఆరవ తరగతి నుండి 8వ తరగతి వరకు చదువుతున్న గిరిజన బాలికలకు సైకిళ్ళు పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని నిర్మించిన వాటర్ ట్యాంక్ ను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఎస్టీ విద్యార్థు లే కాకుండా అన్ని వర్గాలకు బాలిక లు చదువుతున్నారని వారికి కూడా సైకిళ్లను పంపిణీ చేసేందుకు చొరవ చూపాలని ఐటీసీ అధికారులకు సూచించారు. ఇటీవల సెప్టెంబర్ ఐదున సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం గురువులకు కొంత నిధులు కేటాయిస్తూ వారిని సన్మానించడం జరిగిందని గుర్తు చేశారు. బాలికలకు చదువుతోపాటు క్రమశిక్షణ ఆటపాటలలో శిక్షణ అందించటంలో గురువుల పాత్ర కీలకమని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలతో రానున్న రోజుల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి అందిస్తూ మరిన్ని నిధులు తెచ్చేందుకు కృషి చేస్తానని ముందే హామీ ఇచ్చారని తెలియజేశారు. బూర్గం పహాడ్ గంలో ఇప్పటికే పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని ఇంకా ఏమైనా మిగిలిపోయిన అభివృద్ధి పనులు ఉంటే స్థానిక నాయకత్వం తన దృష్టికి తీసుకురావాలని స్థానిక నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసి బట్ట విజయ్ గాంధీ, ఎంపీ డీవో జమలారెడ్డి, ఎంఈఓ ఎదుసింహారాజు, జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ భజన సతీష్, మాజీ ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, బూర్గంపహాడ్ పట్టణ పార్టీ అధ్యక్షులు మందా నాగరాజు, నాగినేని ప్రోలు గ్రామ అధ్యక్షులు ఎడమ కంటి పిచ్చిరెడ్డి, బాదం రమేష్ రెడ్డి, ఇంగువ రమేష్, సారెడ్డి అశోక్ రెడ్డి, కైపు శ్రీనివాసరెడ్డి, జిల్లా నాయకులు చల్లా వెంకటనారాయణ, యువజన నాయకులు భజన ప్రసాద్, మండల యువజన అధ్యక్షుడు నిమ్మల హరీష్, మాజీ మండల అధ్యక్షుడు పూలపల్లి సుధాకర్ రెడ్డి, పోతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బిజ్జం వెంకటేశ్వర్ రెడ్డి ,రహేంఖాన్, సోషల్ మీడియా నియోజకవర్గ కోఆర్డినేటర్ దునుకు రాము, యువజన నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గుండె సాయి, కాటం వెంకట్రామిరెడ్డి, భాస్కరరావు, పాలెం లక్ష్మిరెడ్డి, రోసి రెడ్డి, బిసి సంఘం మండల అధ్యక్షుడు దాసరి సాంబ, చిప్పరాజు నవీన్ రాంబాబు, చంటి, తదితరులు పాల్గొన్నారు.








# సంపూర్ణ ఆరోగ్యం సమకూరాలంటే యోగానే ముఖ్య సాధన

**-భద్రాచలం యోగ ఆరోగ్య మిషన్ యోగ గురువు నరేష్ గురూజీ**

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**
వయసుతో సంబంధం లేకుండా అందరూ సంపూర్ణ ఆరోగ్యం పొందాలంటే యోగాసనాలు, మెడిటేషన్ ద్వారానే సాధ్యమవుతుందని భద్రాచలం యోగ ఆరోగ్యం మిషన్ యోగా గురువు నరేష్ గురూజీ తెలిపారు. పవిత్ర పుణ్యక్షేత్రమైన భద్రాచలంలోని కమ్మ సత్రం ఆడిటోరియంలో ఆగస్టు 11 తేదీ నుండి సెప్టెంబర్ 9 తేదీ వరకు పెద్ద ఎత్తున యోగా శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో భద్రాచలం చెందిన ప్రముఖులు ఉద్యోగస్తులు వ్యాపారస్తులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ముగింపు సందర్భంగా మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో నరేష్ గురూజీ మాట్లాడుతూ యోగా ద్వారా పలు సమస్యలను పరిష్కరించుకోవడమే కాకుండా మానసిక ప్రశాంతత పొందుతారని తెలిపారు. యోగాకు వయసుతో సంబంధం లేదని అందరూ పాల్గొని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తయారు కావాలని కోరారు. యోగా చేసేవారి కోసం కమ్మ సత్రం చైర్మన్ అడుసుమిల్లి జగదీష్, సభ్యులు బి.రామారావు, ఎం.వీరయ్య , చావా లక్ష్మీనారాయణ, పి. సత్యనారాయణలు ఎంతో ఉదారతతో ఆశ్రయం కల్పించడం చాలా గొప్ప విషయమని పేర్కొన్నారు. అనంతరం కమ్మ సత్రం నాయకులు పి.సత్యనారాయణ, లక్ష్మీనారాయణ, వీరయ్యతో పాటు పలువురు యోగా అభ్యాసకులు పాల్గొని యోగా ద్వారా తాము పొందిన అనుభూతిని వివరించారు. అనంతరం కమ్మ సత్రం చైర్మన్ అడుసు మిల్లు జగదీష్‌ను, యోగా గురువు నరేష్ గురూజీని, యోగా నిర్వహకులు రాజా కే.వెంకటేశ్వరరావు (కెవి)లను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు.



# ఆదికర్మ యోగి కార్యక్రమంపై శిక్షణ

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:**
భారత ప్రభుత్వ ఆదివాసీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన జాతీయ స్థాయి అభియాన్ ఆది కర్మయోగి కార్యక్రమంపై దుమ్ముగూడెం మండల పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం ఒక శిక్షణ కార్యక్రమం జరిగింది. ఆదివాసీ అనగరిన వర్గ ప్రజలలో గ్రామస్థాయిలో నాయకత్వాన్ని పెంపొందించడం, ప్రజాస్వామ్య విలువలను బలపరచడం, గ్రామప్రజలకు పాలనలో భాగస్వామ్యం కల్పించడం, సామాజిక న్యాయం, సామానత్వం, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను తొడ్పడం, ఆదివాసీ సేవ భావం, క్రమశిక్షణ, నాయకత్వ నైపుణ్యాలను పెంపొందించడం, తదితర అంశాలపై సిబ్బందికి అవగాహన కల్పించారు. గ్రామస్థాయిలో సమావేశాలు నిర్వహించి, ప్రత్యేక్ష సంభాషణ, ప్రజల సమస్యలు తెలుసుకోవడం, విద్య, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ, మత్తు వ్యసనాల నివారణ, బాల్య వివహాల నిరోధం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలు జరుగనున్నాయి. ఆది కర్మ యోగి ఒక సామాజిక సేవకుడు, గ్రామ నాయకుడు అని, ఆయన పేరుతో ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం రూపొందించిందని వక్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం ఎంపీడీవో వివేక్ రామ్, ఎంపీవో రామకృష్ణ, గెజిటెడ్ హెచ్ఎం బెక్కంటి శ్రీనివాసరావు, పి.విజయవర్ధన్, వెంకటనర్సమ్మ, సుహాన సుల్తానా, ఎస్.కృష్ణ వలువురు పంచాయితీ కార్యదర్శులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేరుగా అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

**-ఐటీడీఏ సహాయ అధికారి జనరల్ డేవిడ్ రాజు**

**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:**
తెలంగాణ కేంద్ర ప్రభుత్వం ద్వారా విడుదలయ్యే సంక్షేమ పథకాలు నేరుగా అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు అందించడానికి మండల్ లెవెల్ కమిటీ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఇంటింటికి తిరిగి అర్హులైన ప్రతి ఒక్కరిని గుర్తించి వారి పేర్లు నమోదు చేయాలని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ అన్నారు. బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం సమావేశం మందిరంలో మంగళవారం ఆది కర్మయోగి అభియాన్ పథకం ప్రతిస్పందనాత్మక పాలనా కార్యక్రమంలో భాగంగా గ్రామస్థాయి అధికారుల శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆది కర్మయోగి అభియాన్ పథకం సంబంధించిన కార్యక్రమాలు మండలంలోని నకిరిపేట, ఉప్పుసాక, కృష్ణ సాగర్ గ్రామాలలోని గిరిజనులకు మండల్ లెవెల్ కమిటీ సభ్యులు ముందుగా గిరిజన గ్రామాలకు సందర్శించినప్పుడు గ్రామములో గ్రామ సభ ఏర్పాటుచేసి పథకాలకు సంబంధించిన అన్ని అంశాలను ప్రత్యేకంగా ఒక బోర్డుపై వ్రాయించి, ప్రజలకు ముందుగా వారికి అర్థమయ్యే రీతిలో బోధన, ప్రజలు ఆలోచించేలా ప్రోత్స హించాలని అన్నారు.ముఖ్యంగా విద్యా, వైద్యం, అంగన్వాడి సెంటర్లు, గిరిజన సంక్షేమ శాఖ ద్వారా విడుదలయ్యే పథకాలతో పాటు గిరిజన గ్రామాలలో అనేక రకాల వనరులు అందుబాటులో ఉన్నాయని, ఆ వనరులను సద్వినియోగ చేసుకోవడంతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న పథకాలు వారి దరికి చేరేలా చూడాలని, గ్రామాలలో ఉత్సా హవంతులైన యువత ,పెద్దలకు క్లుప్తంగా తెలియజేస్తే గ్రామంలోని ప్రతి ఒక్కరూ ఈ పథకాల గురించే చర్చించుకొని లబ్ది పొందుతారని, మంచి ఉద్దేశంతో చేపట్టిన ఈ కార్యక్రమం మండల్ లెవెల్ కమిటీలు బాధ్యతతో ముందుకు తీసుకొని వెళ్ళేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ ,ఆది కర్మయోగి అభియాన్ పథకం మండల నోడల్ అధికారి జమల రెడ్డి, నాగరాజు హెచ్ డబ్ల్యు ఓ, బి. రవి హెచ్ఈవో, ఉషారాణి హెచ్ఎం, రాంబాబు సిసి, జగదాంబ ఐసిడిఎస్ సూపర్వైజర్ తదితరులు పాల్గొన్నారు.

# టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో కాళోజికు ఘననివాళి

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**



టిఎన్జీవోస్ ప్రెసిడెంట్ డెక్క నరసింహారావు, సెక్రెటరీ గగ్గూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో కాళోజి నారాయణరావు 111వ జయంతిని పురస్కరించుకొని స్థానిక టీఎన్జీవోస్ భవన్ నందు వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక భారతీయ కవి, స్వాతంత్ర్య సమరయోధుడు, ఫాసిస్ట్ వ్యతిరేకి మరియు తెలంగాణ రాజకీయ కార్యకర్త అయిన మహోన్నత వ్యక్తి కాళోజీ నారాయణరావు అని, భారత ప్రభుత్వం 1992లో ఆయనకు పద్మవిభూషణ్ అవార్డు ద్వారా సత్కరించిందని, తెలంగాణ ప్రభుత్వం కాళోజీ జయంతిని తెలంగాణ భాషా దినోత్సవంగా ప్రకటించిడం ద్వారా నేడు ప్రజలు తెలంగాణ భాష దినోత్స వం జరుపుకోవటం సంతోషించదగ్గ అంశం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ పడిగ నరసింహారావు, కార్యవర్గ సభ్యులు అంజిబాబు, పాషా, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# వివాదస్పద పోడు భూములను పరిశీలించిన అధికారులు



**దుమ్ముగూడెం ప్రభాతవార్త:**
దుమ్ముగూడెం అటవీ రేంజ్ పరిధిలోని దుమ్ముగూడెం మండలం గండోరిగట్టు గ్రామ సమీపంలో ఉన్న వివాదస్పద పోడు భూములను ఎఫ్డీవో సుజాత, తహసిల్దార్ మామిడి అశోక్ కుమార్, దుమ్ముగూడెం సీఐ వెంకటప్పయ్యలు సోమవారం సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఇటీవల ఫారెస్ట్ అధికారులకు, గిరిజనులకు అట్టి పోడు భూములపై గొడవలు చేలరేగాయి. అట్టి భూముల విషయమై, ఇరు వర్గాలు కోర్టును ఆశ్రయించాయి. దీంతో ఉన్నతాధికారులు భూములను పరిశీలించారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## ప్రజల్లో ఉద్యమ చైతన్యం నింపిన మహనీయుడు కాళోజీ

**- తెలుగు సాహిత్యానికి ప్రజాకవి కాళోజీ గారు చేసిన సేవలు చిరస్మరణీయం**

**- ఏఆర్ డీఎస్పీ సత్యనారాయణ**



కొత్తగూడెం క్రైం, సెప్టెంబర్ 9 – ప్రభాతవార్త:



జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచనల మేరకు మంగళవారం కాళోజీ 111వ జయంతి వేడుకలను జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా కాళోజీ చిత్రపటానికి ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ....తెలుగు సాహితీ రంగానికి ప్రజాకవి కాళోజీ చేసిన సేవలు మరువలేనివని, తెలంగాణ ప్రాంతంలోని ఎంతో మంది కవులకు స్ఫూర్తినిచ్చిన ఆదర్శనీకుడు కాళోజీ నారాయణ రావు అని, తెలంగాణ భాషా పరిరక్షణకు కృషి చేయడంతో పాటు తన కవితలతో ప్రజల్లో ఉద్యమ చైతన్యం నింపిన మాహనీయుడుగా అభివర్ణించారు. భారత దేశ అత్యున్నత పురస్కారం పద్మవిభూషణ్ తో సన్మానింపబడిన ప్రజాకవి కాళోజీ స్ఫూర్తిని ప్రజలు కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్స్ సీహెచ్ శ్రీనివాస్, ఇ.శ్రీనివాస్, ఆర్ఐలు లాల్ బాబు, సుధాకర్, నరసింహారావు, కృష్ణారావు, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్తగూడెం ఏరియా స్పోర్ట్స్ కోఆర్డినేటర్‌గా భూక్య భీముడు

**- ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్‌ను సన్మానించిన స్పోర్ట్స్ టీం**



రుద్రంపూర్, సెప్టెంబర్ 9 – ప్రభాతవార్త:

సింగరేణి కొత్తగూడెం ఏరియాలో 2025-26 సంవత్సరానికి గాను స్పోర్ట్స్ కో ఆర్డినేటర్‌గా భూక్య భీముడును ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆశీస్సులతో నియమించడం జరిగింది, ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ... కోల్ ఇండియా లెవెల్ కబడ్డీ పోటీలు మన కొత్తగూడెం ఏరియాలో నిర్వహించే అవకాశం వచ్చినందుకు చాలా గర్వంగా ఉందని సింగరేణి సంస్థకు మంచి పేరు తీసుకురావాలని స్పోర్ట్స్ కోఆర్డినేటర్ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోనీ సింగరేణి వ్యాప్తంగా మంచి పేరు తీసుకురావాలని, అందరితో సమన్వయం పాటిస్తూ సింగరేణి సంస్థకు పథకాలు సాధించి పెట్టాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్కె గౌస్, ఫిట్ కార్యదర్శులు గోపు కుమారస్వామి, ఎండి సత్తార్ పాషా, ఈ మోహన్ రెడ్డి, సిహెచ్ సాగర్, మల్లికార్జున్, సెంట్రల్ కమిటీ మెంబర్ పోచం శ్రీనివాస్, నాయకులు కట్ట నరసింహారావు, లెనిన్ బాబు, సదానందం, రంగినేని వెంకటేశ్వ రరావు, దశరథ్, రవికుమార్, రామకృష్ణ, నాయకులు కార్యకర్తలు మిత్రులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు

## న్యాయవాది పై దాడిని తీవ్రంగా ఖండించిన ఇండియన్ లీగల్ ప్రొఫేషనల్స్ అసోసియేషన్

కొత్తగూడెం లీగల్, సెప్టెంబర్ 9 – ప్రభాతవార్త:



ఖమ్మం జిల్లా కోర్టు సీనియర్ న్యాయవాది జాహిర్ ఆలీ పై హత్యాయత్నం దాడిని తీవ్రంగా ఖండిస్తు ఐ.యల్.పి.ఏ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కన్వీనర్ జనపరెడ్డి గోపి కృష్ణ ఒక ప్రకటన విడుదల చేశారు. ఖమ్మం జిల్లా కోర్టు సీనియర్ న్యాయవాది అయిన జాహిర్ అలీ పై ఆయన ఆఫిస్‌లో కొంతమంది దుండగులు ఆయన పై భౌతిక దాడికి పాల్పడి ఆయన్ను హతమార్చే ప్రయత్నంతో దాడి చేయడాన్ని ఐ.యల్. పి.ఏ తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. ఆయన పై భౌతిక దాడి హేయమైన చర్య గా అభివర్ణించారు. న్యాయవాదుల రక్షణ చట్టం ను వెంటనే అమలులోకి తెవాలని కేంద్ర ప్రభుత్వం ను డిమాండ్ చేశారు. అలాగే దాడి చేసిన వారిపై హత్య యత్నం కింద కేసు నమోదు చేసి దుండగులను వెంటనే అరెస్టు చేయలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐ.యల్.పి.ఏ భాధ్యులు న్యాయవాదులు సుంకర భానుప్రియ, ఎర్రపాటి కృష్ణ, మారపాక రమేష్, వడ్లకొండ హరి, డి. సామంత్, మహమ్మద్ సాదిక్ పాషా, ధరావత్ రాధ కృష్ణా, అంకుష్ పాష, దేవేంద్ర వర కుమార్, బేబీ షామిలి, నీలివేణి, నందిని, ఉమా, తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ గైనకాలజిస్టులతో డీఎంహెచ్వో జయలక్ష్మీ సమీక్ష

కొత్తగూడెం, సెప్టెంబర్ 9 – ప్రభాతవార్త:



జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ ఎస్. జయలక్ష్మీ అధ్యక్షతన మంగళవారం ఐడీవోసిలోని డీఎంహెచ్వో కార్యాలయంలో ప్రసూతి గర్భస్రావం (ఎంటీపి)పై సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ గైనకాలజిస్టులు హాజరయ్యారు. ఈ సమావేశంలో డీఎంహెచ్వో మాట్లాడుతూ... ఎట్టి పరిస్థితుల్లోనూ అక్రమ గర్భస్రావాలు నిర్వహించరాదని అన్నారు. అన్ని విధానాలు మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ (ఎంటీపి) చట్టం ప్రకారం ఖచ్చితంగా నిర్వహించబడాలని అన్నారు. చట్టంలోని నిబంధనలను ఉల్లంఘించే ఏ వ్యక్తి లేదా సంస్థపైనా కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. జిల్లాలో సిజేరియన్ సెక్షన్లు (సిసెక్షన్లు) ఎక్కువగా ఉండటంపై డీఎంహెచ్వో కూడా ఆందోళన వ్యక్తం చేశారు. వైద్యపరంగా అవసరమైనప్పుడు మాత్రమే సిసెక్షన్లు నిర్వహించాలని, తల్లి, పిల్లల ఆరోగ్యాన్ని కాపాడటానికి వీలైన చోట సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని ఆమె అన్ని గైనకాలజిస్టులను ఆదేశించారు. అదనంగా ప్రినేటల్ డయాగ్నస్టిక్ పద్ధతుల దుర్వినియోగాన్ని నిరోధించడానికి ఉద్దేశించిన పిసి అండ్ పిఎన్డి టీ చట్టం కింద ఖచ్చితమైన, తాజా రికార్డులను నిర్వహించడం యొక్క ప్రాముఖ్యతను ఆమె నొక్కి చెప్పారు. సమావేశంలో డాక్టర్లు స్పందన, మధువరన్, ప్రసాద్, తేజశ్రీ, డివై. డెమో. ఎండీ. ఫైజ్మోహియుద్దీన్, జిల్లా నుండి అనేక ప్రైవేట్ హాస్పిటల్ గైనకాలజిస్టులు పాల్గొన్నారు.

## టిడిపి దిమ్మెకు భూమి పూజ

తల్లాడ, సెప్టెంబర్ 09, ప్రభాతవార్త

మండల పరిధిలోని పినపాక గ్రామంలో టిడిపి ఆధ్వర్యంలో నిర్మించే దిమ్మెకు మంగళవారం టిడిపి నాయకులు దూపాటి భద్రరాజు భూమి పూజ చేశారు. పినపాక గ్రామశాఖ అధ్యక్షుడు తేళ్ళపుట్ట వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్మించే దిమ్మెకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో నారపోగు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తెలంగాణ భాషా దినోత్సవం

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 9 – ప్రభాతవార్త:




కొత్తగూడెం మండలంలోని రామవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బండి సుబ్బారావు ఆధ్వర్యంలో తెలంగాణ భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం సందర్భం ప్రజాకవి కాళోజి నారాయణరావు జయంతి కావడంతో, పాఠశాల ఆవరణంలో సాహిత్య స్ఫూర్తి, సాంస్క ృతిక వాతావరణం నిండిపోయింది. ఉదయం పాఠశాల ప్రాంగణంలో విద్యార్థిని విద్యార్థులు సీనియర్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ప్రధానోపాధ్యాయులు బండి సుబ్బారావు గారు, సీనియర్ ఉపాధ్యాయులు, స్టాఫ్ సెక్రటరీ కంగాల భాస్కర్ గారు కలిసి కాళోజి చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరు తెలంగాణ భాష, సాహిత్యంపై తమ మమకారం తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల కోసం విభిన్నమైన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. "తెలంగాణ భాషా ప్రత్యేకతలు" అనే అంశంపై విద్యార్థులు తమ సృజనాత్మకతను చూపించారు. పలు పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

## జేబీపీ అసెంబ్లీ అధ్యక్షులుగా నాగుల రవికుమార్...

**- నియామక పత్రాన్ని అందజేసిన స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్**

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 9 – ప్రభాతవార్త:



భారత్ పార్టీ (జేబీపీ) కొత్తగూడెం అసెంబ్లీ అధ్యక్షులుగా కొత్తగూడెం పట్టణం గంగాబిషన్ బస్తీ కి చెందిన నాగుల రవికుమార్‌ను మంగళవారం జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ నియమించారు. ఈ సంధర్భంగా కామేష్ మాట్లాడుతూ... ఎవరైతే దెబ్బలు తింటారో వాళ్లే కేకలు వెయ్యాలని చెప్పిన మహాత్మ జ్యోతిబా ఫూలే వ్యాఖ్యలను బహుజనులు ఆదర్శంగా తీసుకొని, సమానత్వం కోసం, తమ హక్కుల కోసం ధైర్యంగా పోరాడాలని పేర్కొన్నారు. అసెంబ్లీ అధ్యక్షుడు నాగుల రవికుమార్ మాట్లాడుతూ త్వరలో అసెంబ్లీ వ్యాప్తంగా పర్యటించి పట్టణ, మండల కమిటీల నిర్మాణం చేస్తానని, పోలింగ్ బూత్ స్థాయి వరకు కమిటీ లు ఏర్పాటు చేసి పార్టీ బలోపేతం కృషి చేస్తానని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక పాలనపై ప్రజలను చైతన్యపరిచి వారిని మమేకం చేసి ప్రజా ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు. బహుజనులు నూతన రాజకీయ శక్తిగా ఎదగాలన్నారు. అంబేద్కర్ ఆలోచనా విధానమే బహుజనులకు రక్షణ అని తనపై నమ్మకంతో అసెంబ్లీ అధ్యక్షుడుగా నియమించిన జాతీయ అధ్యక్షులు జడ శ్రావణ్ కుమార్ కు, స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ లకు మరియు తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు గంధం మల్లికార్జున రావులకు ధన్యవాదాలు తెలిపారు.

## పేదింటి ఆడపడుచులకు కళ్యాణలక్ష్మీ - షాదిముబారక్ పథకం భరోసా...

**- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని**

**- 96మంది లబ్దిదారులకు రూ.96.11,136 విలువచేసే చెక్కులు పంపిణి**

పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 9 – ప్రభాతవార్త:



పేదవర్గాలకోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథ కాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకొని లబ్దిపొందాలని, అందుకోసం పేదలకు, పల్లె ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారులపై, ప్రతిపౌరుడిపై ఉందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. పాల్వంచ మున్సిపాలిటీ కార్యాలయంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో కళ్యాణ లక్ష్మిషాదీ ముబారక్ చెక్కుల లబ్దిదారులకు అందించిన అనంతరం ఆయన మాట్లాడుతూ కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ పేదలకు వరంలాంటిదని, పిల్లలకు పెళ్లిళ్లు చేయలేని పేదలకు కల్యాణ లక్ష్మిషాదీ ముబారక్ పథకం భరోసాగా నిలుస్తుందని, ఎన్నికలకు ముందు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా తులం బంగారం పథకాన్ని సత్వరమే అమ్మలు చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత దరఖాస్తు చేసుకున్న వారందరికి అందించాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ దారా ప్రసాద్ ఎంపీడీవో విజయ భాస్కర్ రెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, డీసీఎంఎస్ ఛైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు కనగాల అనంతరాములు, సీపీఐ నాయకులు నారాటి ప్రసాద్, అడుసుమిల్లి సాయిబాబా, వీసంశెట్టి పూర్ణచంద్రరావు ఉప్పుశెట్టి రాహుల్, శనగారపు శ్రీనివాసరావు, నిమ్మల రాంబాబు, డి చెన్నయ్య, వల్లపు యాకయ్య, బానోత్ విజయ్, రమేష్, లావుడ్య చందులాల్, కరీం, ఆదినారాయణ, కాంగ్రెస్ నాయకులు కొండ వెంకన్న, దుర్గమహేష్, వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.



## ఫోటో ట్రేడ్ ఎక్స్పో పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్

పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 9 – ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ఫోటో గ్రాఫర్ ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 19, 20, 21, వ తేదీలలో హైదరాబాద్ లో జరగబోయే ఫోటో ట్రేడ్ ఎక్స్పో 2025 పోస్టర్‌ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కీసర సుధాకర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి వనచర్ల రామకృష్ణ తో పాటు ఫోటో గ్రాఫర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ, ఫోటోగ్రఫీ రంగం ప్రస్తుతం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వేగంగా అభివృద్ధి చెందుతోందని, యువత ఈ రంగంలో మంచి అవకాశాలను పొందగలరని పేర్కొన్నారు. ప్రస్తుతం ఏఐ టూల్స్ వలన ఫోటో గ్రఫీ రంగంలో కూడా మార్పులు వచ్చాయని దీనికి అనుగుణంగా ఫోటో గ్రాఫర్ లు మెలుకువలు నేర్చుకోవాలని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో ఫోటో గ్రాఫర్ అసోసియేషన్ నుంచి డ్రోన్ టెక్నాలజీ పై నేర్చుకోవాలని ఎవరికైనా ఉత్సాహం ఉంటే ప్రభుత్వం తరపున ట్రైనింగ్ ఒప్పించడానికి తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అదే విధంగా ఫోటో గ్రాఫర్ లకు అవసరమైన వర్క్‌షాప్ లు నిర్వహించాలను కుంటే ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మండల అధ్యక్షులు జిల్లపెల్లి నాగరాజు, కొత్తగూడెం ప్రధాన కార్యదర్శి తెలంగాణ శంకర్, కోశాధికారి గాయత్రి ప్రభాకర్, జిల్లా కమిటీ సభ్యులు మస్తాన్ వలీ, నామా నరేష్, హరి నారాయణ , రవికుమార్, కార్తీక్, స్థానిక ఫోటో గ్రాఫర్ లు పాల్గొన్నారు.



## గణేష్ ఉత్సవ మండపం వద్ద ఉన్న ప్రసాద వితరణ

పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 9 – ప్రభాతవార్త:



పట్టణంలోని మార్కెట్లో వర్తకసంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి నవరాత్రి ఉత్సవాలు ముగిసిన సందర్భంగా మంగళవారం అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సుమారుగా 5000 పైన భక్తులకు అన్న ప్రసాదం చేశారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ అధ్యక్షులు చలవాది ప్రకాష్,ప్రధాన కార్యదర్శి గుడేపు శ్రీనివాస్ ఉత్సవ కమిటీ మహిళా అధ్యక్షురాలు పెండ్యాల రోజాలక్ష్మి మాట్లాడుతూ , నవరాత్రి ఉత్సవములు బాగా జరిగినాయి జరిపించారు అని వాసవి క్లబ్ వనిత వాసవి క్లబ్, దుర్గా దాండియా వారు శాలువాతో సన్మానం చేశారు. చలవాది ప్రకాష్‌కు, పెండ్యాల రోజా లక్ష్మికి దైవ కార్యక్రమములో పాల్గొనుట ఆ దేవుని ఆశీస్సులు ఉంటేనే జరుగుతుంది అని తెలియజేశారు, ప్రతి ఒక్కరూ కూడా భక్తి మార్గంలో నడిచి సమాజానికి ఉపయోగపడే పనులలో పాల్గొన్నట్లయితే దేవుని ఆశీస్సులు వారికి వారి కుటుంబానికి కచ్చితంగా కలుగుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవకమిటీ అధ్యక్షులు చలవాది ప్రకాష్, ప్రధాన కార్యదర్శి గూడెపు శ్రీనివాస్, బచ్చు శ్రీనివాస్, దోగిపర్తి సతీష్, కంటాల రిత్విక్, టి శ్రీనివాస్, చలవాది రాజ్యలక్ష్మి, సంక రవి కొప్పరపు రాము, వందనపు శ్రీనివాస్ రాయపూడి ప్రదీప్, వంకదార ఇందిరా, మోనిక, దీప్తి, సునీత, వనిత వాసవి క్లబ్ బాధ్యులు సంకరామ సంక సర్వేశ్ ధార మాధవి జూలూరి మణి, గుబ్బ దుర్గ, సుష్మ, రాధి కగర్రె శివ మొదలగు వారు పాల్గొన్నారు.

## లంబాడిలా నూతన జేపీసీ ఎన్నిక

పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 9 – ప్రభాతవార్త:



పాల్వంచ పట్టణంలోని బంజారా భవన్లో మంగళవారం జరిగిన బంజారా నాయకుల సమావేశంలో టౌన్,రూరల్ లంబాడీల నూతన జేపీసీ ఎన్నుకోవడం జరిగింది. జేపీసీ చైర్మన్ గా గుగులోత్ దేవిలాల్ నాయక్ ను, వైస్ చైర్మన్ గా ధర్మసోత్ ఉపేందర్ నాయక్ ను,కన్వీనర్ గా గుగులోత్ కుశ నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఐ ఎన్ టి యూ సి నాయకులు బాలు నాయక్, రాము నాయక్, తులసిరామ్ నాయక్ ను జె ఏ సి గౌరవ అధ్యక్షులు గా, కమిటీ సభ్యులుగా గిరి ప్రసాద్, పరమేష్ నాయక్,కుమార్ నాయక్, రాంబాబు నాయక్, శేఖర్ నాయక్ భద్రు నాయక్, భరత్ నాయక్, సురేష్నాయక్ నాయక్ ఎన్నికయారు.ఈ ఎన్నిక అనంతరం కార్యక్రమంలో వారు మాట్లాడుతూ లంబాడీల హక్కుల కోసం రాజులేని పోరాటాలు చేస్తామని ఎన్నుకోవడం పట్ల జాతికి ప్రత్యేకత ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా ఈనెల 14 తారీఖున కొత్తగూడెం మార్కెట్ యర్డు నుండి పోస్ట్ ఆఫీస్ వరకు జరిగే లంబాడిలా ఆత్మ గౌరవ ర్యాలీలో ప్రతి బంజారా బిడ్డలు పాల్గొని బంజారాల ఐక్యతను చాటలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో చందు నాయక్, నందిని, లింగ్యా నాయక్, ఎంపీటీసీ శంకర్, నగేష్,దీప్ సింగ్,పరమేష్ ధోనపల్లి తదితరులు పాల్గొన్నారు.



## పెద్దమ్మగుడి మాజీ చైర్మన్ బొలిశెట్టి మృతికి కొత్వాల సంతాపం

పాల్వంచ క్రైం, సెప్టెంబర్ 9 – ప్రభాతవార్త:



పాల్వంచ మండలం పరిధి జగన్నాథపురం గ్రామంలోని పేరొందిన పెద్దమ్మ గుడి కనకదుర్గ భక్త సమాజం మాజీ చైర్మన్ బొలిశెట్టి లింగయ్య అనారోగ్య కారణంగా హైదరాబాద్ ప్రైవేట్ ఆస్పత్రిలో సోమవారం రాత్రి మరణించారు. మంగళవారం కేశవాపురం గ్రామంలోని లింగయ్య స్వగృహంలో ఆయన మృతదేహాన్ని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావుతో పాటు కాంగ్రెస్ నాయకులు నివాళిలర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రఘాడ సానుభూతి సంతాపం తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని పెద్దమ్మతల్లిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ బరపటి వాసుదేవరావు, మాజీ శ్రీగిరి సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు ఎస్‌వీఆర్‌కే ఆచార్యులు, గంధం నరసింహారావు, ముగితే ముసలయ్య, గంధం సతీష్, తారా చంద్, కట్టా శ్రావణ్ కుమార్, మన్నే శ్రావణ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.




## ఆది కర్మయోగి అభియాన్‌పై రెండు రోజుల శిక్షణ

లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 9 – ప్రభాతవార్త:



ఆది కర్మ అభియాన్ ప్రతి స్పందనాత్మక పాలనా కార్యక్రమంలో భాగంగా మండలంలో రెండు రోజులు శిక్షణా కార్యక్రమం నిర్వహిం చారు. మంగళవారం ఈ శిక్షణా తరగతులకు శిక్షణ పొందిన హెచ్‌ఎం శ్రీనివాస్ రావు శిక్షణా కార్యక్రమంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ప్రతినిధిగా ఏడీపీ ఉదయ్ కుమార్, ఎంపీడీవో తాళ్ళూరి అంకుబాబు నోడల్ అధికారిగా వ్యవహరించి శిక్షణా తరగతులను ప్రారంభించినారు. ఈ కార్యక్రమంలో అనిశెట్టిపల్లి, కారుకొండ, బంగారుచెలక, గట్టుమళ్ళ, మైలారం, పునుకుడుచెలక, రేగళ్ల తదితర గ్రామ పంచాయతీలకు సంబంధించిన గ్రామ కార్యదర్శులు, ఎన్‌ఆర్‌ఈజీఎస్‌కు సంబంధించిన టీఏ, ఎఫ్‌ఏ, మెడికల్, ఫారెస్ట్, అగ్రికల్చర్ తదితర శాఖల వారికి శిక్షణా కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమమునకు అంగన్వాడీ సూపర్వైజర్ రమాదేవి ,మెడికల్ లక్ష్మీ, నరసింహ రావు, ఐకేపీ తరుపున భాస్కర్ తదితరులు పాల్గొని వారి వారి శాఖలపై మండల ట్రైనీలు /పంచాయతీ ట్రైనీలకు వివరాలు వివరంగా వివరించినారు.

## ప్రతి గ్రామంలో మెడికల్ హెల్త్ క్యాంపులు వెంటనే నిర్వహించాలి

**-ప్రజలు విషజ్వరాల బారిన పడకుండా తక్షణమే చర్యలు చెపట్టాలి**

**-సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య**

ములకలపల్లి, సెప్టెంబరు 9 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఆరోగ్యంపై దృష్టి సారించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో జరిగిన పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో సీజనల్ వ్యాధులతో గ్రామీణ ప్రజలు తల్లడిల్లి పోతున్నారని ప్రజలు విషజ్వరాల బారిన పడి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. గ్రామీణ ప్రాంతాలలో మెరుగైన వైద్య సౌకర్యంలేక అప్పులు చేసి పట్నలాలో వేల రూపాయలు ఖర్చు చేసి చికిత్స చేయించు కుంటున్నారని, ప్రభుత్వం వెంటనే ప్రతి గ్రామంలో మెడికల్ హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసి అన్ని రకాల రక్తపరీక్షలు నిర్వహించి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. అన్ని గ్రామాల్లో దోమ తెరలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. కరెంట్ లేని వలస ఆదివాసి గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించి దోమల బారిన పడకుండా దోమ తెరలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి గ్రామంలో దోమల నివారణ మందు పిచికారి చేయించాలని శానిటేషన్ పనులు చెపట్టాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు, పొడియం వెంకటేశ్వర్లు, నిమ్మల మధు,మాలోతు రావూజా,పాయం అమల,కుంజా రాంమూర్తి,గొగ్గల ఆదినారాయణ, కొండ్రు రాఘవయ్య, వర్షా శ్రీరాములు, బైరు ప్రసాద్, గోపాగాని లక్ష్మీనరసయ్య, మంచాల సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## వెదురు మొక్కల పెంపకం పై రైతులకు అవగాహన

**పిడి విద్యా చందన**

చంద్రుగొండ ప్రభాతవార్త

మంగళవారం మహాలక్ష్మి మండల సమాఖ్య చంద్రుగొండ వెలుగు ఆఫీస్ నందు రైతులకు వెదురు మొక్కల పెంపకంపై . మరియు కౌజు పిట్టల పెంపకం, కొరమీను చేపల పెంపకం, పెరటి కోళ్ల పెంపకం, పొట్టేళ్ల పెంపకం, పుట్టగొడుగుల పెంపకం, తేనెటీగల పెంపకం, మునగ సాగుపై పిడి డిఆర్డిఏ చందన అవగాహన కల్పించినారు ఈ కార్యక్రమంలో డిపిఎం నమ్మక్క ఎంపీడీవో అశోక్ ఏపీఎం శ్రీనివాసరావు ,తిశివీ ,ఫామ్ ఏపిఎం వెంకయ్య , అందరు సీసీలు , అందరూ వివోఏలు , శీటీబి మహిళా రైతులు తదితరులు పాల్గొన్నారు

## ఆయుష్మన్ ఆరోగ్య మందిర్ (సబ్ సెంటర్) ముస్టికుంట్ల ఆకస్మిక తనిఖీ

**- జిల్లా వైద్యాధికారి డాక్టర్ బి.కళావతి బాయి, డిపిఓ దుర్గ**



బోనకల్, ప్రభాతవార్త :
మండల పరిధిలో గల ముష్టికుంట గ్రామపంచాయతీ నందు ఆయుష్మాన్ ఆరోగ్య సబ్ సెంటర్ ను మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. జనరల్ విసిట్ లో భాగంగా ఉపకేంద్రం సందర్శించారు. వర్షం కారణం గా దెబ్బతిన్న ముష్టికుంట్ల ఉప కేంద్రం ను సందర్శించి చుట్టూ ఉన్న పరిసరాలు తనిఖీ చేశారు. నెల క్రితం వర్షం వల్ల ఉప కేంద్రం లోకి వర్షం నీరు చేరటం దాని ద్వారా ఉప కేంద్రం లోనికి వెళ్ళటం కష్టం గా ఉన్నది. ఉప కేంద్రం లో ఉన్న ఫర్నిచర్ నీటి లో ఉండిపోయాయి. ఇంకా ఆ నీరు నిల్వ అక్కడక్కడ ఉండటం చూసి పంచాయతీ సెక్రటరీ గారిని వివరాలు అడిగి తెలుసు కున్నారు. ఉప కేంద్రం చుట్టూ ఉన్న పరిసరాలు పరిస్థితి ను కూడా చూశారు. ఈ విషయం ను పై అధికారుల దృష్టి కి తీసుకెళ్తా అని చెప్పటం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్రవంతి మెడికల్ ఆఫీసర్ దానయ్య సిహెచ్ఓ డాక్టర్ ప్రియాంక పల్లేదవాఖన మెడికల్ ఆఫీసర్ శ్రీ సైదులు సెక్రటరీ ఫాతిమా శివరాణి ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎంఈఓను సన్మానించిన శీలం

మధిర సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :
జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయునిగా అవార్డు పొందిన మధిర మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్ ను మంగళవారం భరత్ విద్యాసంస్థల అధినేత శ్రీలం వెంకటరెడ్డి అభినందించి సన్మానించారు. గడిచిన 8 ఏళ్లుగా ఎంఈఓ గా బాధ్యతలు నిర్వహిస్తూ, ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య ప్రమాణాలను అందించేలా ఉపాధ్యాయులతో సమన్వయాన్ని నిర్వహిస్తూ విధి నిర్వహణలో బాధ్యతమైన పాత్రను నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రస్తుతం టీవీఎం ఉన్నత పాఠశాల హెచ్ఎం గా విధులు నిర్వహిస్తున్న ఆయన గత ఏడాది పదవ తరగతిలో విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనపరచడం నూరు శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగిందని అన్నారు. ఈయన కు ఉత్తమ అవార్డు రావడం గర్వించదగిన విషయమని శ్రీల వెంకటరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో



ప్రిన్సిపాల్ జింకల కోటేశ్వరరావు, ఐఐటీ ఫౌండేషన్ డీన్ కటికల రవీంద్ర రెడ్డి, ఉపాధ్యాయులు పాషా, అజీమ్ పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

మధిర సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :
మధిర మున్సిపాలిటీ పరిధిలోని జిలుగుమాడు గ్రామంలో అనుమానాస్పద స్థితిలో భవన నిర్మాణ కార్మికుడు బాలసాని మురళీకృష్ణ (32) మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు మృతుడు భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేస్తూ ఉంటాడు. రోజు ఖమ్మంలో పనికి వెళ్లి తిరిగి రాత్రి వస్తుంటాడు. ఇదే క్రమంలో సోమవారం రాత్రి కూడా ఖమ్మం నుండి తిరిగి వచ్చిన తర్వాత భోజనం చేసి నిద్రించాడు. తెల్లవారే సరికి అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు గుర్తించారు. మృతుడు మురళీకృష్ణ మృతి చెంది ఉండడంతో తల్లి తండ్రులు కొడుకు మృతి పై అనుమానం వ్యక్తం చేశారు. కాగా మృతుని తలపై శరీర భాగాలపై గాయాలు ఉన్నట్లు ఎవరో తన కొడుకును కొట్టి ఉంటారన్న అనుమానాన్ని వారు వ్యక్తం చేయడం తోపాటు పోలీసులకు ఫిర్యాదు చేశారు. విషయాన్ని తెలుసుకున్న మధిర పట్టణ సీఐ దోమల రమేష్ సంఘటనా స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే మృతుని మరణం పై



అనుమానం ఉన్న నేపథ్యంలో శవపంచనామా నిమిత్తం మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. కాగా మృతునికి వివాహమైందని కొంతకాలంగా భార్యాభర్తల మధ్య నెలకొన్న మనస్పర్థలు నేపథ్యంలో ఇరువురు దూరంగా ఉంటున్నారని గ్రామస్తులు కుటుంబ సభ్యులు వెల్లడించడం గమనార్హం. అయితే మృతునికి సంబంధించి ఎవరితోనూ వ్యక్తిగత విభేదాలు లేవనీ రాత్రి ఇంటికి వచ్చిన తర్వాత జరిగిన మృతుని శరీరంపై గాయాలు ఉండడం మృతి చెందడం తీవ్ర అనుమానాలకు తావిచ్చేదిగా మారింది. మురళీకృష్ణ మృతి జిలుగుమాడు గ్రామంలో విషాదాన్ని నింపడంతో పాటు కొంత ఉద్రిక్తత పరిస్థితులకు అవకాశం కల్పించడంతో గ్రామంలో శాంతిభద్రతల సమస్య తలెత్తకుండా రమేష్ నేతృత్వంలో చర్యలు చేపట్టారు.

## తెలంగాణ భాషా దినోత్సవంగా కాళోజీ జయంతి వేడుకలు

ముదిగొండ ప్రభాతవార్త, సెప్టెంబర్ 9:
ముదిగొండ మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ సునీతా ఎలిజబెత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది పాల్గొని కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ సునీతా మాట్లాడుతూ తెలంగాణ యాసలో సామాజిక రచనలు చేసి ప్రజలను చైతన్యపరిచిన ప్రజాకవి, ఉద్యమకారుడు కాళోజీ నారాయణరావు సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఆయన ప్రజల సమస్యలను కలంమాధ్యమంగా ప్రస్తావించి, సామాజిక చైతన్యం కలిగించారని పేర్కొన్నారు. కాళోజీ సేవలను గుర్తించి ప్రభుత్వం పద్మవిభూషణ్‌తో గౌరవించిందని, ఆయన పుట్టిన రోజును తెలంగాణ భాషా దినోత్సవంగా ప్రకటించడం గర్వకారణమని ఆమె అన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మీ, రెవిన్యూ ఇన్స్పెక్టర్



కళ్యాణి, సీనియర్ అసిస్టెంట్ నాగలక్ష్మి, జూనియర్ అసిస్టెంట్లు రమాదేవి, జాన్ పాషా, అబ్బాస్, కర్ణ, భూ భారతి ఆపరేటర్ శ్రీహరి, అటెండర్లు నాగుల్ మీరా, నిహారిక తదితరులు పాల్గొన్నారు.

## వల్లభిలో ఘనంగా కాళోజి జయంతి వేడుకలు

ముదిగొండ ప్రభాతవార్త, సెప్టెంబర్ 9:
ప్రజా కవి కాళోజి నారాయణరావు ౧ వ జయంతి సందర్భంగా వల్లభి గ్రామంలో కార్యక్రమం ఘనంగా జరిగింది. మాజీ సర్పంచ్ పోట్ల వెంకట ప్రసాద్ రావు కాళోజి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళోజి తెలంగాణ సాహిత్య ప్రాచుర్యాన్ని దేశవ్యాప్తంగా చాటి చెప్పిన మహనీయులని గుర్తు చేశారు. కాళోజి సాహిత్యం సామాన్య ప్రజలకు బలమైన ప్రేరణగా నిలిచిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఎంద్రాతి సీతయ్య, బిచ్చలా ధనమూర్తి, ఎనిక కొండలు, జెట్టి కృష్ణ, ఏనుగుల వెంకటేశ్వర్లు, ఎడపల్లి బుచ్చయ్య, కొండా విజయ భాస్కరరావు, ఎస్.కె. సైదులు, కొడారు



పూర్ణచంద్రరావు, ఉప్పుతోళ్ల రమణతో పాటు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.




## పాముకాటుకు మహిళ మృతి



ఎర్రుపాలెం ప్రభాతవార్త:
పాము కాటుకు గురై మహిళ మృతి చెందిన సంఘటన ఎరుపాలెం మండలం బనిగండ్లపాడు గ్రామంలో మంగళవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఎర్రుపాలెం మండల పరిధిలోని బనిగండ్లపాడు గ్రామానికి చెందిన శీలం. సంధ్య, (40) సోమవారం రాత్రి సమయంలో ఇంటి ఆవరణంలో వాకింగ్ చేస్తుండగా పాము కాటుకు గురైనట్లు తెలిపారు ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మరణించినట్లు తెలిపారు. మృతురాలికి భర్త ఇద్దరు కుమార్తె, కుమారుడు, ఉన్నారు. భర్త శ్రీనివాసరావు రెడ్డి, ఫిర్యాదు మేరకు పోస్టుమార్టం నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎర్రుపాలెం ఎస్సై రమేష్ తెలిపారు.

## ఘనంగా కాళోజీ జయంతి వేడుకలు

**మధిర సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:** ప్రజా కవి కాళోజీ నారాయణరావు



జయంతిని మంగళవారం నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలు విద్యాసంస్థల్లో ఘనంగా నిర్వహించారు. తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ రాళ్ల బండి రాంబాబు, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ అరిగెల సంపత్ కుమార్, ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యాధికారి డా. అనిల్ కుమార్ కాళోజీ నారాయణ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే మధిర పట్టణ రూరల్ సర్కిల్ కార్యాలయాల్లో సిఐలు దోమల రమేష్ డి మధు, కాళోజి జయంతిని నిర్వహించారు. మధిర పట్టణం, మండల పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాలు విద్యాసంస్థలు కళాశాలలలో కాలేజీ జయంతి వేడుకలను నిర్వహించారు.

## ఎల్ఐసి ఏఓఐ మధిర డివిజన్ అధ్యక్షులుగా దొప్ప వీరయ్య

బోనకల్, ప్రభాతవార్త :



ఎల్ఐసి ఏజెంట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా మధిర డివిజన్ అధ్యక్షులుగా మండల పరిధిలోని ముష్టికుంట గ్రామానికి చెందిన దొప్ప వీరయ్య మంగళవారం ఎన్నికయ్యారు. మధిర బ్రాంచ్ నందు నూతన కమిటీ ఏఓఐ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఎల్ఐసి ఏవోఐ మధిర అధ్యక్షులుగా దొప్పా వీరయ్య, సెక్రటరీ గా బాజినీడు శ్రీనివాస రావు, ట్రెజరరీ గా గుడిమెట్ల మోహన్ రావు, గౌరవ అధ్యక్షులు గా శ్రీపాలశెట్టి వెంకట్రావ్, ఉపకోసాధికారిగా షేక్ అజాద్ గా, జాయింట్ సెక్రటరీ గా ఆవుల అప్పారావు, ఐటీ ఛైర్మెన్ గా చల్లా నరసింహా రెడ్డి, సలహా దారులుగా శీలం నారాయణ రెడ్డి, బుంగ లెనిన్ బాబు, షేక్ సలీమియా, పసుపులేటి నరేష్, బట్టు వెంకటేశ్వర్లు, తాడి సత్యనారాయణ, షేక్ మస్తాన్, షేక్ గోపి మస్తాన్, గడ్డం ప్రశాంత్ , ధార వెంకటయ్య, పడిగేల రవికుమార్ ఎన్నికయ్యారు.

# అటవీ శాఖ అధికారులకు పట్టుబడిన ఇసుక అక్రమార్కులు

- రెండు ట్రాక్టర్లు సీజ్
- అక్రమార్కులపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటాం
- ఎఫ్ఆర్ఓ చాట్ల ఎల్లయ్య

**అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబర్ 09(ప్రభాతవార్త):**

అటవీ ప్రాంతంలోని ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ఇసుకాసురులుపై అటవీశాఖ అధికారులు చర్యలు తీసుకుంటామన్నారు.ధనమే లక్ష్యంగా పెట్టుకున్న కొంత మంది ట్రాక్టర్ల యజమానులు.ఇసుకను ప్రధాన ఆర్థిక వనరుగా చేసుకొని. అక్రమంగా ఇసుకను తరలిస్తూ చీకటి దందా కొనసాగిస్తున్న వైనం సోమవారం అర్ధరాత్రి వెలుగులోకి వచ్చింది.అన్నపురెడ్డిపల్లి మండలంలో నిరుపేదలకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్ళు నిర్మాణాలకు ప్రభుత్వ అధికారుల సమ్మతితో లబ్ధిదారులు స్థానిక రెవెన్యూ పరిధిలోని వాగుల నుండి...గోదావరి నది తీర ప్రాంతాల నుండి ఇసుకను సక్రమంగా రవాణా చేసుకుంటుంటే.వారి చాటున కొంతమంది వ్యక్తులు. కాసులకు కక్కుర్తిపడి. ఇసుక వ్యాపారం యదేచ్ఛగా కొనసాగిస్తూ...అటవీ ప్రాంతంలోని ఇసుకను అక్రమంగా తరలించుకుంటూ అటవీ శాఖ అధికారులకు పట్టుబడ్డారు.వివరాలు ఇలా ఉన్నాయి.అటవీ శాఖ చంద్రుగొండ రేంజ్ పరిధిలోని మద్దుకూరు సెక్షన్, మద్దుకూరు ఈస్ట్ బీట్ (నామవరం గ్రామ శివారు అటవీ ప్రాంతం)నుండి అన్నపురెడ్డిపల్లి గ్రామానికి చెందిన ట్రాక్టర్ల యజమానులు. సోమవారం అర్ధరాత్రి సమయంలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారన్న విశ్వాసనీయ సమాచారంతో అటవీశాఖ అధికారులు,సిబ్బంది.ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లును అడ్డుకున్నారు.ఎఫ్ఆర్ఓ చాట్ల ఎల్లయ్యకు సమాచారం అందించి.రేంజర్ ఆదేశాలతో కార్యాలయానికి తరలించారు.





**- ఎఫ్ఆర్ఓ చాట్ల ఎల్లయ్య వివరణ:**

అన్నపురెడ్డిపల్లి గ్రామానికి చెందిన ట్రాక్టర్ల యజమానులు.అటవీ ప్రాంతంలోకి చొరబడి అటవీలోని ఇసుకను తోడేస్తూ ట్రాక్టర్లుతో అక్రమంగా తరలిస్తున్నారని. ట్రాక్టర్లు, బాధితులుపై అటవీశాఖ చట్ట ప్రకారం కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటామన్నారు. ట్రాక్టర్లు పట్టుకున్న వారిలో ఎఫ్ఎస్ఓ అమరేంద్ర సింగ్,బీట్ ఆఫీసర్ దేవి సింగ్,బేస్ క్యాంప్ సిబ్బంది మురళీ ఉన్నారు.

# ఏరియా డబల్యూపిఎస్ నూతన కమిటీ ఎంపిక

- ప్రధాన కమిటీ అధ్యక్షుడిగా ఏరియా జీఎం శాలెంరాజు

**రుద్రంపూర్, సెప్టెంబర్ 9 – ప్రభాతవార్త:**

సింగరేణి సంస్థ కొత్తగూడెం ఏరియా డబల్యూపిఎస్ అండ్ జీఏ 2025–26 సంవత్సరానికి గాను ఏరియా నూతన కమిటీని నియమించడం జరిగింది. ఇందులో ప్రధాన కమిటీ సభ్యులుగా.. అధ్యక్షుడుగా ఎం. షాలేం రాజు, జనరల్ మేనేజర్, కొత్తగూడెం ఏరియా , ఉపాధ్యక్షుడుగా జి. వి. కోటిరెడ్డి, ఎస్ఓటు జిఎం కొత్తగూడెం ఏరియా , ముఖ్య సమన్వయకర్తగా జి. వెంకట మోహన్ రావు, డిజిఎం (పర్సనల్), గౌరవ కార్యదర్శిగా జి. హరీష్, డిప్యూటీ పిఎం, జిఎం కార్యాలయం, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఎం.సి. పోస్నెట్, సహాయ క్రీడా పర్యవేక్షకుడు, క్రీడా సమన్వయకర్తగా బి. భీముడు, ఈపీ ఎలక్ట్రీషియన్, వీకేసిఎం, కొత్తగూడెం ఏరియా, తో పాటు కెప్టెన్లుగా బి. వెంకటేశ్వర్లు, ఈపీ ఫిట్టర్, బుర్ర రాజ్ కుమార్, సీనియర్ సెక్యూరిటీ గార్డ్, ఎస్కే. గులామ్ గౌస్, సీనియర్ సెక్యూరిటీ గార్డ్, ఎస్ పిసి డిపార్ట్‌మెంట్, సిహెచ్. ప్రేమ్ కుమార్, ఈపీ ఆపరేటర్, ఇ. రత్న కుమార్, శాంప్లింగ్ మజ్దూర్, జేవీఆర్ ఓసి , సిహెచ్. సంగ రావు, ఎస్ఎంసిఓపీ, పర్సనల్ డిపార్ట్‌మెంట్ (డిప్యూటేషన్), ఎ. మహేష్, వెల్డర్, ఏరియా వర్క్ షాప్, ఆర్. భారని, అసిస్టెంట్ చైన్‌మాన్, కిస్తారం ఓసీ, ఎం. రామకృష్ణ, అసిస్టెంట్ చైన్‌మాన్, జేవీఆర్సీ.॥, సాయి రాకేష్, ఫిట్టర్, పివికే.5 ఇన్‌క్లైన్, ఎస్కే. ఖాజా పాషా, టర్నర్/మెషినిస్ట్, ఏడబ్ల్యూఎస్, జె. రాంబాబు, సీనియర్ సెక్యూరిటీ గార్డ్, ఎస్ అండ్ పిసి డిపార్ట్‌మెంట్, ఎల్. అజయ్, జనరల్ అసిస్టెంట్, పివికే.5 ఇన్‌క్లైన్, ఎన్. మల్లికార్జున్, సీనియర్ సెక్యూరిటీ గార్డ్, ఎస్ పిసి డిపార్ట్‌మెంట్, ఎం. మధు కృష్ణ, టర్నర్/మెషినిస్ట్, ఏరియా వర్క్ షాప్ , కే. నాగ మోహన్, ఫోర్‌మాన్ (మెకానికల్), ఏరియా వర్క్ షాప్ (డిప్యూటేషన్), ఎం. శశికాంత్, ఓవర్‌మాన్ (డిహెచ్), కిస్తారం ఓసీ, కె. శ్రీనివాస్ రెడ్డి, సిఓపీ, ఆర్‌సిహెచ్‌పి, ఎ. శమంత్, అసిస్టెంట్ చైన్‌మాన్, జేవీఆర్సీ.॥ , కె. సౌజన్య, జూనియర్ అసిస్టెంట్, పర్సనల్ డిపార్ట్‌మెంట్, ఇ. సుష్మ రాణి, జూనియర్ అసిస్టెంట్, ఎస్టేట్స్ డిపార్ట్‌మెంట్లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలేం రాజు మాట్లాడుతూ.. ఈ వార్షిక సంవత్సరం 2025–26 డబ్ల్యూపీఎస్ అండ్ జీఏ క్రీడలను బుధవారం కబడ్డీ, బాల్ బ్యాడ్మింటన్ క్రీడలతో ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్స్ రుద్రంపూర్ ఉదయం 10 గంటలకు ప్రారంభించడం జరుగుతుందని ఉద్యోగులు/ క్రీడాకారులు గమనించి సకాలంలో హాజరై ప్రారంభోత్సవ వేడుకను విజయవంతం చేయాలని ఉద్యోగులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ వి.మల్లికార్జున రావు, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, ఎస్ఓటు జిఎం జీ.వి.కోటిరెడ్డి, డిజిఎం (పర్సనల్) జీ.వి.మోహన్ రావు, డివైపిఎం జి.హరీష్ , ఏరియా ఎస్టేట్స్ ఆఫీసర్ బి.తౌరియా, స్పోర్ట్స్ కో ఆర్డినేటర్, జనరల్ కెప్టెన్, వివిధ క్రీడల కెప్టెన్స్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామీణ మోలిక వసతులతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి..

- భట్టి విక్రమార్క

**ఎర్రుపాలెం,సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:**

గ్రామీణ మోలిక వసతులతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మండలంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క,జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి మంగళవారం ఎస్సీ సబ్ ప్లాన్ రోడ్లకు శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించారు.భట్టి విక్రమార్క చొరవతో సుమారు 4 కోట్ల రూపాయలతో ఎస్సీ సబ్ ప్లాన్ రోడ్లకు శంకుస్థాపన ఘనంగా నిర్వహించారు. ముందుగాఎర్రుపాలెంఎస్సీ కాలనీలో 45 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న ఎస్సీ సబ్ ప్లాన్ రోడ్లుకు శంకుస్థాపన చేశారు.పెద్ద గోపవరం గ్రామంలో 85 లక్షల రూపాయలతో నిర్మించే ఎస్సీ సబ్ ప్లాన్ రోడ్ల శంకుస్థాపన,12 లక్షల రూపాయలతో నిర్మించనున్న అంగన్వాడి కేంద్రం నూతన భవనంనకు శంకుస్థాపన, బుచ్చిరెడ్డిపాలెంలో 40 లక్షలతో నిర్మించే ఎస్సీ సబ్ ప్లాన్ రోడ్లకు శంకుస్థాపన, బనిగండ్లపాడు గ్రామంలో 175 లక్షల వ్యయంతో నిర్మించే ఎస్సీ సబ్ ప్లాన్ రోడ్లకు శంకుస్థాపన, అయ్యవారిగూడెం గ్రామంలో 55 లక్షల భయంతో నిర్మించే ఎస్సీ సబ్ ప్లాన్ రోడ్లకు శంకుస్థాపన,భీమవరం విద్యానగర్ గ్రామంలో 20 లక్షల రూపాయలతో నిర్మించనున్న గ్రామపంచాయతీ నూతన భవనమునకు శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా భట్టి విక్రమార్కమాట్లాడుతూ అభివృద్ధి పదంలో మధిర నియోజకవర్గ ముందుండేలా ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రతి గ్రామానికి అభివృద్ధి వసతులు అందించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.మోలిక వసతుల అభివృద్ధి ద్వారా గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని, గ్రామాల అభివృద్ధి వేగంగా జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో జి నరసింహారావు,విద్యుత్ యస్ఈ శ్రీనివాసచారి, భద్రాద్రి జిల్లా డీఎఫ్ఓ సిద్ధార్థ విక్రమ్ సింగ్,పిఆర్ ఈ వెంకటరెడ్డి,తాసిల్దార్ మన్నె ఉషా శారద, ఎంపీడీవో బి సురేందర్, వివిధ శాఖల అధికారులు,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,కొండబాల కోటేశ్వరరావు,మాజీ ఎమ్మెల్సీ పొట్ల నాగేశ్వరరావు,నాయుడు సత్య నారాయణ, మరి మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు,మండల పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి,చావా రామకృష్ణ,శీలం శ్రీనివాసరెడ్డి,అనుమోలు కృష్ణారావు,యరమల పూర్ణచంద్రారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,క్లస్టర్ ఇంచార్జ్ లు,వివిధ అనుబంధ సంఘ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# తుమ్మల చెరువులో యూరియా పంపిణీ కేంద్రం ప్రారంభం

- కొరతపై అధికారుల ముందు రైతుల ఆవేదన
- రైతులందరికీ అందిస్తామని హామీ
- ముందే చెప్పిన..ప్రభాతవార్త

**అశ్వాపురం, ప్రభాతవార్త, సెప్టెంబర్ 9:**

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సహకార సంఘాలకు దూరంగా ఉన్న గ్రామాల్లోని గిరిజన రైతులకు యూరియా పంపిణీ సులభతరం చేయడానికి తుమ్మల చెరువు రైతువేదికలో యూరియా పంపిణీ కేంద్రాన్ని అధికారులు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా రైతువేదికలో రైతులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెల్లిపాక ప్రాథమిక సహకార సంఘ ఎరువుల పంపిణీ కేంద్రం ఈ ప్రాంత రైతులకు దూరంగా ఉండి యూరియా సంచులు పొందడంలో ఇబ్బందులు తలెత్తుతున్న సందర్భంగా ఈ సమస్యను అధిగమించడానికి అశ్వాపురం మండల కేంద్రం లోని రైతు వేదిక, తుమ్మలచెరువు గ్రామం లోని రైతువేదికల వద్ద యూరియా పంపిణీ ప్రారంభించాలన్నారు. దీంతో గిరిజన రైతులకు ఎంతో మేలు జరుగుతుందని వారు ఇప్పుడు తమకు కావలసిన యూరియా సంచులు సమయానికి, ఆలస్యం లేకుండా ప్రతిరోజూ క్యూలలో నిలబడకుండా సులభంగా పొందగలుగుతారన్నారు. ఈ చర్య వల్ల రైతులు తమ వ్యవసాయ పనులను సజావుగా కొనసాగించేందుకు అనుకూలంగా మారుతుందని తెలిపారు.



**- రైతుల ఆవేదన**

సమావేశం ప్రారంభంకాగానే యూరియా కొరతపై అధికారులను రైతులు నిలదీశారు.ఈ ప్రాంతంలో ముఖ్యంగా వర్షాధారంగా ప్రత్తి, వరి పంటలు సాగుచేస్తామని వర్షాలు లేటుగా పడటంతో వరి సాగు లేటయ్యిందని,వచ్చినటువంటి అరకొరా వర్షాలతో ప్రత్తి సాగు ముందయ్యిందని, రెండు పంటలకు కూడా ఇప్పుడు యూరియా అందించాల్సిన ఈ సమయం లో యూరియా కొరత వల్ల తీవ్రంగా నష్టపోయే పరిస్థితి వచ్చిందని,ఈ సమయంలో పంటలకు యూరియా అందించకపోతే తీవ్రంగా నష్టపోతామని అధికారుల ముందు తమ గోడు వెల్లబుచ్చుకొని ఆవేదన వ్యక్తంచేశారు.మేమేమీ గొంతెమ్మ కోరికలు కోరట్లేదని,పంటలు సాగు చేస్తున్న రైతులకు ఎకరానికి రెండు బస్తాల యూరియాను తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతుల ఆవేదన తో పరిస్థితులు ఉద్రిక్తంగా మారుతున్న నేపథ్యంలో ఏడిప తాతారావు జోక్యం చేసుకొని యూరియా కొరతపై ఉన్నతాధికారులతో మాట్లాడతానని సాధ్యమైనంత తొందరగా రైతులందరికీ యూరియాను సరఫరా చేస్తామని తెలిపారు.

**- ముందే చెప్పిన ప్రభాతవార్త**

సెప్టెంబర్ 7వ తారీకు న యూరియా తిప్పలు తప్పేదన్నడో అనే శీర్షికన ప్రచురించిన వార్త లో మారుమూల గ్రామాల రైతులు పడుతున్న ఇబ్బందులను దూరాభారంతో వారు ఇక్కడికి వచ్చేసరికి యూరియా కొరత వలన ఉన్న యూరియా అయిపోవడంతో రోజుల తరబడి రావాల్సి వస్తుందని అన్న వారి ఆవేదనను అధికారుల దృష్టికి తీసుకెళ్ళింది ప్రభాతవార్త. ఈ సమస్యను త్వరగా పరిష్కరించినందుకు, అధికారుల దృష్టికి ఈ సమస్యను తీసుకువెళ్లిన ప్రభాతవార్తకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లో మణుగూరు ఏడిప తాతారావు, ఏఈఓ సౌమ్య, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నెల్లిపాక సొసైటీ అధికారులు , రైతులు చాప ముత్తయ్య తాటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## శానిటేషన్‌పై మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య సమీక్ష

*ఖమ్మం కార్పొరేషన్ సెప్టెంబర్ 9 ప్రభాతవార:*

ఖమ్మం నగరపాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య సోమవారం మున్సిపల్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్, ఏఎంసీలు, సానిటరీ సూపర్వైజర్లు, సాన్ రీఇన్స్పెక్టర్లతో కమిషనర్ అభిషేక్ అగస్త్య కలిసి సానిటేషన్ అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ , పట్టణ పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రతి వర్కర్ తన తన విధులను ప్రతిరోజు క్రమం తప్పకుండా నిర్వర్తించేలా చర్యలు తీసుకోవాలని కిందిస్థాయి అధికారులను ఆదేశించారు. నగరంలో ఎక్కడా చెత్త పాయింట్లు లేకుండా ప్రతిరోజూ ఆటోలు, ట్రాక్టర్ల ద్వారా చెత్త సేకరణ జరుగుతుందో లేదో అధికారుల పర్యవేక్షణలో ఉండాలని సూచించారు. ఏ ఒక్క డివిజన్ నుంచీ కూడా ఫిర్యాదులు రాకుండా పరిశుభ్రత పనులను సక్రమంగా నిర్వహించాలని కమిషనర్ స్పష్టం చేశారు. విధులకు హాజరుకాని కార్మికులు వెంటనే పనికి హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని, అవసరమైతే



హాజరు కాకపోతే వారి పైన తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. డివిజన్ల వారీగా కేటాయించిన కార్మికులు అందరూ విధులకు హాజరు కావడం తప్పనిసరిగా ఉండాలని కమిషనర్ గారు స్పష్టం చేశారు. అదేవిధంగా, జటాయు వెహికిల్ సామర్థ్యాన్ని పెంచి, రోడ్డు శుభ్రత పనులను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని, రోడ్ స్వీపింగ్ మెషీన్ల పని సమయాన్ని పెంచి నగరంలోని అన్ని రహదారులు శుభ్రంగా ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ ఆదేశాల మేరకు సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు.




## త్రివేణిలో కాళోజి జయంతి వేడుకలు

**ఖమ్మం విద్యా విభాగం సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:**

పుట్టుక నీది చావు నీది బ్రతుకంతా దేశానిది... అంటూ తెలంగాణ మాండలికంలో చక్కని కవితలు అల్లిన విశ్వ మానవ కవి కాళోజీ నారాయణరావు. ఆయన జయంతిని తెలంగాణ మాండలిక భాషా దినోత్స వం గా ప్రతి సంవత్స రం జరుపుకుంటాం ఈ సందర్భంగా ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి పాల్గొని కాళోజి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. స్థానిక తెలుగు సొగసును మాతృభాషలోని తీయదనాన్ని ప్రతి ఒక్కరు ఆనందించాలని ప్రపంచంలో ఎన్ని భాషలు నేర్చుకున్నా మాతృభాషకున్న ప్రత్యేకత తరగదని అన్నారు. అనంతరం పాఠశాల స్థాయిలో జరిగిన వ్యాస రూప, వక్తృత్వ కవితల



పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ , కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు ,సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ , వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రజల కోసం పనిచేసేవారు ఎల్లప్పుడూ సజీవంగానే ఉంటారు...

### - కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రేలాపణలు కట్టిపెట్టు

### - సుధాకర్‌రెడ్డి సంస్మరణ సభలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని

**కొత్తగూడెం, సెప్టెంబర్ 9 - ప్రభాతవార్త:**

మరణించిన ప్రజల గుండెల్లో జీవించేవారు చాలా అరుదుగా ఉంటారని ఆ కోవకు చెందినవారే సీపీఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి అని, ప్రజా ఉద్యమాలకు ఆయన ఒక దిక్సూచి, కాంతిరేఖ అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. సోమవారం కొత్తగూడెం పట్టణంలోని కొత్తగూడెం క్లబ్ లో నిర్వహించిన మాజీ ఎంపీ సురవరం సుధాకర్రెడ్డి సంస్మరణ సభకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాచారు. 15ఏళ్ళ వయసు నుంచే ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, రైతు సంఘం, కార్మిక సంఘం, పార్లమెంట్ సభ్యుడిగా సుమారు 60సంవత్స రాలకు పైగా ప్రజా సేవలోనే ఉండి ప్రజల కోసమే జీవితాన్ని అంకితో చేసిన ప్రజల మనిషి సుధాకర్ రెడ్డి అని, ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తో పాటు వివిధ రాష్ట్రాలలో ఎనలేని సేవలు చేశారని కొనియాడారు. ఆయన మరణించిన తర్వాత అన్నీ పార్టీలు, సంఘాల నాయకులు వచ్చారంటేనే ఎలాంటి నాయకుడో అర్థం చేసుకోవాలని, ప్రతీ రాజకీయపార్టీలో మంచివాళ్ళు ఉంటారని, వారి పార్టీ సిద్ధాంతం ప్రకారం పనిచేస్తారని కానీ ప్రజల కోసం ఎవరైతే తుదిశ్వాస వరకు పనిచేస్తారో వారందరిని సమాజం గుర్తుంచుకుంటుందని తెలిపారు. భూస్వామ్య కుటుంబంలో పుట్టినప్పటికీ పేదల పక్షాన పోరాటం చేసిన నాయకుడు సురవరం అని, కార్మిక, రైతు, ప్రజా సంఘాల నిర్మాణంలో క్రియాశీలకంగా పనిచేసి తన జీవితాన్ని పేద ప్రజలకు అంకితం చేశారని ఆయన ఇచ్చిన స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేసే ప్రతీవాడు కమ్యూనిస్ట్ అని, ఓట్లు, సీట్లు లేకున్నా వందేళ్ళు పూర్తి చేసుకుందంటే అది ప్రజలు ఇచ్చిన ఉత్సా హం, బలమేనని స్పష్టం చేశారు. 2026 మార్చి నాటికి మావోయిస్టులు లేకుండా చేస్తానని కేంద్రహోంశాఖ మంత్రి అమిత్ షా బీరాలు పలికాడని, సూర్యచంద్రులు ఉన్నంతవరకు కమ్యూనిజం బ్రతికే ఉంటుందని, అడవుల్లో పనిచేసేవాళ్ళు కూడా మనవాళ్ళేనని, మంచి మనస్సు, మంచి గుణం కలిగిన వారందరూ సమాజం దృష్టిలో




కమ్యూనిస్టులేనని, కమ్యూనిస్టులందరూ ఏకం కావాలని ఆ రోజు రావాలని ఆకాంక్షించారు. ప్రతీ చట్టం, ప్రతీ హక్కు కమ్యూనిస్టుల ద్వారానే వచ్చిందని, ప్రశ్నించేవాడే.. లేకపోతే అధికారపక్షం రాజ్యహింసకు పాల్పడుతదని అందుకే కమ్యూనిస్టు లేని సమాజం ఉండదని, ప్రతీ పేదవాడికి కష్టం వస్తే గుర్తుకు వచ్చేది ఎర్రజెండానే అని గుర్తుచేశారు. వైరా, పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యేలు మాలోతు రాందాస్ నాయక్, పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సురవరం సుధాకర్రెడ్డి రాష్ట్రానికి, దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ ప్రభుత్వం ఎల్లప్పుడు ఆ కుటుంబానికి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీ పీ ఐ ఎంఎల్ (మాస్ లైన్) రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్స య్య, సీపీఐ జిల్లా కార్యదర్శి షేక్ సాబీర్ పాషా , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు, కాంగ్రెస్, బీ ఆర్ ఎస్, సీపీఐ, సీపీఎం, టీడీపీ, మాస్ లైన్, న్యాయవాదుల సంఘం, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఆదివాసీ, గిరిజన సంఘాల రాష్ట్ర, జిల్లా నాయకులు కంచర్ల చంద్రశేఖర రావు, నాగ సీతారాములు, జేబీ, శౌరి, అంతోటిపాల్, సంకుబావన అనుదీప్, భాగం హేమంతరావు, మున్నా లక్ష్మీకుమారి, ముత్యాల విశ్వనాథం, సలిగంటి శ్రీనివాస్, అన్నవరపు సత్యనారాయణ, కనగాల అనంతరాములు, మల్లెల రామనాథం, ఆవునూరి మధు, జాటోతు కృష్ణ, శివరామకృష్ణ ప్రసాద్, భాగం మాధవరావు, మారపాక రమేష్, లగడపాటి రమేష్, మద్దెల శివకుమార్, వాసం రామకృష్ణ దొర, భూక్యా శ్రీనివాస్, పూనెం శ్రీనివాస్, తదితరులు పాల్గొని సురవరం చేసిన సేవలను కొనియాడారు. అంతకుముందు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా నివాలులర్పించారు.

## ఎంపీ వద్దిరాజు రవిచంద్ర క్యాంపు కార్యాలయంలో ఘనంగా ప్రజాకవి కాళోజి జయంతి వేడుకలు

### - కాళోజికి పలువురి ఘన నివాళులు...

### - తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి కాళోజీ అని కీర్తించిన ప్రముఖులు

**ఖమ్మం కార్పొరేషన్ సెప్టెంబర్ 09 ప్రభాతవార్త :**

పుట్టుక నీది, చావు నీది బతుకంతా దేశానిది అని తెలంగాణ ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేసి తెలంగాణ రాష్ట్ర సాధనలో తన కలం ద్వారా కోట్ల మందిని ఐక్యం చేసిన ప్రజాకవి, స్వాతంత్ర్య సమరయోధుడు, పద్మవిభూషణ్ అవార్డు గ్రహీత కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకొని సె ఎంపీ వద్దిరాజు రవిచంద్ర క్యాంపు కార్యాలయం ఖమ్మంలో మహాకవి కాలోజి నారాయణరావుకు ఘనంగా నివాళులర్పించారు. ఖమ్మం నగర మాజీ కార్పొరేటర్ శీలంశెట్టి వీరభద్రం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి... కార్పొరేటర్లు, పలువురు మాజీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు బిఆర్ఎస్, బిజెపి, సహా ఇతర పార్టీలకు, వివిధ సామాజిక వర్గాలకు చెందిన వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలేజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి కాళోజీ అని, ఆయన కవిత్వం కేవలం సాహిత్యమే కాకుండా సామాజిక మార్పుకు మార్గం చూపిన శక్తివంతమైన ఆయుధమని అన్నారు. పేదల వేదన, ప్రజల ఆశలు, సామాజిక అన్యాయాలను ప్రతిబింబించేలా ఆయన రచనలు నేటికీ తరతరాలకు ప్రేరణనిస్తున్నాయని వారు గుర్తుచేశారు. స్వాతంత్ర్య సమరంలో కీలక పాత్ర పోషించి, ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడిన ప్రజాకవి కాళోజీ అని వారు అన్నారు. సాదాసీదా జీవనం గడిపి, తన ఆలోచనలతో ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహనీయుడని వారు అన్నారు. నాడు తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కేసీఆర్ పాలనలో కాళోజీ జయంతిని తెలంగాణ భాషా దినోత్స వంగా ప్రకటించడం గర్వకారణమని వారు గుర్తు చేశారు. కాళోజీ కలలు, ఆకాంక్షలు సాకారం చేసే దిశగా మనమందరం ముందుకు సాగాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, బిఆర్ఎస్ ఖమ్మం జిల్లా సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్ తోట రామారావు, ఖమ్మం నగర కార్పొరేటర్ బుడిగం శ్రీనివాసరావు బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు ఎండి పాషా, తెలంగాణ ఉద్యమకారులు పగడాల నరేందర్, బీఆర్ఎస్ డివిజన్ మహిళ అధ్యక్షురాలు బత్తుల వసంత, రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి కర్నాటి సోమయ్య, వద్దిరాజు యువసేన నాయకులు సుంకర చిరంజీవి, నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా నాయకులు రామనాథం, పి శరత్, వసంత లక్ష్మి, కే పద్మ, చీర్ల కోటేశ్వరరావు, గొట్టం శ్రీనివాసరావు, బిజెపి ఖమ్మం టౌన్ నాయకులు దాసరి మధు, వడ్డెర సంఘం జిల్లా నాయకులు బత్తుల వెంకన్న, చల్లా గాంధీ, ప్రవీణ్, వైకే బాబు, అశోక్, టీ యూ డబ్ల్యూ జె (టీ జె ఎఫ్) ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు వనం నాగయ్య, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## మిషన్ భగీరథ కార్మికుల సమ్మె విరమణ

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

గత మూడు రోజులుగా దుమ్ముగూడెం మండలం పర్ణశాల వద్ద మిషన్ భగీరథ పథకంలో పనిచేస్తున్న కార్మికులుచేస్తున్న సమ్మెను సోమవారం విరమించారు. యాజమాన్యం నుండి రెండు నెలల జీతం అందిస్తామని కార్మికులకు నిర్దిష్టమైన హామీ ఇవ్వడంతో కార్మికులు సమ్మెను విరమించారు. కార్మికుల సమ్మెతో గత మూడు రోజులుగా దుమ్ముగూడెం మండలంలో మంచినీటి సమస్య తలెత్తింది. మంగళవారం యాజమాన్యం కార్మికులు మధ్య జరిగిన చర్చలు సఫలమవడంతో సమ్మెను విరమిస్తున్నట్లు కార్మికులు తెలిపారు.

## కాళోజీ స్ఫూర్తితో తెలంగాణ భాష గౌరవాన్ని పెంచాలి

**- ఇన్‌చార్జి జీఎం వీరభద్రరావు**



**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 09 :**

తెలంగాణ భాష, సాహిత్యం, సాంస్కృతిక ఉద్యమానికి దిక్సూచిగా నిలిచిన మహనీయులు కాళోజీ నారాయణరావు జన్మదినాన్ని పురస్కరించుకొని సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలో తెలంగాణ భాషా దినోత్సవం ఘనంగా జరిగింది. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో కాళోజీ నారాయణరావు స్ఫూర్తితో తెలంగాణ భాష, యాస గౌరవాన్ని పెంపొందించే దిశగా ప్రతిఒక్కరు కృషిచేయాలని ఏరియా ఇన్‌చార్జి జీఎం వీరభద్రరావు కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. కాళోజీ జీవితమంతా తెలంగాణ భాష, సాహితీవికాస సేవలో గడిచిందని, ఆరంగంలో అత్యున్నత స్థాయికి చేరిన ఆయనపట్ల గౌరవ సూచికంగా ఆయన జన్మదినోత్సవాన్ని తెలంగాణ మాతృభాషా దినోత్సవంగా జరుపుకోవడం ప్రతిఒక్కరి నైతికబాధ్యత అని ఇన్‌చార్జి జీఎం పేర్కొన్నారు. తెలంగాణ భాష, సాహితీ రంగాల కోసం విశేషకృషిచేస్తున్న సాహితీవేత్తలకు కాళోజీ పేరిట ఏటా పురస్కారాలు అందజేస్తూ ఆయన పట్ల అపారగౌరవాన్ని చాటుకోవడం ద్వారా ప్రభుత్వం ఆయనను ఉన్నతంగా గౌరవిస్తుందన్నారు. భావిభారత పౌరులైన నేటి విద్యార్థినీ విద్యార్థులకు కాళోజీ గొప్పతనం అర్థంకావాలని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యారంగ సంస్థల్లో ఆయన జన్మదినోత్సవాన్ని పండుగ వాతావరణంలో మాతృభాషా దినోత్సవంగా జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు కార్మిక సంఘం నాయకులు మేకల ఈశ్వర్, ప్రాతినిధ్య సంఘం నాయకులు వి.కృష్ణంరాజు కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మాతృభాషా దినోత్సవంలో ఎస్వోటూ జీఎం బి.శ్రీనివాసచారి, ఏజీఎం(ఐఈడీ) సీహెచ్.రాంబాబు, డీజీఎం(పర్సనల్) రమేష్, డీజీఎం(ఫైనాన్స్) అనురాధ, డీజీఎం(సివిల్) శివప్రసాద్, పర్యావరణ అధికారి శ్రీనివాస్, సెక్యూరిటీ ఆఫీసర్ కె.శ్రీనివాస్, సీనియర్ పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాళోజీ జయంతి వేడుకలు

**- కాళోజీ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి**

**- తహశీల్దార్ ఎ.మణిధర్**



**అశ్వాపురం, ప్రభాతవార్త, సెప్టెంబర్ 9 :**

తెలంగాణ సామాజిక చైతన్య స్ఫూర్తికి నిలువెత్తు నిదర్శనం ప్రజాకవి కాళోజి అని నేటి సమాజం వారిని,వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని తహశీల్దార్ మణిధర్ అన్నారు.అశ్వాపురం మండల తహశీల్దార్ కార్యాలయంలో ప్రజాకవి కాళోజీ నారాయణ రావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ నేపథ్యంలో తహశీల్దార్ మణిధర్ కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టుక నీది,చావు నీది,బతుకంతా దేశానిది అనే సూక్తితో కాళోజి తన సాహిత్యంతో మన ప్రాంత అస్తిత్వాన్ని తట్టిలేపి తెలంగాణా కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ప్రజల మనిషని,తన కవిత్వంతో స్వరాష్ట్ర ఆకాంక్షను రగిలించిన ప్రజాకవి అని,ఆయన జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకమన్నారు.ఈ కార్యక్రమంలో అశ్వాపురం ఆర్ఐ 1 లీలావతి, యూడిసి కనక లక్ష్మి, జూనియర్ అసిస్టెంట్ నరసింహారావు, తహసిల్దార్ సిబ్బంది రాజేష్, సతీష్ కన్నమ్మ, ప్రియాంక పాల్గొన్నారు.

# పాత కాగితాలపై కొత్త రాతలు

**- కుప్పలు తెప్పలుగా బయటికి వస్తున్న భూమిశిస్తు రశీదులు**

**- చేతులు మారుతున్న లక్షల రూపాయలు**

**- 2014కు ముందున్న బాండ్ పేపరు ఖరీదు రూ.15వేల పైనే**

**- ఒక్కో భూమిశిస్తు రశీదు రూ.2వేలు**

**పినపాక నియోజకవర్గం, ప్రభాతవార్త, సెప్టెంబర్09 :**

మణుగూరుఓసీ విస్తరణ కోసం ఎస్‌డీసీ చేపట్టిన భూసేకరణ అనేక కొత్త పుంతలు తొక్కుతుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత భూమిశిస్తు వసూళును శాశ్వతంగా రద్దుచేసింది. శిస్తు వసూళ్లు నిలిపివేసిన సంగతి అందరికీ తెలిసిన విషయమే అయినప్పటికీ 2014 వరకు భూమిశిస్తు కట్టినట్లుగా అనేకమంది కొత్తరైతులు ప్రభుత్వ, ప్రభుత్వేతర భూములు అనుభవస్తున్నట్లుగా అందుకు సాక్షంగా ప్రభుత్వానికి భూమిశిస్తు కట్టినట్లు రశీదులు పుట్టిస్తున్నారు. భూసేకరణలో భాగంగా గుర్తించబడ్డ భూములకు సంబంధించి రికార్డుల్లో ఉన్న వ్యక్తులు కాకుండా కొత్తగా అనేకమంది అనుభవదారులుగా ఒక కుంట భూమి మొదలు, ఎకరాల మేర ప్రభుత్వ భూమిని అనుభవిస్తున్నట్లు కృత్రిమ రికార్డులు తయారుచేసి ఎస్‌డీసీకి పత్రాలు సమర్పిస్తున్నారు. ఈ తతంగం మొత్తం కూడా ఎస్‌డీసీ పర్యవేక్షణలోనే జరుగుతున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. రెవెన్యూ లొసుగులను తమ ఆదాయవనరులుగా మార్చుకున్న ఎస్‌డీసీ, రెవెన్యూశాఖల్లోని కిందిస్థాయి సిబ్బంది నిర్వాసితులను గుర్తించేందుకు ఎంచుకున్న మార్గాం కొత్తపుంతలు తొక్కుతుంది. ఎకరా పట్టా భూమికి సింగరేణి కాలరీస్ సంస్థ రూ.22.50లక్షలు, ప్రభుత్వ భూమి అనుభవదారులకు రూ.11.25లక్షలు చెల్లించేలా సిద్ధంకాగా.. అదనంగా ప్రతి నిర్వాసిత రైతుకు ఆర్‌అండ్‌ఆర్ విభాగంలో రూ.5.50లక్షలు చెల్లించేలా భూసేకరణ జరుగుతుంది. పరిహారం ఎటువంటి మార్పు లేకపోయినప్పటికీ ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీని అదనంగా చెల్లించి భారీఎత్తున కుంభకోణానికి పాల్పడేందుకు అక్రమరికార్డుల తయారీకి గాను సంబంధిత భూసేకరణ శాఖలోని కీలక వ్యక్తులు అవినీతికి హైవే మార్గాలు వేశారు. దళారీ వ్యవస్థను ఏర్పాటుచేసుకొని 2014కు ముందే భూముల విభజన జరిగినట్లుగా పాత బాండ్‌పేపర్లపై పార్టీషియన్ ఒప్పందాలు జరిగినట్లుగా పాతపత్రాలు కొనుగోలు చేయించి కొత్తరాతలు రాస్తున్నారు. ఒక్కో పాత బాండ్‌పేపర్‌ను రూ.15వేలకు కొనుగోలుచేయడం, భూయజమాని నుంచి కొనుగోలు, వారసత్వం విభాగాల కింద భూమిని అనుభవిస్తున్నట్లుగా కాగితంపై తప్పుడు రాతలు రాసినందుకు రూ.15వేలు, మధ్యవర్తిత్వం వహించినందుకు రూ.30వేలు, అధికారులకు సమర్పించినందుకు రూ.60వేలు అంటూ కుంట భూమి మొదలు ప్రతి ఒప్పందానికి రూ.లక్షకుపైనే దళారులు కాజేస్తున్నారు. రూ.5.50లక్షల ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ కోసం జరుగుతున్న ఈ దోపిడీ తుదకు ఏపరిస్థితికి దారితీస్తుందో తెలియదు కానీ ఇప్పటికే ఈ నఖిలీ పత్రాల దందాలో లక్షల రూపాయలు చేతులు మారినట్లు విశ్వసనీయ సమాచారి. అనేక కుటుంబాలు దళారుల మాటలు నమ్మి ఆర్‌అండ్‌ఆర్ కోసం అప్పులు చాస్తూ రూ.10 వడ్డీకి డబ్బులు తెచ్చి పెట్టుబడులు పెడుతున్నారు. దళారులు తాము రాయించిన పత్రాలు ఎంజాయ్‌మెంట్ సర్వేకు అనుసందానం చేసేందుకు మరో రూ.50వేల మేర వసూళుచేస్తున్నట్లు తెలియవచ్చింది. ఇదంతా ఒక ఎత్తుకాగా పాత పేపర్లపై కొత్తరాతలు రాసిన వ్యక్తులే అనుబంధంగా పాత భూమిశిస్తు రశీదులు ఇచ్చే విధంగా జరుగుతున్న ఒప్పందాల్లో ఒక్కో ఫస్లీ రశీదు రూ.1000 నుంచి రూ.5వేల వరకు అమాయక రైతుల వద్ద నుంచి గుంజుకుంటున్నట్లు గుసగుసలు వినపడుతున్నాయి. ఈ తంతుమొత్తం రహస్యంగానే సాగుతుందని దళారులు భావిస్తున్నప్పటికీ ప్రతిరోజు ప్రతి గ్రామంలోనూ ఏ భూములు ఎవరికి రాశారు. ఎవరెవరికి ఆర్‌అండ్‌ఆర్ రాబోతుందన్న అంశాలు బహిరంగ చర్చకు దారితీస్తున్నాయి. వాస్తవ పరిస్థితులకు భిన్నంగా అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న దళారీ వ్యవస్థకు దన్నుగా నిలుస్తున్న ఎస్‌డీసీ సిబ్బంది దొంగ ఒప్పందాలకు ఆర్‌అండ్‌ఆర్ వర్తించని పక్షంలో రూ.2ల వడ్డీవేసి మీ డబ్బులు మీకిస్తామంటూ అమాయకరైతులను ప్రలోభాలకు గురిచేస్తున్నారు. అసలే ప్రభుత్వ భూమిని అనుభవిస్తున్న రైతులుగా ప్రభుత్వం గుర్తించి పరిహారం ఇవ్వడానికి కూడా ముందుకు వచ్చిన క్రమంలో అక్రమంగా మరింత పరిహారం గుంజేందుకు జరుగుతున్న ప్రయత్నాలు అసలుకు ఎసరు తెస్తాయని భావించిన కొందరు రైతులు దళారులు ఎన్ని ప్రలోభాలకు గురిచేసినా తమ భూములను ఎట్టి పరిస్థితుల్లోనూ విభజన చేయమంటూ కరాఖండీగా చెప్పేస్తున్నారు. ఇప్పటివరకు నిజమైన లబ్ధిదారులకంటే అదనంగా మరో 300మంది ఆర్‌అండ్‌ఆర్ కోసం ఒప్పంద పత్రాలు రాయించుకున్నట్లు తెలుస్తుంది. వీరందరికీ ప్యాకేజీ వస్తుందో రాదో అర్థంకాని పరిస్థితి నెలకొంది.




## గిరిజన పరివర్తన కోసం ఆది కర్మయోగి అభియాన్ ప్రతిస్పందనాత్మక పాలన కార్యక్రమం

**- ఎంపీడీవో సునీల్ కుమార్**



**పినపాక, ప్రభాతవార్త, సెప్టెంబర్ 09:**

గిరిజన ప్రజల పరివర్తన కోసం వ్యక్తులకు,సంస్థలకు సాధికారత కల్పించడం ఆది కర్మయోగి అభియాన్ ప్రతిస్పందనాత్మక పాలన కార్యక్రమం లక్ష్యమని మాధవరావు తెలిపారు.మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో, నోడల్ ఆఫీసర్ సునీల్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ స్థాయి అధికారులకు శిక్షణ కార్యక్రమము నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ ప్రోగ్రాం కొరకు ఎల్లంపల్లి, పొట్లపల్లి,సింగిరెడ్డి పల్లి,గడ్డం పల్లి పంచాయతీలు ఎంపిక అయ్యినట్టు తెలిపారు. కార్యక్రమంను ఐటిడిఏ ఏవో రాంబాబు సందర్శించారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఈ వో హనుమంతు, రాంబాబు,సి సి సాంబశివ రావు,ఐసీడీఎస్ సూపర్ వైజర్ భద్రమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి డైరెక్టర్(ఈఅండ్ఎం)కు ఘనసన్మానం

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్09 :**



సింగరేణి డైరెక్టర్(ఈఅండ్ఎం)గా ఇటీవల నియమితులైన మోకాళ్ల తిరుమలరావును సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు ఘనంగా సన్మానించారు. కొత్తగూడెం సింగరేణి భవన్‌లో మంగళవారం అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంతోటి నాగేశ్వరరావు సారథ్యంలో కలిసిన ఉద్యోగులు పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సింగరేణి చరిత్రలోనే తొలిసారిగా ఒక గిరిజన బిడ్డ యాజమాన్య బాధ్యతలో కీలకపదవి అయిన ఈఅండ్ఎం డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించడం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. ప్రైవేటు సంస్థలకు ధీటుగా సింగరేణి సంస్థ పురోగతి సాధించడానికి చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. సింగరేణి ఉద్యోగులు సంక్షేమానికి పెద్దపీట వేసే దిశగా ఆలోచన చేయాలని డైరెక్టర్‌ను వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ మణుగూరు బ్రాంచి ఉపాధ్యక్షులు శనిగారపు కుమారస్వామి, లైజన్ ఆఫీసర్ ఎం.నర్సింహారావు, కోడిరెక్కల శ్రీనివాస్, బోగా రాజలింగు, జె.సత్యనార్యాణ, జగన్ తదితరులు పాల్గొన్నారు.

## కాలేజీలో ఘనంగా కాలేజీ జయంతి..

ఇల్లందు, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:

పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ప్రజాకవి కాళోజి నారాయణరావు జయంతిని మంగళవారం ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కాలేజీ చిత్రపటానికి ప్రిన్సిపల్ రామలింగేశ్వర రావు పూలమాలతో అలంకరించి నివాళులర్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టుక నీది. చావు నీది. జీవితమంతా దేశానిది అని చెప్పిన మహాకవి కాలేజీ అన్నారు. కాళోజీ వ్యాసం, భాష తెలంగాణకు వన్నెతెచ్చాయన్నారు. తన కలంతో పోరాటం చేసిన సాహితీవేత్త, తెలంగాణ కోసం తన సాహిత్యంతో ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని నింపిన గొప్ప మహానుభావుడన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్



ఆధ్యాపకురాలు నీరజ, ప్రోగ్రాం ఆఫీసర్ తోర్తి జాన్, కాలం ప్రసాద్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

## తెలంగాణ కోసం తన జీవితాన్ని అంకితం చేసిన వ్యక్తి కాళోజి

ఇల్లందుటౌన్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:

తెలంగాణ కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ప్రజల మనిషి కాళోజి నారాయణరావు అని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దిండిగల రాజేందర్ అన్నారు. మంగళవారం స్థానిక జగదాంబ సెంటర్ లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద కాళోజి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాళోజి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన కవిత్వంతో స్వరాష్ట్ర ఆకాంక్షను రగిలించిన ప్రజాకవి కాళోజీ నారాయణ రావు అని కొనియాడారు. తెలంగాణ స్వరాష్ట్ర సాధన ఉద్యమంలో తన పుట్టుక నుంచి మరణం దాకా జీవితమంతా తెలంగాణ శ్వాసగా జీవించిన మహానుభావుడన్నారు. తన భాషా, సాహిత్యంతో ఉద్యమానికి ఊపిరి పోసిన వ్యక్తి మహాకవి కాళోజి అన్నారు. కాళోజి జన్మదినాన్ని తెలంగాణ భాషా దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు



అబ్దుల్ నబి, అజ్మీరా భావ్ సింగ్ నాయక్, నారపాక వసంత్, రాచపల్లి శ్రీనివాస్, సర్దార్ పాషా, జబ్బార్, లలిత్ పాసి, నారపాక యాకయ్య, పాలడుగు రాజశేఖర్, గడ్డి శ్రీను, పరకపల్లి రవి, బజారు సత్యనారాయణ, ముడిగండ్ల ఉపేందర్, రామ్ లాల్ పాసి, మందుల చిన్నారి, మునుగంటి శివ, ఇమ్రాన్, అజయ్ కుమార్, శ్రీకాంత్, కిషన్ పాసి, తుంగపల్లి మహేష్, ఈదుల ముత్తయ్య, గోపాలపురం మహేష్, సత్తార్, మదర్ బి, శీలం రామ, గోనే ముత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రక్షణ చట్టానికై న్యాయవాదుల డిమాండ్..

ఇల్లందు అర్బన్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:

న్యాయవాద రక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయాలని ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు. మేడ్చల్, ఖమ్మం బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాదులపై ఇటీవల కాలంలో వరుసగా జరిగిన భౌతిక దాడులను నిరసిస్తూ ఇల్లందు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం రెడ్ బ్యాడ్జిలు ధరించి వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి న్యాయవాద చట్టాన్ని ఏర్పాటు చేయాలన్నారు. అంతేకాకుండా దాడులకు పాల్పడిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొని ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా విచారణ జరిపి శిక్షించాలని డిమాండ్ చేశారు. రానున్న కాలంలో ఇలాంటి దాడులు పునరావృతమైతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బార్



అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కీర్తి కార్తిక్, సీనియర్ న్యాయవాదులు ఎన్. మల్లికార్జునరావు, పి. గోపీనాథ్, పి. బాలకృష్ణ, పి. యాకయ్య, పి. వెంకట నరసయ్య, పొన్నం అనిల్, టి. మహేశ్వరరావు, ఎం. సత్య ప్రకాష్, పి. జయప్రకాష్, కె. సుధాకర్, బి. రవికుమార్ నాయక్, సిహెచ్. నవీన్, పి. ధనుంజయరావు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు విద్యార్థుల్లో నైపుణ్యాన్ని పెంచుతాయి

### - ఏ.ఐ.వై.ఎఫ్ జిల్లా అధ్యక్షులు హరీష్

ఇల్లందు అర్బన్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:

ఇల్లందు స్థానిక సింగరేణి పాఠశాల వేదికగా ఎస్ జీ ఎఫ్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఇల్లందు మండల జోనల్ స్థాయి క్రీడా పోటీలను సందర్శించి క్రీడాకారులకు అభినందనలు తెలిపిన ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఉమ్మగాని హరీష్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు వారిలో నైపుణ్యాన్ని పెంచడానికి మానసిక ఒత్తిడిని తగ్గించడానికి వారిని సక్రమమైన మార్గంలో నడిపించడానికి వారి లక్ష్యం చేరుకోవడానికి క్రీడలు దోహద పడతాయని కచ్చితంగా ప్రతిరోజు పాఠశాలలో క్రీడలకు గంట సమయాన్ని కేటాయించాలని విద్యార్థులకు క్రీడలకు అవసరమైన తోడ్పాటును అందించాలని అదేవిధంగా గ్రామీణ స్థాయి నుండి క్రీడల్లో పాల్గొనే విద్యార్థులకు అవసరమైన ప్రోత్సాహం అందించాలని దూర ప్రాంతాల నుంచి విద్యార్థులను తీసుకొచ్చి వారిని క్రీడల్లో భాగస్వామ్యం



చేసిన ప్రతి పాఠశాల పీడీ లకు ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సుధాకర్, పి ఈ టి, సెక్రటరీ డాక్టర్ రఘు, కన్వీనర్ ఉమా కుమారి, కబడ్డీ ఇంచార్జ్ రాంబాబుపీడీ, కోకో ఇంచార్జ్ ఏ రాంబాబు పీడీ వాలీబాల్ ఇంచార్జ్ రాంబాబు అట్లాంటిక్ ఇన్చార్జ్ శివకుమార్ పీడీ, మరియు ఆళ్లపల్లి, గుండాల, ఇల్లందు, మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## బదిలీ అధికారికి ఘన సన్మానం

*ఇల్లందు అర్బన్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :*

ఇల్లందు ఏరియా డిజియం (ఇ యం) గా విధులు నిర్వహించిన కొత్తగూడెం ఏరియా కు బదిలీ అయిన జే.క్రిస్టఫర్ ని మంగళవారం జి.యం కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జి.యం. వి.కృష్ణయ్య మాట్లాడుతూ, ఇల్లందు ఏరియా ఉత్పత్తి, ఉత్పాదకతలో కీలక పాత్ర పోషించారని,వార్షిక లక్ష్య సాధనలో తన వంతు కృషి చేశారని, అలాగే కొత్తగూడెం ఏరియాలో రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించి మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏరియా సేఫ్టీ అధికారి జాకీర్ హుస్సేన్, పి.ఓ కే.ఓ.సి. గోవింద రావు జే.కే ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎ.కృష్ణ మోహన్ రావు, డీజియం(సివిల్) రవికుమార్, డీజియం(ఫైనాన్స్) మధుబాబు, డీజియం



(ఏరియా వర్క్ షాప్) నాగరాజు నాయక్, కే.రాందాస్, యస్.దిలీప్ కుమార్, పుల్లి పుర్ణచందర్, బి.శ్యాం ప్రసాద్, మహేశ్వర్, డాక్టర్ కే. శారద దేవి, చిన్నయ్య ,నాగేశ్వర్ రావు, ఇతర ఉన్నత అధికారులు పాల్గొన్నారు.




# ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## తెలంగాణ వైతాళికుడు కాళోజి.

### - కాళోజి జయంతిలో హరిప్రియ

ఇల్లందు, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:



తెలంగాణ వైతాళికుడు కాలేజీ నారాయణరావు అని మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ కొనియాడారు. ప్రజాకవి కాళోజి జయంతి సందర్భంగా మంగళవారం బిఆర్ఎస్ ఆధ్వర్యంలో స్థానిక జెకె కాలనీ నందు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా కవిగా, ఉద్యమకారుడిగా భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో, తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న గొప్ప వ్యక్తి అన్నారు. నిరంకుశత్వానికి, అరాచక పాలనకు వ్యతిరేకంగా గళమెత్తి తెలంగాణ ప్రజల్లో చైతన్యం రగిల్చిన మహా మనిషి కాళోజీ అని తెలిపారు. పలు భాషల్లో రచనలు చేసి ప్రజల హక్కుల కోసం పోరాడారని గుర్తు చేశారు. తెలంగాణ వాడుక భాషలో రచనలను ప్రాచుర్యంలోకి తెచ్చాడన్నారు. తెలంగాణ భాష బడి పలుకుల భాష కాదు, పలుకు బడుల భాష అని ఎలుగెత్తి చాటిన గొప్ప వ్యక్తి అని తెలిపారు. తెలంగాణ సమాజానికి కాళోజీ నారాయణరావు సేవలను గౌరవిస్తూ ఆనాటి తెలంగాణ ప్రభుత్వం తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కాళోజీ జయంతిని (సెప్టెంబర్ 9) తెలంగాణ భాషా దినోత్సవంగా ప్రకటించడం జరిగిందన్నారు. కాళోజీ అవార్డును నెలకొల్పి వరంగల్‌లోని వైద్య విశ్వవిద్యాలయానికి కాళోజీ నారాయణరావు పేరు పెట్టడమే కాకుండా, హన్మకొండలో కాళోజీ కళాక్షేత్రం నిర్మాణాన్ని ఆనాటి తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో చేపట్టడం జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు కౌన్సిలర్లు జెకె శ్రీనివాస్, కటకం పద్మావతి, నాయకులు సిలివేరి సత్యనారాయణ, పరుచూరి వెంకటేశ్వర్లు, శీలం రమేష్, లకావత్ దేవిలాల్ నాయక్, ఖమ్మంపాటి రేణుక, నెమలి ధనలక్ష్మి, కొక్కు సరిత, దాస్యం ప్రమోద్ కుమార్, డేరంగుల పోశం, వల్లాల మంగమ్మ, ఘాజీ, గిన్నారపు రాజేష్, సత్తాల హరికృష్ణ, కాసాని హరిప్రసాద్ యాదవ్, నీలం రాజశేఖర్, చాంద్ పాషా, వార రమేష్, ఇంతియాజ్, మూడ్ హనుమాన్ నాయక్, పుందూరి లక్ష్మీనారాయణ, బానోత్ రమేష్, వల్లాల నరసయ్య, బోడ లక్ష్మణ్, బానోతు మోతిలాల్, గుగులోతు రమేష్, పాబోలు మణి కిరణ్, కావేటి రమేష్, బొడ్డుపల్లి సతీష్, సామల రవితేజ, మిర్జాబేగ్, దుంపటి కృష్ణ, బజారు,సత్యనారాయణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డీఎస్పీపై చర్యలు తీసుకోవాలని డిజిపికి ఫిర్యాదు

ఇల్లందు, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:



విధుల్లో నిర్లక్ష్యం వహించడం, నిందితులను రక్షించేందుకు ప్రయత్నించాడని ఆరోపిస్తూ, అందుకు గాను ఇల్లందు డిఎస్పి పై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర డిజిపి కి ఫిర్యాదు చేయనున్నట్లు కారేపల్లి మండలానికి చెందిన గడపర్తి వెంకటేశ్వరరావు తెలిపారు. మంగళవారం స్థానిక పాత బస్టాండ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 5వ, తేదీన నా తమ్ముడు గడపర్తి శ్రీనివాసరావు ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. ఆత్మహత్యకు గల కారణాలను తెలుసుకునేందుకు ఇల్లందు మున్సిపల్ మాజీ చైర్మన్ డివి ఇంటికి వెళ్లి అడిగేందుకు సిద్ధమయ్యామన్నారు. అయితే డిఎస్పి మమ్ములను బలవంతంగా చెదరగొట్టి బి ఎన్ ఎస్ చట్టంలోని వివిధ నిబంధనల కింద కేసు నమోదు చేయాలని ఇల్లందు సీఐని ఆదేశించారన్నారు. మా ఫిర్యాదును తీసుకొని జీరో ఎఫ్ ఐ ఆర్ చేసి నిందితుడిని అదుపులోకి తీసుకునే అవకాశం ఉన్న పట్టించుకోలేదని ఆరోపించారు. మాకు న్యాయం జరగకపోతే హైకోర్టును ఆశ్రయిస్తామని తెలిపారు.

## ప్రజాకవి కళోజిని స్ఫూర్తిగా తీసుకోవాలి

**అశ్వారావుపేట టౌన్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:**

సాహిత్యం ద్వారా సమాజ మార్పుకు కృషిచేసిన ప్రజా కవి కాళోజి నారాయణను స్ఫూర్తిగా తీసుకోవాలని అశ్వారావుపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు పరుచూరి హరిత పేర్కొన్నారు. మంగళవారం



తెలంగాణా తొలిపొద్దు కాళోజి నారాయణ జయంతి కార్యక్రమాన్ని స్థానిక జిల్లాపరిష్ ఉన్నతపాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజి చిత్రపటానికి నివాళి అర్పించిన అనంతరం ఆమె మాట్లాడుతూ దాదాపు 90ఏళ్ళు జీవించిన కాళోజీ ఇరవయ్యో శతాబ్దంలో తెలంగాణ ప్రాంతంలో జరిగిన అన్ని ప్రధాన ప్రజా ఉద్యమాల్లోనూ ముఖ్య పాత్ర పోషించారని అన్నారు. నిజాం పాలన మొదలుకుని 1980ల దాకా రకరకాల ప్రజా ఉద్యమాలలో ఆయన గొంతు వినిపించడం జరిగిందన్నారు. చనిపోయిన తరువాత కూడా పదిమందికి ఉపయోగపడాలి అన్న ఆశయంతో అయినా శరీరాన్ని మెడికల్ కాలేజీ విద్యార్థులకు ప్రయోగాల కోసం దానం చేశారని కాళోజి కన్న కలలు సాకారం కావడానకి భావిపౌరులు శ్రమించాలని తెలంగాణాకు ఉజ్వల భవిష్యత్తును అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భాషోపాధ్యాయులు, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు సిఆర్పి ప్రభాకరాచార్యులు పాల్గొన్నారు.

## సురవరం సుధాకర్ రెడ్డి మరణం పార్టీకి తీరని లోటు!! సయ్యద్ సలీమ్

**అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:**

సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, సీనియర్ నాయకులు, మాజీ పార్లమెంట్ సభ్యులు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మరణం జాతీయ స్థాయిలో కమ్యునిష్టు పార్టీకి తీరని లోటని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సయ్యద్ సలీమ్ పేర్కొన్నారు. మంగళవారం సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభ నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం సలీమ్ మాట్లాడుతూ సుధాకర్ రెడ్డి చిన్ననాటి నుండే వామపక్ష భావజాలంతో ఉన్నారని, ఆ వయసు నుండే విద్యార్థి సంఘాలలో పనిచేస్తూ జాతీయస్థాయి కమ్యూనిస్టుగా ఎదిగారని కొనియాడారు. ఎన్నో విద్యార్థి యువజన ప్రజా ఉద్యమాలలో తన్కదేన ముఖ్య భూమిక పోషించి పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతకై పాటుపడ్డారని అన్నారు. ఒక పర్యాయం ఎమ్మెల్యేగా,రెండు పర్యాయాలు పార్లమెంటు సభ్యునిగా ఎన్నికై పేద ప్రజల గొంతును ప్రజా దర్బారులో వినిపించిన ఘనత ఆయనకు ఉందని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మరణం కమ్యూనిస్టు పార్టీకి జాతీయస్థాయిలో తీరని లోటు అని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకువెళ్లడమే ఆయనకు మనం నిజంగా అర్పించే నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో గన్నిన రామకృష్ణ, నూకవరపు విజయ్ కాంత్, జక్కం బలరాం, చీపుర్ల సత్యవతి, చల్లా రమాదేవి, గద్ద సూర్య కుమారి, రసూల్ బీ, ఉప్పెర్ల ముత్తు, పోసియ్య, సత్యనారాయణ, వాసు, రమేష్, సిద్ధి వెంకటేశ్వర నగర్ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కాళోజి నారాయణరావు జయంతి వేడుకలు

**అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:**

ప్రజాకవి కాళోజి నారాయణరావు జయంతి వేడుకలను మంగళవారం అశ్వారావుపేటలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఉద్యమ స్ఫూర్తి దాయకుడు కాళోజి: మున్సిపల్






కమీషనర్ నాగరాజు: దేశ స్వాతంత్ర్య ఉద్యమాలతో పాటు తెలంగాణ ఉద్యమంలో తన కవితలో, రచనలతో స్ఫూర్తిదాయకంగా నిలిచిన మహనీయుడు కాళోజి నారాయణరావు అని మున్సిపల్ కమీషనర్ నాగరాజు పేర్కొన్నారు. పద్మవిభూషణ గ్రహీత అయిన కాళోజి రచించిన నా గొడవ రచనలో పుట్టుక నీది!! చావునీది!! బ్రతుకంతా దేశానిది అనే రచనకు యావత్ తెలంగాణకు స్ఫూర్తిగా నిలిచిందన్నారు.

**వ్యవసాయ కళాశాలలో:**

స్థానిక వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ హేమంత్ ఆధ్వర్యంలో కాళోజి జయంతి వేడుకలను నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించిన అనంతరం డీన్ మాట్లాడుతూ విద్యార్థులు కాళోజిలా సేవా భావాన్ని అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్రవంతి, చరాన్సీ, రవికుమార్, నాగాంజలి, శ్రీనివాస్, శిరీష, రామ్‌ప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

**కాళోజి సాహిత్య, సాంస్కృతిక రంగాల్లో అగ్రణులు:** తహశీల్దార్ రామకృష్ణ కాళోజి నారాయణరావు తెలంగాణ సాహిత్య, సాంస్కృతిక రంగాల్లో అగ్రగణ్యులలని తహశీల్దార్ రామకృష్ణ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో కాళోజి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ కాళోజి రచనల్లో సమాజంలోని సమస్యలు ప్రతిఫలించాయని తెలిపారు. ప్రజల కోసం, తెలుగు సాహిత్యం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయం అని వివరించారు.







## ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

**దమ్మపేట రూరల్ సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :**

మండల పరిధిలో దుర్గం గొల్ల గూడెం బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో తెలుగు భాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.



కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, చంద్రకళ, ఉపాధ్యాయులు తెలుగు భాష గొప్పతనం, సాంస్కృతిక, సాహిత్యం, వారసత్వం గురించి విద్యార్థునులకు వివరించారు. తెలుగు భాష గొప్పతనం తెలియజేస్తూ వ్యాసాలు, పాటలు, పద్యాలు, విద్యార్థులు ప్రదర్శించారు. సందర్భంగా తెలుగు ఉపాధ్యాయులు సనప రాజేష్, భాను సురేష్ లను సన్మానించారు. కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకొని ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థునులు పాల్గొన్నారు.

## సెక్రటిరియేట్‌లో దరఖాస్తులు అందజేసిన జారె

**దమ్మపేట, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:**

నియోజకవర్గంలోని ఐదు మండలాలకు సంబంధించి ముఖ్యమంత్రి



సహాయ నిధి కోసం (సిఎంఆర్ఎఫ్) వచ్చిన దరఖాస్తులను అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సంబంధిత అధికారులకు అందజేశారు. మంగళవారం హైదరాబాద్ పర్యటనలో ఉన్న ఎమ్మెల్యే జారె నియోజకవర్గంలోని అశ్వారావుపేట, చంద్రుగొండ, ముల్కలపల్లి, అన్నపురెడ్డిపల్లి, దమ్మపేట మండలాలకు చెందిన పలువురు పలు ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయ నిధికి అర్జీచేసుకున్న దరఖాస్తులను హైదరాబాద్ సెక్రటిరియేట్‌లో సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే జారె అదజేశారు.

## నేడు, రేపు పామాయిల్ ఫ్యాక్టరీలకు సెలవు

### గెలలు తీసుకురావద్దని రైతులకు విజ్ఞప్తి

**అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:**

నేడు, రేపు అనగా బుధవారం, గురువారం అశ్వారావుపేట, అప్పారావుపేట పామాయిల్ కర్మాగారాలకు సెలవు ప్రకటించడం జరిగిందని ఆయిల్‌ఫెడ్ జనరల్ మేనేజర్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. గత వారంలో అధిక వర్షాల కారణంగా రెండు కర్మాగారాలకు నిరంతరంగా గెలలు ఎక్కువగా వస్తున్న తరుణంలో కావున రెండు రోజులు రైతులు కర్మాగారాలకు పామాయిల్ గెలలు తీసుకురావద్దని శుక్రవారంనుండి యదావిధిగా రెండు కర్మాగారాలకు గెలలు తీసుకురావచ్చని పేర్కొన్నారు.

## గిరిజన సంక్షేమమే పరమావధి

### సమస్యలను గుర్తించి పరిష్కరించడమే లక్ష్యం

### ఎంపీడీవో శ్రీనివాసరావు

కారేపల్లి సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

సింగరేణి మండలం లో ఎంపిక చేసిన గ్రామాల్లో గిరిజన సంక్షేమమే పరమావధిగా ఆయా గ్రామాల్లో సమస్యలను గుర్తించి పరిష్కరించడమే లక్ష ్యంగా ఆది కర్మయోగ పథకం ప్రధాన ఉద్దేశం అని ఎంపీడీవో ఆర్ శ్రీనివాసరావు అన్నారు మండల జిల్లా పరిషత్ పాఠశాలలో




మంగళవారం మండలానికి చెందిన 8 గ్రామాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు వివిధ శాఖల సిబ్బందికి రెండు రోజులపాటు నిర్వహించే వర్క్ షాప్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూగిరిజన సంక్షేమం, వ్యవసాయం, విద్య, వైద్యం, తాగునీరు, మేకల పెంపకం, పౌష్టికాహారం, పాఠశాల భవనాలు, జీవిత బీమా, ఆది సురక్ష బీమా, సుకన్య యోజన తదితరాలపై గిరిజనులను చైతన్యపరుస్తారు. అక్కడికక్కడే దరఖాస్తులు స్వీకరించి లబ్ధి చేకూరేలా కృషి చేస్తారు. గిరిజన గ్రామాల్లో కనీస సౌకర్యాలు మెరుగుపరచటం, ఉపాధి అవకాశాల ద్వారా ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేయించేలా ఈ ఈ పథకం దోహదపడుతుందన్నారు. ఆది కర్మయోగులు అంటే ప్రభుత్వ అధికారులు, ఆది సహయోగులైన యువత, ఉపాధ్యాయులు, వైద్యులు, ఆది సాథీలైన స్వయం సహాయక సంఘాల సభ్యులు, గ్రామాల్లో గిరిజనులను సమీకరించి సమష్టిగా ఈ పథకం అమలులో భాగస్వాములను చేస్తారు. గ్రామసభలు నిర్వహించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించి తదనుగుణంగా సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ రవీంద్ర ప్రసాద్ సూపర్వైజర్ సూర్యం శ్రీనివాసరావు లక్ష ్మణ్ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## దాతల సహకారంతో విద్యార్థులకు స్కై బ్యాగుల పంపిణీ

### ఎంఈఓ ను సన్మానించిన ఉపాధ్యాయులు

### విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానం పొందాలి

### ఎంఈఓ జయరాజు

కారేపల్లి సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

సింగరేణి మండలం ఒడ్డుగూడెం పాఠశాలకు చెందిన విద్యార్థులకు దాతల సహకారంతో అందజేసిన స్కై బ్యాగులను మండల విద్యాశాఖ అధికారి జయరాజ్ మంగళవారం పాఠశాలలో విద్యార్థులకు అందజేశారు. పాఠశాల ఉపాధ్యాయులు మంగీలాల్ తన స్నేహితులైన మను తృప్తిష్ రామన్ జయసుధ సంజయ్ పంచాల్ దాతలు ఆర్థిక ఆర్థిక సహాయంతో బ్యాగులను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉత్తమ మండల విద్యాశాఖ అధికారిగా ఎంపికైన దుగ్గిరాల జయరాజును ఉపాధ్యాయ సిబ్బంది శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయులపైనే ఆధారపడి ఉందని గుర్తు చేశారు. క్రమశిక్షణ పట్టుదల ఆత్మవిశ్వాసంతో తమ జీవితాలను విద్యార్థులు ముందుకు కొనసాగించాలని ఆకాంక్షి ంచారు. నేటి విద్యార్థులే రేపటి భావి భారత పౌరులని తెలిపారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా నాయకులు మంగీలాల్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మనకు ఏదైతే ఫలాలు అందించారు అదేవిధంగా పిల్లలకు మనం ఆదర్శంగా ఉండేలా చూడాల్సి న బాధ్యత మనపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ ఎం తేజావత్ శారద మల్లేశ్వరరావు సత్యనారాయణ అంగన్వాడీ టీచర్ ఆయమ్మ తదితరులు పాల్గొన్నారు



## ధ్వంసమైన రోడ్డు స్థానంలో కొత్త రోడ్డు నిర్మించాలి..

### సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు డిమాండ్

కొణిజర్ల సెప్టెంబర్09 ప్రభాత వార్త

:కొణిజర్ల మండల కేంద్రానికి కూత వేటుదూరంలో ఉన్న బస్వాపురం గ్రామం నుండి గోపవరం గ్రామం వరకు ఉన్న రహదారి పూర్తి స్థాయిలో ధ్వంసమైన రోడ్డు స్థానంలో కొత్త రోడ్డు నిర్మించాలని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. మంగళవారం గోపవరం గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) స్థానిక గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం




జరిగింది. ఇట్టి సందర్భంగా సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, తాళ్లపల్లి కృష్ణ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలకు పూర్వం నుంచి గోపారం గ్రామం పక్కనుంచే గ్రీన్ ఫీల్డ్ హైవే పనులు ప్రారంభించిన నాటి నుంచి గ్రీన్ ఫీల్డ్ హైవే కి మట్టి, రోడ్డు నిర్మాణానికి సంబంధించినటువంటి గ్రావెల్ మెటీరియల్ తోలుటకు పెద్ద పెద్ద లారీలతో రోడ్డు కెపాసిటీకి మించి లోడుతో లారీలు ప్రయాణించటం వల్ల ఆ రోడ్డంతా కూడా పూర్తిగా ధ్వంసం అయిపోయింది. కొణిజర్ల మండల కేంద్రం నుంచి బోనకల్లు మండల కేంద్రానికి లింకు రహదారిగా ఉన్న ఈ రోడ్డులో బస్వాపురం, గోపవరం రెండు గ్రామాల మధ్య సుమారు రెండు కిలోమీటర్లు మేర వాహనాలు ప్రయాణం చేయడానికి వీలు లేకుండా పాడైపోయింది. కానీ ఇదే రోడ్డులో నిత్యం వేలాదిమంది ప్రయాణికులు టూవీలర్లు ఆటోలు, స్కూల్ బస్సులు, కార్లు అనేక వాహనాలతో ప్రయాణికులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణం కొనసాగించవలసిన దుస్థితి నెలకొన్నది. కాగా ఇటీవల కాలంలో కురిసిన భారీ వర్షాలకు మరింతగా పాడైపోయి తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతూ కాళ్లు చేతులు విరిగి హాస్పిటల్ పలైన సందర్భాలు లేకపోవడమే కాక వాహనాలన్నీ కూడా పాడైపోతునన్నాయి. ఈ రోడ్డును ఆర్ అండ్ బి ప్రభుత్వ అధికారులు, గ్రీన్ ఫీల్డ్ హైవే అధికారులు జిల్లా మంత్రులు స్థానిక వైరా ఎమ్మెల్యే ఇట్టి విషయాన్ని పరిశీలించి త్వరితగతిన పునర్నిర్మాణం చేయాలని సిపిఎం పార్టీ తరుపున డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు కొప్పుల కృష్ణయ్య, కొంజర్ల మండలం కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు, స్థానిక శాఖ కార్యదర్శి మురికిపూడి నాగేశ్వరరావు, తాటిపల్లి శ్రీను, తూము రామచంద్రరావు, కనపర్తి హనుమంతరావు, బొమ్మకంటి వెంకటేశ్వర్లు, పిడియాల వెంకులు, బొమ్మకంటి వెంకన్న, జరుపుల నాగేశ్వరరావు, కనపర్తి హరిబాబు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పదోన్నతి పొందిన ఉపాధ్యాయుడు గుడిపూడి శ్రీనివాసరావుకు ఘన సన్మానం

### జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత

### బి.సీతారాం ను అభినందించిన ఉపాధ్యాయులు

కామేపల్లి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :

ఇటీవల జరిగిన పదోన్నతులలో ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం గా పదోన్నతి పొంది కామే పల్లి మండలం నెమలిపురి తండా లో పనిచేస్తున్న గుడిపూడి శ్రీనివాసరావును, ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులు గా ఎంపికైన పొన్నెకల్లు కు చెందిన బి. సీతారాం ను గోవింద్రాల కాంప్లెక్స్ సమావే శంలో మంగళవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ ప్రధానోపా ధ్యాయులు జి.సత్యం మాట్లాడుతూ పదో న్నతి పొంది గుడిపూడి శ్రీనివాసరావు తిరిగి ఇదే మండలానికి రావడం సంతో షకరమని, ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవప్రదమైనదని అటువంటి ఉపాధ్యాయ వృత్తిలో పదోన్నతి పొందటం చాలా సం తోషకరమైన విషయమని పేర్కొన్నారు. అ దేవిధంగా బీ.సీతారాం జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును పొంద టం మండలానికి ఎంతో గర్వకారణమని కొనియాడారు. ఈ సమావేశంలో కాంప్లెక్స్ సెక్రటరీ లింగా నాయక్, ఉపాధ్యాయులు బి.వెంకన్న, టి.వెంకన్న, పి.రాములు, జి. నాగయ్య, జె.దేవా సింగ్, శంకర్, బి.శ్రీను, డి.కోటేశ్వరరావు, బి. శ్రీను, టి.ఎ వన్ ,ఏ. రాము, డివి సత్యం, నాగేశ్వరరావు, డి. మాలిక, డి.లీల వినోద, కుసుమ, సునీత, దివ్య తదితరులు పాల్గొన్నారు.






## ఎట్టికేలకు ముగిసిన జాతర కొబ్బరి కాయల వేలం

### మూడు లక్షల 14 వేలకు ఆంజనేయు లుకి కైవసం

### గత సంవత్సరం కంటే 1,62000 తక్కు

కారేపల్లి సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

సింగరేణి మండలం ఉసిరికాయల పల్లి గ్రామపంచాయతీ కోట మైసమ్మ దేవాలయం కు సంబంధించి దసరా జాతర సందర్భంగా ప్రతి సంవత్సరము నిర్వహించే కొబ్బరికాయలు పూజా సామాగ్రి వేలంపాటకు సంబంధించి



మూడు లక్షల 14 వేల రూపాయలకు జనగామ జిల్లాకు చెందిన ఆంజనేయులు వేలం పాటలో కైవసం చేసుకున్నారు. ఆలయ ప్రాంగణంలో పర్యవేక్షణ అధికారి డివిఎల్వి వెంకట్రావు ఈవో ఉమామహేశ్వరరావు పర్సా ట్రస్టు ఫౌండరీ చైర్మన్ పర్సా పట్టాభి రామారావు ఈవో వేణుగోపాలాచార్యులు పర్యవేక్షణలో మంగళవారం ఆరవసారి వేలంపాట నిర్వహించారు. గత సంవత్సరం 4 లక్షల 74 వేలకు వేలంపాట జరిగింది. అయితే ఈ సంవత్సరం ఇప్పటికే ఆరుసార్లు వేలంపాట జరిగిన పాటదారులెవ్వరు మూడు లక్షల పదివేల కు మించి పాటకు రాకపోవడంతో ఆరుసార్లు వాయిదా పడింది. దసరా సమీపిస్తున్న తరుణంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకూడదని నిర్ణయంతో గతంలో పాట ఆగిన సమయంలో మూడు లక్షల పదివేలకు పాడగా మంగళవారం నిర్వహించిన వేలంపాటలో జనగామ జిల్లా పాలకుర్తి కి చెందిన పుట్ట ఆంజనేయులు మూడు లక్షల 14 వేలకు వేలం పాట దక్కించుకున్నారు సెప్టెంబర్ 26వ తేదీ నుండి అక్టోబర్ 10 వరకు నిర్వహించు జాతరలో కొబ్బరికాయలు పూజ సామాగ్రి అమ్ముకునేందుకు పాటదారుడికి హక్కులు ఉంటాయి. ఆలయానికి గత సంవత్సరం కంటే కొబ్బరికాయల పూజా సామాగ్రి ద్వారా లక్ష అరవై రెండు వేల రూపాయల ఆదాయం కోల్పోయింది. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి కైలాస శర్మ దేవాదాయ శాఖ సిబ్బంది పరస లలిత్ సాయి పగడాల మోహనకృష్ణ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పర్యటనను విజయవంతం చేయండి

### కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రాయబారపు కవిరాజు

కామేపల్లి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగరి ప్రీతం బుధవారం ఖమ్మం జిల్లాలో పర్యటిస్తారని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రాయబారపు కవిరాజు మంగళవారం తెలిపారు. జిల్లా కేంద్రంలోని సంజీవరెడ్డి భవన్ కు విచ్చే స్తారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్త లు, అభిమానులు విరివిగా పాల్గొని ఈ పర్యటనను విజయవంతం చేయాలని కవి రాజు కోరారు.

# చదువుల్లో మంచిగా రాణించాలి...

## - ఆశ స్వచ్ఛంద సంస్థ ద్వారా విద్యార్థులకు యూనిఫామ్స్ నోట్ పుస్తకాలు..

## - 200 మంది విద్యార్థులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే...

సత్తుపల్లి సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :





విద్యార్థులు ఇష్టంతో చదివి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు చేరుకోవాలని తద్వారా చదువుకున్న కళాశాల, గురువులు, తల్లిదండ్రుల పేరు నిలబెట్టిన వారు అవుతారని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్లు విద్యార్థులకు సూచించారు. తెలుగు భాషా దినోత్సవం పద్మ విభూషణ్ కాళోజి నారాయణరావు జయంతి సందర్భంగా ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఆశా స్వచ్ఛంద సంస్థ 200 మంది విద్యార్థులకు నోట్ పుస్తకాలు యూనిఫారాలను ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ దయానంద్ విజయకుమార్లు మంగళవారం విద్యార్థులకు అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఆశా స్వచ్ఛంద సంస్థ ద్వారా నియోజకవర్గంలో మా కుటుంబం ఎన్నో సేవా కార్యక్రమాలు అందిస్తూ వస్తుందని దాన్లో భాగంగా ఈరోజు విద్యార్థులకు యూనిఫాం లు, నోటు పుస్తకాలు అందజేయడం జరిగిందని వారు అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలో విద్య వైద్య రంగాల కు పెద్దపీట వేసిందని, ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం వసతిగృహాల్లో చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థులకు మెస్ చార్జీలు, కాస్మోటిక్ ఛార్జీలు పెంచడం జరిగిందని విద్యార్థులు మంచిగా చదువుకొని రాణించాలని ఎమ్మెల్యే దంపతులు సూచించారు. ప్రతి సంవత్సరం ఆశా స్వచ్ఛంద సంస్థ ఇంటర్ మొదటి, రెండో సంవత్సరంలో అత్యంత ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహ బహుమతులు అందిస్తున్నామని ఈఏడాది కూడా మంచిగా ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహ బహుమతులు అందిస్తామని ఎమ్మెల్యే దంపతులు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మాజీ మున్సిపల్ వైస్ చైర్పర్సన్ తోట సుజలా రాణి, పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నారావు, కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, దూదిపాల రాంబాబు, కమలపాషా, మానుకోట ప్రసాదు, పింగళి శామ్యూల్, నాగులు మీరా, జమలయ్య, కళాశాల ప్రిన్సిపాల్ సిబ్బంది హాజరైన వారిలో ఉన్నారు.

# ద్వారకాపురి కాలనీలో ప్రమాద భరితంగా లెవెన్ కె.వి లైన

సత్తుపల్లి సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :



సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ద్వారకాపురి కాలనీలో 11 కేవీ విద్యుత్ లైన్ వైర్లు కిందగా ఏలాడుతుండటంతో అక్కడ నివసిస్తున్న పేద ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని సంబంధిత శాఖ అధికారులు ఈ వైర్లను ఎత్తుగా లాగి ఏర్పాటు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ డిమాండ్ చేస్తున్నారు. ద్వారకాపురి కాలనీలో మంగళవారం కాలనీవాసులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యుత్తు లైను కిందకు రావడం వలన చేతి అందే ఎత్తులోనే విద్యుత్తు ప్రవాహం జరుగుతుందని దీని వలన ప్రమాదం సంభవించే అవకాశం ఉందని విద్యుత్ అధికారులు స్పందించి అంటె విద్యుత్తు లైను పైకి లేపి ఏర్పాటు చేయాలని దాంతో పాటు స్తంభాలు కూడా పడి పోయే దశలో ఉన్నాయని వాటిని సరిచేసి కొత్త స్తంభాలు ఏర్పాటు చేయాలని ఆయన కోరుతున్నారు. సింగరేణి బాంబ్ బ్లాస్టింగ్తో రేకులు పగిలిపోయి గోడలు పగిలిపోయి ఇల్లు పడిపోయేందుకు సిద్ధంగా ఉన్నాయని అట్టి ఇళ్లకు ఎన్టీఆర్ కాలనీ వెంగళరావునగర్లో మరమత్తులు చేసినట్లు ఇక్కడ కూడా మరమ్మత్తులు చేయాలని సింగరేణి అధికారులను దండు కోరుతున్నారు. ఇంకా కాలనీలో ఇళ్ల స్థలాలు లేని పేదల అనేక మంది ఉన్నారని వారందరికీ ఇళ్ల స్థలాలు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ టౌను సహాయ కార్యదర్శి పాలకుర్తి వీరయ్య టౌన్ కమిటీ సభ్యులు ఎర్రబల రాజశేఖర్ కమిటీ అధ్యక్షులు సీమోను కార్యదర్శి నాగరాజు ఏఐటీయూసీ నాయకులు దానియేలు రాజు వెంకటేశ్వర్లు పద్మ సూరయ్య భాగ్యలక్ష్మి కాసిం వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం రైతుల కష్టాలు

కల్లూరు, సెప్టెంబర్ 09, ప్రభాతవార్త:



కల్లూరు మండల పరిధిలోని చెన్నూరు, పెద్ద కోరుకొండి ,చిన్న కోరుకొండి, పోచవరం గ్రామాలలో రైతు వేదికలు సొసైటీలు వద్ద మంగళవారం యూరియా కోసం బారులు తీరారు. చాలీచాలని యూరియాతో ఈ తరుణంలో యూరియా వేసేందుకు రైతుకు అవసరాలు నిమిత్తం పంటకు వేసేందుకు యూరియా అందుబాటులో లేనందున వస్తుందని తెలుసుకొని తెల్లవారుజామున వేచి ఉండి ఆరు గంటలకే కూపన్లు అయిపోవడంతో నిరాశతో ఆగ్రహానికి గురై ఏఈఓ, ఏవో, సీఈఓ లపై వాగ్వాదానికి దిగారు. ఈ తరుణంలో పంటలకు సరిపోను యూరియా చల్లాల్సి ఉన్నందున రైతులు యూరియా వచ్చిందని తెలుసుకొని ఒకేసారి గుంపులతో, తోపులాటలు చేశారు. సాగు చేసిన పంటలకు చల్లేందుకు ఒక బస్తా ఎరువు కూడా దొరకటానికి కష్టంగా గగనంగా మారింది. యూరియా వేయకపోతే ఆశించిన దిగుబడి రాక పంట పెట్టుబడి నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని రైతుల పేర్కొంటున్నారు. జిల్లాస్థాయి అధికారులు మండల స్థాయి అధికారులు ఆ క్రమ పద్ధతిలో రైతులను ఓదార్చే విషయమై ఎంత ప్రయత్నం చేసిన వినే అవకాశము లేకపోయింది. సొసైటీలు వద్దకు ఎరువులు వస్తున్నాయని తెలుసుకొని తెల్లవారుజామునే చేరుకొని కూపన్లను తీసుకుంటున్నారు. చాలీచాలని ఎరువులు రావడం వల్ల సొసైటీలు వద్ద పోలీస్ బందోబస్తు మధ్య ఎరువులను పంపిణీ చేస్తున్నారు. మండల పరిధిలోని చెన్నూరు, పోచవరం, చిన్న కోరుకొండి సొసైటీలు వద్ద, పెద్ద కోరు కొండిలోని రైతు వేదిక వద్ద పోలీస్ బందోబస్తు మధ్య ఎరువుల బస్తాలను పంపిణీ చేశారు. చాలీచాలని ఎరువులు బస్తాల వలన మరోసారి వస్తాయని చెప్పడంతో వివాదం సద్దుమణిగింది. కల్లూరు ఎస్సై హరిత, సత్తుపల్లి రూరల్ సిఐ ముత్తులింగయ్య, ఏవో రూప, ఏఈఓ,వెంకట లీల, వెంకట్ ఆధ్వర్యంలో ఎరువులబస్తాలను పంపిణీ చేశారు.

# నిరుపేద జర్నలిస్టు కుటుంబానికి ఆర్థిక సాయం...

## - జర్నలిస్టుల సేవలు మరువలేనివి...

## - మానవతా దృక్పథంతో స్పందించిన ఐడిసి చైర్మన్ మువ్వా

కల్లూరు, సెప్టెంబర్ 09, ప్రభాతవార్త:



కల్లూరు మండలంలో లింగాల గ్రామానికి చెందిన రిపోర్టర్ వేము మోహన్ బాబు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. మన ప్రగతి జిల్లా బ్యూరో గా తన సేవలందిస్తూ ఇటీవల కాలంలో గుండెపోటుతో మృతి చెందిన వేము మోహన్ బాబు కుటుంబాని ఐడిసి చైర్మన్ మువ్వా విజయబాబు చరవాణిలో వారి కుటుంబాన్ని పరామర్శించి ముఖ్య అనుచరుడు ప్రియ తమ్ముడు అయిన కాటేపల్లి కిరణ్ కుమార్ ద్వారా 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. నిరుపేద జర్నలిస్టు కుటుంబానికి ఆర్థిక సహాయం చేయడం ఎంతైనా సంతోషదగ్గ విషయము.




# కొత్తూరు అంగన్వాడీ టీచర్ మృతి..

## - నివాళులర్పించిన ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు రామకృష్ణ

సత్తుపల్లి సెప్టెంబరు 9 ప్రభాతవార్త:



సత్తుపల్లి మండలం కొత్తూరు అంగనవాడి టీచర్ గా పనిచేస్తున్న బలవంతపు అగర్త అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న ఏఐటీయూసీ అంగనవాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆమె స్వగృహానికి వెళ్లి అగర్త పార్థివ దేహం సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో ఏఐటియుసి ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మటూరి రామకృష్ణ, సిపిఐ మండల కార్యదర్శి తడికమల్ల యోబు, ఏఐటియుసి మండల నాయకులు తాటి నాగేంద్ర, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకురాలు విజయమ్మ, జంగం నాగేంద్ర, లక్ష్మి,పద్మ, మండలం పరిధిలోని అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అగర్త మృతికి నివాళులర్పించి నా వారిలో ఉన్నారు. అగర్త సత్తుపల్లి ప్రాజెక్టులో ఏఐటియుసి యూనియన్ స్థాపించడానికి ప్రథమ సభ్యురాలని ఏఐటీయూసీ సంఘం కొరకు అగర్త చివరి వరకు శ్రమించారని రామకృష్ణ అన్నారు. ఆమె మరణం వారి కుటుంబ సభ్యులకే కాకుండా ఏఐటీయూసీ సంఘానికి తీరని నష్టమని రామకృష్ణ అన్నారు.

## - టీచర్కు నివాళులర్పించిన ఐసిడిఎస్ పిఓ

సత్తుపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని కొత్తూరు గ్రామం చెందిన అంగనవాడి టీచర్ బలవంతపు అగర్త మృతి చెందిన విషయం తెలుసు కొన్న ఐసిడిఎస్ పి ఓ మెహార్ రున్నిసా, సూపర్వైజర్ సుజాత, పలువురు టీచర్లు, ఆమె స్వగృహానికి వెళ్లి పార్థివదేహానికి పూలమాలలు ఏసి నివాళులర్పించారు.

# కేంద్రం అవలంబిస్తున్న పెన్షన్ వ్యతిరేక విధానానికి వ్యతిరేకంగా పోరాడాలి

పెనుబల్లి, సెప్టెంబర్ 09, ప్రభాతవార్త :



కేంద్రం అవలంబిస్తున్న పెన్షన్ వ్యతిరేక విధానానికి వ్యతిరేకంగా పోరాడాలని విశ్రాంతి ఉద్యోగుల సంఘం జిల్లాప్రధాన కార్యదర్శి కళ్యాణం కృష్ణయ్య పిలుపునిచ్చారు. మంగళవారం వివిం బంజరలోని సప్తపది ఫంక్షన్ హాల్ లో విశ్రాంతి ఉద్యోగుల సంఘం జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న 5 డిఏ లు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రిటైర్డ్ అయిన ఉద్యోగులకు ఆరోగ్య భద్రత కార్డు ఇవ్వాలని, మెడికల్ బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. పి ఆర్ సి వెంటనే అమలు చేయాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. విశ్రాంతి ఉద్యోగుల సంఘం నూతన కమిటీ ఎన్నిక... పెనుబల్లి మండల విశ్రాంతి ఉద్యోగుల సంఘం నూతన కమిటీ అధ్యక్ష కార్యదర్శులుగా టి. వి. రామారావు, తాండ్ర రాజేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా ఎస్ కేశవరెడ్డి నూతన కమిటీతో ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం సుబ్బయ్య, సహాయ కార్యదర్శి వి. చెంచు రెడ్డి, కాటమరాజు, ముస్తఫా ,చాంద్ సాహెబ్, దేవ సహాయం, బజ్జూరు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## కాళోజీ సేవలు చిరస్మరణీయం

### నేలకొండపల్లి ఎంపీడీవో యం. యర్రయ్య వెల్లడి

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:*

ప్రజాకవి కాళోజీ నారాయణరావు సేవలు చిరస్మరణీయమని నేలకొండపల్లి ఎంపీడీవో యం. యర్రయ్య వెల్లడించారు. ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకుని మంగళవారం నేలకొండపల్లి



మండల పరిషత్ కార్యాలయం నందు ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలతో పాటు తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాళోజి నారాయణరావు చిత్రపటంకు ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో యం.యర్రయ్య మాట్లాడుతూ కాళోజీ నారాయణరావు తన రచనలతో తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి నింపినట్లు చెప్పారు. ప్రజలను చైతన్యం చేసేందుకు కాళోజి సాహిత్యం ఎంతో పని చేసిందని అన్నారు. కాళోజీ నారాయణరావు పుట్టినరోజును తెలంగాణ భాషా దినోత్సవంను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయం ఉద్యోగులు, సిబ్బందిఖితో పాటు పలువురు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బి.ఎస్.ఐ జిల్లా అడ్ హక్ కమిటీ కన్వీనర్ గా కట్టెకోల వెంకటేశ్వరరావు గౌడ్ నియామకం

*నేలకొండపల్లి సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:*

బుద్ధిస్టు సొసైటీ ఆఫ్ ఇండియా(బి.ఎస్.ఐ) జిల్లా అడ్ హక్ కమిటీ కన్వీనర్ గా నేలకొండపల్లి గ్రామానికి చెందిన బుద్ధిస్టు, వి.హెచ్.పి.ఎస్



జిల్లా నాయకుడు కట్టెకోల వెంకటేశ్వరరావు గౌడ్ నియామకమైనారు. ఈ మేరకు బి.ఎస్.ఐ రాష్ట్ర అధ్యక్షుడు పరంధాములు నియామకపు ఉత్తర్వులను మంగళవారం ఇక్కడకు పంపారు. ఈ అడ్ హక్ కమిటీ కో కన్వీనర్లుగా అసఫ్ అలీ, పగిడికత్తుల ఈదయ్య, పట్టిపాటి వెంకటేష్ , సుధా రవి దామెర్ల, మిషన్ రాయ్ తో పాటు జిల్లా ఇంచార్జ్ గా ప్రొఫెసర్ డిఈ ఏఎఫ్ వెంకటేశ్వర్లును నియామకం చేస్తున్నట్లు ఆఉత్తర్వులలో పేర్కొన్నారు. ఈ కమిటీ నియామకం పట్ల పలువురు బుద్ధిస్టులు, అంబేద్కరిస్టులు తమ హర్షం ప్రకటించారు.

## ఇందిరమ్మ రెండవ విడత ఇళ్లను నిజమైన లబ్ధిదారులకు మంజూరు చేయాలి.

**ఎంపీడీవోకి వినతి పత్రం ఇస్తున్న న్యూడెమోక్రసీ నాయకులు...**

**ఇందిరమ్మ కమిటీలను రద్దుచేసి గ్రామ కార్యదర్శులకు బాధ్యత ఇవ్వాలి.**

*తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 09 (ప్రభాత వార్త)*

ఇందిరమ్మ రెండో విడత ఇళ్లను నిజమైన లబ్ధిదారులకు మంజూరు చేయాలని మండల అభివృద్ధి అధికారి ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్ కు మంగళవారం సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ మండల నాయకులు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్లను మొదటి విడత కాంగ్రెస్ పార్టీ వాళ్లకే ఇచ్చారని నిజమైన పేదలకు న్యాయం జరగలేదని వారు అన్నారు. కనీసం రెండవ విడత అయిన నిజమైన లబ్ధిదారులకు ఇవ్వాలని గ్రామాలలో పంచాయతీ కార్యదర్శుల ద్వారా లబ్ధిదారులను గుర్తించాచి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు గొర్రెపాటి వీరస్వామి, పోలే పొంగు నాగయ్య మండల నాయకులు ఎస్కే షబ్బీర్, దారుమళ్ళ శంకర్, ఎస్ కె మీరా, గొర్రెపాటి కృష్ణమోహన్, మల్సూరు పాల్గొన్నారు.



## చిన్నారులకు పీఎస్ఆర్ ట్రస్ట్ షూస్ పంపిణీ

**మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచనల మేరకు సేవా కార్యక్రమానికి శ్రీకారం**

**కూసుమంచి మండలంలోని 62 పాఠశాలల్లో 1700 జతల షూస్ పంపిణీ**

*కూసుమంచి, సెప్టెంబర్ 9 (ప్రభాతవార్త) :*

పాలేరు నియోజకవర్గంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న చిన్నారులకు ఉచితంగా షూస్ పంపిణీ కార్యక్రమానికి తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచనల మేరకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ శ్రీకారం



చుట్టింది. మంగళవారం కూసుమంచి మండలం నరసింహులగూడెంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి స్వయంగా 1 నుంచి 5వ తరగతి చదువుతున్న బాలబాలికలకు షూస్ అందజేశారు. మిగిలిన ప్రాంతాల్లో ఆయా ప్రాంతాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పంపిణీ నిర్వహించారు. కూసుమంచి మండలంలోని 62 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో 1700 జతల షూస్ పంపిణీ చేశారు. కొత్త షూస్ అందుకున్న చిన్నారులు ఆనందంతో కళకళలాడారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు మాట్లాడుతూ..ˇ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఎల్లప్పుడూ పేదల అంటే మక్కువ చూపే నాయకుడు. ఆయన సూచనల మేరకు పీఎస్ఆర్ ట్రస్ట్ తీసుకుంటున్న ఈ తరహా చర్యలు చిన్నారుల భవిష్యత్తుకు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తాయి. ఒక చిన్న అవసరాన్ని తీర్చడం ద్వారా పిల్లల్లో చదువుపై ఆసక్తి పెంచడం మంత్రి ప్రత్యేకత". తల్లిదండ్రులకు వ్యయ భారాన్ని తగ్గించడంలో, చిన్నారులకు సౌకర్యం కల్పించడంలో పెద్ద సహాయం. ఇలాంటి సేవా చర్యలు మరిన్ని జరగాలని ఆశిస్తున్నాం" అని పేర్కొన్నారు.

## ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో మంత్రి పొంగులేటి విస్తృత పర్యటన

*ఏదులాపురం మున్సిపాలిటీ, ప్రభాతవార్త :*

రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తాను ప్రాతినిధ్యం వహిస్తున్న పాలేరు నియోజకవర్గంలోని ఏదులాపురం మున్సిపాలిటి పరిధిలో మంగళవారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా పలు



అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం మునిసిపాలిటీ తెల్దారుపల్లి, మద్దులపల్లిలలో మంత్రి పర్యటించారు. మంత్రి పర్యటన లో తెల్దారుపల్లి ముత్యాలమ్మ గుడి నుండి ధోభీఘాట్ వరకు ఎన్ఎస్పీ కెనాల్ మీదుగా రూ. 1.54 కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్ పనులకు శంఖుస్థాపన, మద్దులపల్లి ఆర్ అండ్ బి రోడ్ నుండి లుంబినివనం వరకు రూ. 69 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డు ప్రారంభోత్సవం చేశారు. మంత్రి పర్యటన లో తెల్దారుపల్లి లో అర్హులైన 24 మందికి ఇండ్ల స్థలాల పట్టాల పంపిణీ చేశారు. మద్దులపల్లి లో 22 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి ॠ, షాదీముబారక్ చెక్కులను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాధబాబు, ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మద్ది మల్లారెడ్డి, మాజీ కార్పొరేటర్ ధరావత్ రాంమ్మూర్తి, తమ్మినేని నవీన్, కందుకూరి వెంకటనారాయణ, సురేష్‌నాయక్, గజ్జి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం..

*కూసుమంచి, సెప్టెంబర్ 9 (ప్రభాతవార్త) :*

ధర్మతండా ఫీడర్ పరిధి 11కేవీ లైన్ కింద పెరిగిన చెట్ల కొమ్మలను తొలగించే క్రమంలో బుధవారం 33కేవీ కూసుమంచి సబ్ స్టేషన్, కూసుమంచి సెక్షన్ పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనుందని ఏఈ డీ అశోక్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ అంతరాయం వల్ల లోక్యాతండా, కోక్యాతండా, లింగారం తండా, గంగబండతండా గ్రామాలలో వ్యవసాయ బావులకోసం ఏర్పాటు చేసిన లైన్లలో సరఫరా నిలిపివేయబడుతుందని తెలిపారు. ఈ అంతరాయం ఉదయం 9గంటలనుంచి మధ్యాహ్నం 12గంటల వరకు ఉంటుందని, అనంతరం విద్యుత్ సరఫరా యథావిధిగా కొనసాగుతుందని తెలిపారు. వినియోగదారులు, రైతులు సిబ్బందికి సహకరించాలని కోరారు.




## తెలంగాణ వైతాళికుడు కాళోజీ

**ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి వెల్లడి**

**ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవం వేడుకలు**

*నేలకొండపల్లి సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:*

తెలంగాణ భాష, యాస పట్ల జీవితాంతం తపించిన తెలంగాణ వైతాళికుడు కాళోజీ నారాయణరావు అని నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ , ప్రొఫెసర్ ఆలేటి పరంజ్యోతి వెల్లడించారు. ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకుని మంగళవారం నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు తెలుగు విభాగం ఆధ్వర్యంలో




తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాకవి కాళోజి నారాయణరావు చిత్రపటానికి కళాశాల ప్రిన్సిపాల్ ఆలేటి పరంజ్యోతి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం, జరిగిన సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆలేటి పరంజ్యోతి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో కాళోజి నారాయణరావు పాత్ర అనిర్వచనీయమన్నారు. ఆంధ్ర పాలకులను కాళోజీ విమర్శించినంతగా మరే కవి విమర్శించలేదన్నారు. ఆయన కవిత్వమంతా తెలంగాణ మాండలికంలో ఉంటుందన్నారు. అందుకే కాళోజి నారాయణరావు జన్మదినోత్సవాన్ని తెలంగాణ భాషా దినోత్సవంగా జరుపుకోవడం సమచితమన్నారు. ఆ తర్వాత మట్టి వినాయకుల తయారీ, తెలుగు భాషా దినోత్సవ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలో గెలుపొందిన విద్యార్థులకు ఆమె బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు అధ్యాపకురాలు జెడ్. మార్జియానా, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి. వెంకటేశ్వర రెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్.శ్రీనివాసరావు, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్ రమేష్, ఇతర అధ్యాపక బృందం, అధ్యాపకేతర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతాంగానికి అవసరమైన యూరియాను ప్రభుత్వాలు సరఫరా చేయాలి

*తల్లాడ, సెప్టెంబర్ 09, ప్రభాతవార్త*

రైతాంగానికి అవసరమైన యూరియాను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సరఫరా చేయాలని ఐక్య రైతు సంఘం (ఏఐయుకెఎస్) ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు కొండే వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంగళవారం తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కురుసిన అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 50 వేలు నష్టపరిహారాన్ని చెల్లించాలని డిమాండ్ చేశారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్



లాల్‌మియా మాట్లాడుతూ గిరిజనులు, ఇతర పేదలు ఎన్నో సంవత్సరాలుగా సాగు చేసుకుని జీవిస్తున్న పోడు భూముల్లో అటవీ అధికారులు వారి పత్తి, మొక్కజొన్న, ఇతర పంటలను పీకేస్తున్నారని వారిపై తక్షణం చర్యలు తీసుకోవాలని అన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు





**గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసింది**

**అన్నీ సరిచేసుకుంటూ సంక్షమం సాగిస్తున్నాం**

**ఇందిరమ్మ ఇడ్లకు టన్ను రూ.11వందలకే ఇసుక**

**ఇతర అవసరాలకు రూ.13వందలకు అందిస్తున్నాం**

**ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి**

**కూసుమంచి పర్యటనలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ**

**కూసుమంచి, సెప్టెంబర్ 9 (ప్రభాతవార్త) :** రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టమైనా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూనే ఉన్నమని, పేదలకు అండగా నిలవడం మా ప్రభుత్వ ధ్యేయంగా భావించి, రాబోయే మూడు సంవత్సరాల్లో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తాం అని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం పాలేరు నియోజకవర్గ పర్యటనలో భాగంగా ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నాయకన్‌గూడెం గ్రామంలో రూ.20 లక్షలతో నిర్మించిన పంచాయతీ కార్యాలయ భవనాన్ని ప్రారంభించారు. నర్సింహులగూడెం గ్రామంలో రూ.1.33 కోట్లతో కిష్టాపురం నర్సింహులగూడెం పీఆర్ రోడ్డుకు, కిష్టాపురం గ్రామంలో రూ.1.61 కోట్లతో కిష్టాపురం పోచారం పీఆర్ రోడ్డుకు, రూ.2.40 కోట్లతో కిష్టాపురంముత్యాలగూడెం పీఆర్ రోడ్డుకు శంకుస్థాపనలు చేశారు. జుజ్జులరావుపేటలో రూ. 88 లక్షలతో జుజ్జులరావుపేట ఆర్ అండ్ బీ రోడ్డును మల్లాయిగూడెం పీఆర్ రోడ్డుతో కలిపే బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం కూసుమంచి జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణ పనులను పరిశీలించి వేగంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు ఆదేశించారు. కూసుమంచి తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన శాండ్ బజార్‌ను ప్రారంభించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు తక్కువ ధరకే ఒక టన్ను గోదావరి ఇసుకను రూ.1100కు, ఇతర అవసరాలకు టన్ను రూ.1300కు అందుబాటులో ఉంచాం అని మంత్రి తెలిపారు. అనంతరం కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో నేలకొండపల్లి మండలానికి చెందిన 42, ఖమ్మం రూరల్ మండలానికి చెందిన 82 మొత్తం 124 మందికి కాటమయ్య రక్షక కిట్లు పంపిణీ చేశారు. కూసుమంచి మండలానికి చెందిన 18 మందికి కళ్యాణలక్ష్మి ్మ చెక్కులు అందజేశారు. పాలేరు నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన 20 మంది క్రైస్తవ మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయా కార్యక్రమాలను ఉద్దేశించి మంత్రి పొంగులేటి మాట్లాడుతూ..గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎనిమిది లక్షల 15 వేల కోట్ల రూపాయల అప్పు చేసి పేదలపై భారాలు మోపింది. పేదలకు ఇళ్లు కడితే కమీషన్లు రావని వదిలేసింది. కానీ వేల కోట్లు దండుకోవచ్చని కాళేశ్వరం ప్రాజెక్టును అతి తక్కువ ఖర్చుతో కట్టారు. ప్రస్తుత ఇందిరమ్మ ప్రభుత్వం మాత్రం భిన్నంగా పేదల కోసం నిజాయితీగా పనిచేస్తోంది. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాం" అని గుర్తు చేశారు. "ఇల్లు అవసరమైన ప్రతి అర్హుడి కల నెరవేర్చే వరకు ప్రభుత్వం వెనుకడుగు వేయదని పొంగులేటి భరోసా ఇచ్చారు."మండలంలోని పలు గ్రామాలలో నిర్వహించిన కార్యక్రమాలలో ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# ఊరగుట్టను పర్యాటక హబ్‌గా అభివృద్ధి చేయాలి

**కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**ఇల్లందు, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:** ఊరగుట్ట నేచర్ పార్క్ ను పర్యాటక హబ్ గా అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. ఇల్లందు మండలం సుభాష్ నగర్ లోని ఊర గుట్ట నేచర్ పార్క్ ను మంగళవారం అధికారులతో కలిసి సందర్శించారు. పర్యాటకులను ఆకర్షించేందుకు నేచర్ పార్క్ అభివృద్ధి కి ఉన్న అవకాశాలు, భవిష్యత్తులో చేపట్టవలసిన కార్యక్రమాలపై వివిధ శాఖల అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఊరగుట్ట నేచర్ పార్క్ జిల్లాలో సహజసిద్ధమైన అద్భుత సౌందర్యాన్ని కలిగిన ప్రదేశమన్నారు. దీనిని అభివృద్ధి చేసి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దితే, రాష్ట్ర స్థాయిలో పర్యాటకులను ఆకర్షించే అవకాశముందన్నారు. పార్క్ అభివృద్ధి ద్వారా పర్యాటక రంగంలో పురోగతితో పాటు స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు కలుగుతాయాన్నారు. ఊరగుట్ట నేచర్ పార్క్ లో ట్రెక్కింగ్ మార్గాలు, జిప్ లైన్, ప్లే ఏరియా, అడ్వెంచర్ స్పోర్ట్స్ వంటి వినోదాత్మక వసతులు ఏర్పాటు చేయడానికి తగిన ప్రణాళికలు



రూపొందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. యువత, కుటుంబాలు, విద్యార్థులు, పర్యాటకులు పెద్ద సంఖ్యలో ఆకర్షితులయ్యేలా వినోదం, భద్రత, విశ్రాంతి అంశాలను దృష్టిలో ఉంచుకుని సమగ్ర చర్యలు తీసుకోవాలని సూచించారు. పార్క్ లో పరిశుభ్రత, తాగునీటి సదుపాయం, మరుగుదొడ్లు, చెత్త నిర్వహణ వంటి ప్రాథమిక వసతులు తప్పనిసరిగా కల్పించాలని తెలిపారు. పార్క్ లో ఏర్పాటయ్యే స్టాల్స్, ఫుడ్ కార్నర్స్, హ్యాండీ క్రాఫ్ట్ ఉత్పత్తుల విక్రయ కేంద్రాలు వంటి వాటిని స్వయం సహాయక సంఘాలకు అప్పగించడం ద్వారా వారికి ఆర్థికాభివృద్ధి కలుగుతుందని, స్థానిక మహిళలకు స్థిరమైన ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. భవి ష్యత్తులో ఊరగుట్ట నేచర్ పార్క్ ను జిల్లాలో పర్యాటక హబ్ గా తీర్చిదిద్దడం లక్ష్యమని, దీని ద్వారా జిల్లా పర్యాటక రంగం అభివృద్ధికి కొత్త దారులు తెరవబడతాయని



స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కోట రవికుమార్, ఎఫ్ డీ ఓ కరుణాకరచారి, పంచాయతీ రాజ్ ఈఈ శ్రీనివాస్, జిల్లా క్రీడా శాఖ అధికారి పరందామ రెడ్డి, యంపిడిఓ ధన్ సింగ్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 15వ తేదీ కల్లా నేలకొండపల్లిలో సెంట్రల్ లైటింగ్ పనులు పూర్తి చేయండి

**అధికారులు ఆదేశించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**



నేలకొండపల్లి నందు గల డివేడర్ పై ఏర్పాటుచేసిన విద్యుత్ స్తంభాల అసంపూర్తి గా ఉన్న విద్యుదీకరణ సెంట్రల్ లైటింగ్ పనులను ఈనెల 15వ తేదీ కల్లా పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని సంబంధిత ఉన్నతాధికారులను రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు మంగళవారం క్యాంపు కార్యాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మాజీ ఏఎంసీ చైర్మన్ శాఖమూరి రమేష్, జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు కొడాలిగోవిందరావు, నంబూరి రామారావు, ఈవూరి శ్రీనివాసరెడ్డి, కుక్కల హనుమంతరావు వెళ్ళి కలిసినేలకొండపల్లిలో అసంపూర్తిగా ఉన్న సెంట్రల్ లైటింగ్ అసంపూర్తి పనులను పూర్తి చేయించాలని విన్నవించుకోగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెంటనే స్పందించి పై విధంగా జిల్లా ఉన్నతాధికారులకు ఆదేశాలు ఇచ్చారు. దీంతో నేలకొండపల్లికి కొత్త విద్యుత్ కాంతులు సంతరించుకోనుండటం పట్ల కాంగ్రెస్ నాయకులు, ప్రజలుహర్షం వ్యక్తం చేస్తున్నారు.

## జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోండి:

**పోలీస్ కమిషనర్**

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త**

లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ కక్షి దారులకు సూచించారు. రాజీమార్గమే రాజమార్గమని, లోక్ అదాలత్లో ఇరు వర్గాల కక్షి దారులు పరస్పర అంగీకారంతో సత్వర పరిష్కారం పొందవచ్చన్నారు. ఈ నెల 13న జరుగనున్న జాతీయ లోక్ అదాలత్ ను కక్షి దారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాజీపడదగిన క్రిమినల్, సివిల్ తగాదా, ఆస్తి విభజన, ఆర్థిక లావాదేవీలు, కుటుంబపరమైన సమస్యలు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసుల్లో కక్షి దారులు రాజీపడే అవకాశం వుందని అన్నారు. చిన్నచిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయం, డబ్బును వృథా చేసుకోవద్దని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పోలీసు అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుళ్లు, పోలీసు సిబ్బంది రాజీపడదగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించి రాజీపడేలా అవగాహన కల్పించాలని సూచించారు.

## ఈవీఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం, సెప్టెంబర్ 9 - ప్రభాతవార్త:**

మంగళవారం ఆర్డీవో కార్యాలయం ప్రాంగణంలో ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈవీఎం భద్రతకు సంబంధించి ప్రతినెల తనిఖీ చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా మంగళవారం ఈవీఎం గోడౌన్ ను సందర్శించడం జరిగిందని తెలిపారు. ఈ పరిశీలనలో భాగంగా ఈవీఎం, వీవీ ప్యాట్లు ఉన్న గదిని, సీసీ కెమెరా గదిలో కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం ఆయన గోడౌన్ పరిసర ప్రాంతంలో పరిశుభ్రంగా ఉంచాలని, అనుమతి లేనిదే ఎవరిని లోపలికి అనుమతించరాదని అధికారులకు సెక్యూరిటీ గార్డ్ కు తెలిపారు. అనంతరం తనిఖీ రిజిస్టర్లు సంతకం చేశారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఎన్నికల సూపర్డెంట్ రంగ ప్రసాద్, పొలిటికల్ పార్టీ నోముల రమేష్ బిజెపి, లక్ష్మణ అగర్వాల్ కాంగ్రెస్ పార్టీ, హమ్ ఆప్ ది పార్టీ రాంబాబు, సిపిఐ పార్టీ ఎస్ శ్రీనివాస్, సిపిఐఎం ఎస్కె సలీం ఎన్నికల సిబ్బంది నవీన్, అశోక్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కాళోజీ జయంతి వేడుకలు




భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రజాకవి కాళోజి 111వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ జాన్ మిల్టన్ ముఖ్యఅతిథిగా పాల్గొనగా తెలుగు విభాగం, సాహితీ సాంస్కృతిక విభాగ అధిపతి డాక్టర్ కపిలభారతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జాన్ మిల్టన్ మాట్లాడుతూ కాళోజీ ఒక వ్యక్తి కాదు ఒక శక్తి అని అక్షరాన్ని ఆయుధంగా ప్రయోగించిన అసలు సిసలు తెలంగాణ కవి అని కాలోజీ తండ్రి మహారాష్ట్రకు చెందగా తల్లి కన్నడ ప్రాంతం చెందినవారని, కానీ తాను మాత్రం అచ్చ తెలంగాణ వ్యక్తిగా తెలంగాణ వ్యతిరేక ఉద్యమంలో పాల్గొనడమే కాక ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడ కాళోజి ప్రత్యక్షమై జనంలో తానుగా తానే జనంగా జీవించి ప్రజాకవిగా పేరుపొందారని అన్నారు. తెలుగు విభాగానికి చెందిన నందూరి రాంబాబు మాట్లాడుతూ ... బడి పలుకులు కాదు పలుకుబడులు కావాలి అని ఉద్బోధించిన వ్యక్తి కాళోజీ అని తెలియజేశారు. తెలుగు అధ్యాపకులైన సుబ్బరాజు మాట్లాడుతూ కాళోజి స్వేచ్ఛతో కూడిన బాధ్యతాయుతమైన జీవితానికి నిదర్శనమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువత సామాజిక బాధ్యత అనే అంశంపై నిర్వహించిన వక్తృత్వ పోటీలో గెలుపొందిన వారికి బహుమతి ప్రధానోత్సవం జరిగింది అలాగే గణపతుల తయారీలో గెలుపొందిన వారికి కూడా బహుమతులు అందించారు.

# బదిలీపై వెళ్లిన బ్యాంకు మేనేజర్ ఘనంగా వీడ్కోల సభ



బూర్గంపహాడ్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:

బూర్గంపహాడ్ మండల పరిధిలోని దీనిని రెడ్డిపాలెం గ్రామంలో తెలంగాణ గ్రామీణ వికాస బ్యాంక్ మేనేజర్ గా పనిచేస్తున్న నరేష్ యాదవ్ బదిలీపై ఖమ్మం తల్లంపాడు బ్రాంచ్ కి వెళ్తున్న సందర్భంగా మంగళవారం ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ సభను ఉద్దేశించి మేనేజర్ నరేష్ యాదవ్ మాట్లాడుతూ బ్యాంకు అభివృద్ధితో పాటు గ్రామంలోని ఎంతోమందికి ఉపాధి కొరకు రుణ సదుపాయం కల్పించి వారి అభివృద్ధికి తోడ్పాటు అందించానని తృప్తితో వెళ్తున్నానని పేర్కొన్నారు. ఇచ్చిన రుణాలను అంతే తొందరగా రికవరీ చేసేందుకు దోహదపడిన వినియోగదారులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఊర్లో ఉన్న మీ బ్యాంకు ని మీ అభివృద్ధికి ఉపయోగిస్తూ నే బ్యాంకు అభివృద్ధికి సహకరిస్తేనే బ్యాంకు ఇంకా ఎక్కువగా విస్తరించే అవకాశం ఉంటుందని తెలియజేశారు. ఈ గ్రామంలో ఎక్కువ జనాభా ఉండడం వారు ఏదో ఒక ఉపాధి తో పాటు ఎక్కువగా రైతు వ్యవసాయ కుటుంబాలు ఉండడం వారికి వ్యవసాయ రుణాలు సకాలంలోనే సీజన్లోనే అందిస్తూ వచ్చామని ఇక ముందు కూడా నూతన మేనేజర్ కు కూడా అదే విధమైన సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు. ఈ బ్రాంచ్ లో పనిచేస్తున్నంత సేపు సొంత ఊరిలో పనిచేస్తున్న భావన కలిగిందని అందరూ స్నేహభావంతో సహాయ సహకారాలు అందించారని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు దారం కృష్ణారెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ ఆవుల నాగిరెడ్డి, గ్రామ పెద్దలు ఎదమ కంటే పిచ్చిరెడ్డి, మేడగం శ్రీనివాస్ రెడ్డి, అప్పిరెడ్డి శ్రీనివాసరెడ్డి, నరసింహారెడ్డి, పాలెం లక్ష్మీరెడ్డి ,సోము సుబ్బారెడ్డి, వెలిశెట్టి సత్యం, రమణారెడ్డి, లక్ష్మణ్, లక్ష్మణరావు, నూత న నూతన మేనేజర్ సాయిబాబు, బ్యాంకు సిబ్బంది ఉదయ్, రామకృష్ణ, డ్వాక్రా గ్రూప్ బుక్ కీపర్లు నాగమణి, సుభద్ర, రాధాదేవి, సావిత్రి, శివ పార్వతి, సరోజిని, మానస తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సేవాలాల్ సేన ఆవిర్భావ వేడుకలు



సారపాక ప్రభాతవార్త:

సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు భూక్యా సంజీవ నాయక్,రాష్ట్ర అధ్యక్షులు బానోత్ హుస్సేన్ నాయక్ ఆదేశాల మేరకు బూర్గంపాడు మండలం సారపాక టౌన్ లో సేవాలాల్ సేన ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సారపాక లో సేవాలాల్ సేన జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బూర్గంపాడు మండల అధ్యక్షుడు గుగులోత్ రాంబాబు నాయక్ మాట్లాడుతూ సేవాలాల్ సేన ఆవిర్భవించి 10 సంవత్సరాలు పూర్తి చేసుకుని 11వ సంవత్సరంలోకి విజయవంతంగా అడుగుపెడుతున్న శుభ సందర్భంగా లంబాడాలకు శుభాకాంక్షలు తెలియ చేశారు. ఇదేవిధంగా మన బంజారా సమాజంపై కొంతమంది చేస్తున్న అసత్య ఆరోపణల మీద ఖండించడం,మన లంబాడి జాతిపై లంబాడ బిడ్డలు న్యాయం చేయడానికి, ఎప్పటికీ రాజీ లేని పోరాటం చేస్తూనే ఉంటాము అని, సేవాలాల్ సేన ఎప్పటికీ ముందు ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన వ్యవస్థాపక ఉపాధ్యక్షులు అజ్మీరా వెంకన్న నాయక్, భూర్గంపాడు మండల అధ్యక్షులు గుగులోతు రాంబాబు నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య సురేష్ నాయక్, మండల యూత్ ప్రెసిడెంట్ తేజావత్ ప్రేమ్ కుమార్ నాయక్, సారపాక టౌన్ అధ్యక్షుడు అంగోత్ రఘునాయక్, టౌన్ ఉపాధ్యక్షులు గుగులోత్ శంకర్ నాయక్,సారాపాక టౌన్ యూత్ అధ్యక్షులు భూక్య వినోద్ నాయక్ ,సారాపాక టౌన్ యూత్ఉపాధ్యక్షులు గుగులోత్ గణేష్, టౌన్ ప్రధాన కార్యదర్శి బాదావత్ నాగరాజు నాయక్ , ప్రచార కార్యదర్శి హరిలాల్ నాయక్ యూత్ భూక్యా కిషోర్ నాయక్ , బూర్గంపాడు మండలం సలహాదారులు అంగోత్ కిషన్ నాయక్,భూక్యా రాజు ,గుగులోత్ భీమా,జరుపుల బద్రు,భూక్య చిరంజీవి,భూక్య బాలకృష్ణ,భూక్య హతిరం,భానుత్ శ్రీను,భూక్యా బిక్షం,అంగోతు హేమల,బానోతు సక్రు,శేఖం తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కాంట్రాక్టు కార్మికుల పనిని బట్టి స్కిల్, హైలీ స్కిల్డ్ వేతనాలు అమలు చేయాలి



కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 9 - ప్రభాతవార్త:

సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల పనిని నైపుణ్యాన్ని బట్టి స్కిల్ వేతనాలు హైలీ స్కిల్డ్ వేతనాలు అమలు చేయాలని సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ప్రధాన కార్యాలయం వద్ద ధర్నా ను చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా జేఏసీ నేతలు భూక్యా రమేష్, గుడెల్లి యాకయ్యా మాట్లాడుతూ.. 2017 సంవత్సరంలో స్కిల్ పనులకు స్కిల్ వేతనాలు చెల్లించే విధంగా కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోట్ సింగరేణి యాజమాన్యానికి ఇచ్చినప్పటికీ సింగరేణిలో మాత్రం ఎందుకు అమలు చేయడం లేదని వారు ప్రశ్నించారు. పని నైపుణ్యంగా చేస్తూ అనేక ఇబ్బందులు పడుతున్న సందర్భంలో వేతనాలు స్కిల్ వేతనాలు అందివ్వడంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారో సింగరేణి యాజమాన్యం సమాధానం చెప్పాలని వారు ప్రశ్నించారు. గత 11 సంవత్సరాల నుండి సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల పనిని పూర్తిగా పరిశీలన చేయకుండా ఆన్ స్కిల్ వేతనాలు అమలు చేస్తున్న పద్ధతి సరైంది కాదన్నారు సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు వర్క్ షాప్ లలో, లోడింగ్ అన్లోడింగ్, ఎలక్ట్రీషన్స్, ఫిట్టర్, మేషన్ ,హెల్పర్లు బెల్ట్ క్లీనింగ్, సెల్ పీకింగ్, వాటర్ సప్లై ప్లంబింగ్ తదితర స్కిల్ పనులు చేస్తూ నైపుణ్యం ఉన్నప్పటికీ కాంట్రాక్టు కార్మికులకు మాత్రం అన్ స్కిల్డ్, సెమి స్కిల్డ్ వేతనాలు మాత్రమే అందుతున్నాయన్నారు. వెంటనే వారి పనిని పరిశీలన చేసి క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి స్కిల్, హై స్కిల్ వేతనాలు అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అనంతరం అనంతరం జీఎం సివిల్ అధికారి గారికి జేఏసీ నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సమస్యలు , స్కిల్ వేతనాలు అమలు లో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సురం ఐలయ్య, గుగు లోత్ సక్రాం, ప్రమోద్, భాషబోయిన రవి, తాండ్ర అజయ్, భాస్కర్ ,విజయ్ రాజేష్ వివిధ. రంగాల్లో పని చేస్తున్న స్కిల్ కాంట్రాక్ట్ వర్కర్లందరూ పాల్గొన్నారు

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**- సిఎం రిలీఫ్ ఫండ్, కళ్యాణలక్ష్మీ పథకాలు పేదలకు వరం**

**- రూ.44.28లక్షల విలువైన చెక్కులను లబ్ధిదారులకు అందించిన ఎమ్మెల్యే**

కొత్తగూడెం, సెప్టెంబర్ 9 - ప్రభాతవార్త:



పేదవర్గాలకోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకొని లబ్ధిపొందాలని, అందుకోసం పేదలకు, పల్లె ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారులపై, ప్రతిపౌరుడిపై ఉందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం క్లబ్బులో మంగళవారం జరిగిన సిఎం రిలీఫ్ ఫండ్, కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కుల లబ్ధిదారులకు అందించిన అనంతరం ఆయన మాట్లాడుతూ... సిఎం రిలీఫ్ ఫండ్ పథకం పేదలకు వరం లాంటిదని, ఐతే ఫండ్ మంజూరులో భారీ స్థాయిలో కోతవిధించి తక్కువ మొత్తంలో మంజూరి చేయడం సరైంది కాదని, వైద్యం కోసం ఖర్చు చేసిన మొత్తంలో కనీసం 75శాతం బిల్లు ప్రభుత్వం చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పిల్లలకు పెళ్లిళ్లు చేయలేని పేదలకు కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకం భరోసాగా నిలుస్తుందని, ఎన్నికలకు ముందు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా తులం బంగారం పథకాన్ని సత్వరమే అమ్మలు చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత దరఖాస్తు చేసుకున్నవారందరికి అందించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, కంచర్ల జమలయ్య, జిల్లా సమితి సభ్యులు దీటి లక్ష్మీపతి, దారా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జీఎం కార్యాలయంలో ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి

రుద్రంపూర్, సెప్టెంబర్ 9 - ప్రభాతవార్త:



కొత్తగూడెం ఏరియా పరిధిలోని జిఎం కార్యాలయములో ప్రజా కవి, స్వాతంత్ర సమరయోధుడు, తెలంగాణ ఉద్యమ నాయకుడు కాళోజీ నారాయణ రావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కొత్తగూడెం ఏరియా జిఎం ఎం. షాలేం రాజు ముందుగా కాళోజీ నారాయణ రావు చిత్ర పటానికి పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భముగా జిఎం ఎం.షాలేం రాజు మాట్లాడుతూ... కాళోజీ జయంతి వేడుకలను జరుపుకోవటం చాలా సంతోషకరం అని, స్వాతంత్ర, తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారని కవిత్వం వ్రాసిన ప్రజాకవి అని ఆయన పుట్టిన రోజుని తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ భాషా దినోత్సవంగా చేసి గౌరవించారని, భారత ప్రభుత్వం ఆయన చేసిన సేవలకు గాను 1992లో భారతదేశ రెండవ అత్యున్నత పౌర పురస్కారం పద్మవిభూషణ్ తో సత్కరించారు అని అన్నారు. ఆయన రచనలు సామాజిక సమస్యలపై కఠినమైన విమర్శలతో, వ్యంగ్యంతో నిండివుంటాయని అన్నారు. 'నా గొడవ' అనే కవితా సంపుటి ఆయనకు ప్రజాకవి బిరుదు తెచ్చిపెట్టిందని, ఆయన కవిత్వం తెలంగాణ ప్రజల ఆవేదన, ఆగ్రహం, ఆశలను ప్రతిబింబించిందని అన్నారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జిఎంతో పాటు ఎస్ఓటు జిఎం జి.వి. కోటి రెడ్డి, ఎజిఎం (సివిల్) సిహెచ్.రామకృష్ణ, డిజిఎం (పర్సనల్) జి.వి.మోహన్ రావు, ఏఐటియూసి పిట్ సెక్రటరీలు కే. సౌజన్య, ఐఎన్టియూసి చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గౌస్, మరియు జిఎం కార్యాలయ వివిధ విభాగల అధిపతులు, సిబ్బంది పాల్గొన్నారు.